

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 18, పేజీలు : 10+4 వెల : 6.50



దేవాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం 2లో

111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహం 5లో


ఎమ్మెల్యేల ఎరకేసు

## సిబిఐ విచారణలో మార్పు లేదు: 'సుప్రీం'

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్‌ఎలకు ఎర కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో మరోమారు ఎదురు దెబ్బతగిలింది. ఈ కేసుకు సంబంధించి సివిఐ విచారణను నిలుపుదల చేయాలని రాష్ట్ర సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ నెల ఏడవ తేదీన దీనిపై మొదట జరిగిన విచారణ శుక్రవారానికి వాయిదా పడడం తెలిసిందే. తాజా విచారణ సందర్భంగా రాష్ట్ర సర్కారు తరపున వాదించిన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ ధవే ఎంఎల్‌ఎలకు ఎర కేసు విచారణను సిబిఐకిఇస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే కొట్టి వేయాలని మ రోమారు కోరారు. ఈ కేసులో ఇప్పటికే సిట్ విచారణ అనేక కోణాల్లో సాగిందని, అనేక అంశాలపై ఆధారాల సేకరణ జరిగిందని, ఈ సమయంలో సిబిఐకి బదలాయించడం సరైంది కాదని ఆయన వాదించారు. అయితే డిఫెన్స్ న్యాయవాది ఈవాదనలను ఖండించారు. ఎంఎల్‌ఎలకు ఎర కేసును రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూరితంగా కొందరిని ≫2



అదానీ వ్యవహారం

హిండెన్‌బర్గ్‌పై దర్యాప్తునకు

# కమిటీ వేస్తాం

## స్పష్టం చేసిన 'సుప్రీం' త్రిసభ్య ధర్మాసనం

### కేంద్రం సీల్డ్‌కవర్‌లో చేసిన సూచనలకు తిరస్కృతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తునకు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన సీల్డ్ కవర్ సూచనల్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేసు విచారణ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఈ వ్యవహారంలో తామే ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. అదానీ,హిండెన్‌బర్గ్ వ్యవహారంపై దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. ఈ వివాదంపై ఈ నెల 13న తొలిసారి విచారణ జరిపిన సందర్భంగా..ఈ అంశంలో దర్యాప్తునకు నిపుణుల కమిటీ సభ్యుల పేర్లను సీల్డ్ కవర్‌లో తెలియజేస్తామని కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విన్నవించిన విషయం తెలిసిందే. ఇచ్చిన హామీకి అనుగుణంగా బుధవారమే సీల్డ్ కవర్‌ను సుప్రీంకోర్టుకు కేంద్రం సమర్పించింది. అందులో నిపుణుల కమిటీ పేర్లు, దర్యాప్తు విధి, విధానాల గురించి తెలియజేశారు.

సీల్డ్ కవర్‌లోని అంశాల్ని శు క్రవారం పరిశీలించిన ధర్మాసనం..తాము వాటిని అంగీకరించబోమని స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ షేర్ల పతనానికి దారితీసిన హిండెన్‌బర్గ్ నివేదికను పరిశీలించి డిపాజిట్‌దారులకు నష్టం కలిగించకండా సూచనలు చేయడానికి తామే ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వం సూచించిన సభ్యులతో కమిటీ ఏర్పాటు ≫2


- అదానీ వ్యవహారంపై మోడీ జవాబు చెప్పాలి: జార్జి సొరోస్ - 3లో
- జెపిసి దర్యాప్తునకు మోడీ ఎందుకు భయపడుతున్నారు?:కాంగ్రెస్ -3లో


పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు



# గ్రీన్ సిగ్నల్

## ఎట్టకేలకు అనుమతి ఇచ్చిన సుప్రీం కోర్టు

### తాగునీటి ప్రాజెక్టు పనులకే పరిమితం

### ఎన్జీటి జరిమానాపై స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి17:** గత కొన్నేళ్లుగా న్యాయపరమైన చిక్కులతో ముందుకు సాగని పాలమూరు-రంగారెడ్డి సుజల స్రవంతి ఎత్తిపోతల పథకానికి ఎట్టకేలకు శుక్రవారం దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిబంధనలను అమలు చేస్తూ నిరభ్యంతరంగా పనులు చేపట్టుకోవచ్చునని సూచించింది. ప్రాజెక్టు నిర్మాణంపై వచ్చిన పిటీషన్ విషయంలో జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ ఎమ్ ఎమ్ సుందరేష్ ధర్మాసనం విచారణ జరిపింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో 7.15 టిఎంసీల నీటి వినియోగం వరకు పనులు కొనసాగించుకునేందుకు అనుమతి ఇచ్చింది. అయితే, ఈ ప్రాజెక్టు ద్వారా కేటాయించిన నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని కోర్టు స్పష్టం చేసింది.

పర్యావరణ అనుమతుల ప్రకారం తెలంగాణ వాటాగా 7.15 టిఎంసీల నీటిని ఉపయోగించుకోవటానికి సర్వోన్నత న్యాయస్థానం కొన్ని నిబంధనలతో మార్గదర్శకాలను ఇచ్చింది. ఎక్కడా కోర్టు ధిక్కరణకు ఆస్కారంలేకుండా పనులు ప్రారంభించాలని, అందుకు ప్రభుత్వం అమలు చేయబోతున్న ప్రణాళికను సమర్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ఉన్నతమైన లక్ష్యంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టు ఆగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకూడదన్న ఉద్దేశ్యంతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పును వెలువరించింది. ఈ కేసులో మెరిట్స్ ఆధారంగానే తగిన నిర్ణయాలు ఉంటాయని ధర్మాసనం సూచించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించారని గతంలో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన రూ.500 కోట్ల జరిమానాపై అత్యున్నత న్యాయ స్థానం ధర్మాసనం ≫2



శివసేనపేరు, గుర్తు

## షిండే వర్గానికే

ఎన్నికల సంఘం

**ముంబయి, ఫిబ్రవరి 17:** మహారాష్ట్రలో ఎవిఎ ప్రభుత్వాన్ని కూలదోసి శివసేనలో చీలికతెచ్చి తిరుగుబాటుచేసిన ఏక్‌నాథ్‌షిండే వర్గం ఎట్టకేలకు పైచేయి సాధించింది. పార్టీ పేరు, పార్టీ గుర్తుగాఉన్న విల్లమ్ములుబాణం గుర్తును కూడా ఏక్‌నాథ్‌షిండేకే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. శుక్రవారం 78 పేజీల నివేదికను ప్రకటించిన ఎన్నికల సంఘం ఏక్‌నాథ్‌షిండే శివసేననే అసలైన శివసేనగా గుర్తించినట్లు ప్రకటించింది. తిరుగుబాటు తర్వాత 76శాతం పార్టీ విభాగంలోని వారి ఓట్లతోనే గెలుపొంది ముఖ్య ≫2

బాన్సువాడ ఎంసిహెచ్‌కు

# జాతీయ గుర్తింపు

## దేశంలో బిఎఫ్‌హెచ్‌ఐ పొందిన మొదటి ప్రభుత్వ దవాఖాన: మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఆ కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని మాతాశిశు సంరక్షణ కేంద్రానికి (ఎంసీహెచ్) జాతీయ గుర్తింపు దక్కింది. తల్లిపాలను ప్రోత్సహించే బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటివ్(బీఎఫ్‌హెచ్ఐ) అందించే బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రిడేషన్(గ్రేడ్-1) లభించింది. తద్వారా భారత దేశంలో ఈ ఘనత సాధించిన మొదటి ప్రభుత్వ దవాఖానగా బాన్సువాడ ఎంసీహెచ్ రికార్డు సాధించింది. శిశువుల ఆరోగ్యం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) 10 ప్రమాణాలను నిర్ధేశించింది. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వం మదర్స్ అబ్జల్యూట్ అఫెక్షన్(ఎంఎఎ) పేరుతో ప్రత్యేక కార్యక్రమనాన్ని అమలు చేస్తుంది. ఈ ప్రమాణాలకు అనుగుణంగా బ్రెస్ట్ ఫీడింగ్‌ను ప్రోత్సహిస్తున్న దవఖానాలను యూనిసెఫ్, బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్వర్క్ ఆఫ్ ఇండియా(బీపీఎన్) అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌ప్రొవైడర్స్ ఇండియా(ఎహెచ్‌పి) సంయుక్తంగా ఎంపిక చేసిన బీఎఫ్‌హెచ్ఐ అక్రిడేషన్ ఇస్తున్నాయి. ఈ సర్టిఫికెట్ మూడేళ్లపాటు అమల్లో ఉంటుంది. బిడ్డపుట్టిన అరగంలోనే ముర్రుపాలు తాగించడంతో పాటు 6నెలలపాటు తల్లిపాలుమాత్రమే తాగించాలని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా ఐదేళ్లలోపు పిల్లల మారణాలను 22 శాతం నివారించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం బ్రెస్ట్ ఫీడింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. వైద్య సిబ్బంది ఆశాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నది. బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్వర్క్ ఆఫ్ ఇండియా సహకారంతో 35 మంది మాస్టర్ ట్రైజనీలకు శిక్షణ ఇచ్చింది. ప్రత్యేకంగా దేశంలోనే మొదటిసారిగా వాలంటరీ లాక్టేషన్ వర్కర్స్‌ను నియమించింది. వీరు హాస్పిటల్స్‌లో గర్భిణులకు బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రసవమైన అరగంటలోనే పిల్లలకు ముర్రుపాలు పట్టిస్తున్నారు. ప్రస్తుతం బాన్సువాడ ఎంసీహెచ్‌లో ముగ్గురు వాలంటీర్లు ఉన్నారు. రెండు దఫాల పరిశీలన అనంతరం ఢిల్లీ నుంచి ఇటీవల వచ్చిన ప్రత్యేక బృందం బాన్సువాడ ఎంసీహెచ్‌ను సందర్శించారు. అన్ని రకాల ప్రమాణాలు పాటిస్తున్నట్టు నిర్ధారించుకొని అక్రిడేషన్‌ను మంజూరు చేశారు. ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 4 ఆసుపత్రులకు మాత్రమే బీఎఫ్‌హెచ్ఐ అక్రిడేషన్ ఉంది.

బాన్సువాడ ఎంసీహెచ్‌కు బీఎఫ్‌హెచ్ఐ అక్రిడేషన్ రావడం హర్షణీయమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖమంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. అక్రిడేషన్ వచ్చిన సందర్భంగా హాస్పిటల్ సిబ్బందికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయనడానికి ఇది మరొక నిదర్శనమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ ఆసుపత్రులు జాతీయస్థాయి నాణ్యతాసర్టిఫికెట్లఉ సాధించాయన్నారు.



## బిబిసి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

### పన్ను చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయంటున్న ఐటిశాఖ

### వివరాలు ఇవ్వని విదేశీ రాబడులు

### 60 గంటలు విస్తృత సోదాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** బిబిసి పన్నుల చెల్లింపుల్లో పలు అవకతవకలకు పాల్పడుతున్నదని, చెల్లింపుల వ్యవస్థలో అనేక లోపాలున్నట్లు ఆధారాలు లభించాయని ఆదాయపు పన్నుశాఖ చెపుతోంది. బిబిసి పేరు వినియోగించకుండా ఆదాయపు పన్ను శాఖ ఇటీవలే అనేక ఆధారాలను సేకరించినట్లు తెలిపింది. ఉద్యోగుల నివేదికలు వాంగ్మూలాల నుంచి కూడా కొంత సేకరించామని, మరికొంత డిజిటల్‌ఫైల్స్, ఇతర పత్రాలద్వారా కూడా సేకరించామని, ఒక ప్రముఖ అంతర్జాతీయ మీడియా కంపెనీ పన్నులచెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆధారాలు లభించాయని ప్రకటించింది. కొన్ని జమలపై ≫2



కరాచీలో పోలీసు హెడ్‌క్వార్టర్స్‌పై

## ఉగ్రదాడి

### పోలీసు చీఫ్ సహా 12 మంది పోలీసులు, ఇద్దరు ఉగ్రవాదుల మృతి

**కరాచీ, ఫిబ్రవరి 17:** పాకిస్థాన్‌లోని వాణిజ్య నగరం కరాచీలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. శుక్రవారం కరాచీలోని షరియా ఫైసల్ ప్రాంతంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోకి చొచ్చుకువెళ్లి అక్కడి అధికారులు, సిబ్బందిపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఉగ్రవాదులు మొదట ఆ ఆఫీస్ ప్రాంగంణంపై గ్రెనేడ్లువిసిరి లోపలికి చొచ్చుకువెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పోలీస్‌చీఫ్ జావెద్‌ఒఢో సహా 12మంది పోలీసులు, ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారు. ఈ దాడిలో దాదాపు 10మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు తెలుస్తోంది.

విషయం తెలుసుకున్న సమీపంలోని పాకిస్థాన్ పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది ఉగ్రదాడి జరుగుతున్న ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఎదురు కాల్పులు జరుపుతూ ఆ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ ఉగ్రదాడికి పాల్పడింది తామేనని తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ మీడియాకు పంపిన ఓ సందేశంలో తెలిపింది.



శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో పిసిసి చీఫ్ రేవంత్ పాదయాత్ర దృశ్యం

రాష్ట్రంలో కాంగ్రెస్

# జెండా ఎగరేస్తాం..

## తెలంగాణ ఇచ్చింది సోనియమ్మనే: రేవంత్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** కెసిఆర్ నీ గడిని కూలగొట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. హాత్‌సే హాత్ జోడో యాత్ర శుక్రవారం యాత్ర స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పామునూరు గ్రామం చేరుకుంది. అక్కడినుంచి డివిజన్‌కేంద్రంలోని శివాజి విగ్రహంవద్ద జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పోతన, చాకలి ఐలమ్మ, దొడ్డికొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న పుట్టినగడ్డ అని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, కడియం, రాజయ్యలు ఉప ముఖ్యమంత్రులుగా పదవులు వెలగబెట్టారు ఒక్క డిగ్రీ కాలేజీ తేలేదు, దొరల కింద బానిసగాఉన్నారు. రాజయ్య బాగోతం చాలా పెద్దదని, వైద్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గోసిపెట్టుకుంటే దొరలు ఊరుకోరని అవినీతి ఆరోపణలు చేసి ఉపముఖ్యమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేస్తే రాజయ్యకు సిగ్గులేకున్నా మాదిగ బిడ్డలకు ఉంటుందన్నారు.

రాజయ్య దోచుకున్నదానిలో కెసిఆర్‌కు వాటా ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ భిక్షవల్లే రాజయ్య ఎమ్మెల్యే అయ్యాడని నియోజకవర్గంలో వందపడకలు, మండలానికి 30పడకల ఆస్పత్రి ఎక్కడ పోయాయన్నారు. ఎమ్మెల్యే సన్నాసి బహిరంగంగా ఎమ్మెల్యే ఇజ్జత్ తీశాడన్నారు. మూడెకరాలు ఉపముఖ్యమంత్రి, దళితులు ఎవరు అడగలేదని, కెసిఆర్ ఇస్తానన్న ≫2

# శుభాకాంక్షల వెల్లువ

### సిఎం కెసిఆర్ బర్త్‌డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, జగన్, చంద్రబాబు, పలు రాష్ట్రాల సిఎంలు



సిఎం కెసిఆర్ 69వ పుట్టినరోజు సందర్భంగా స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 69వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సిఎం కెసిఆర్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ కెసిఆర్ అభిమానులు,పార్టీ నేతలు, శ్రేణులు పలువురు ప్రముఖులు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాదిగా సిఎం కెసిఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కెసిఆర్‌కు ప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరజాన్,మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్‌సింగ్,రావు సాహెబ్ పాటిల్ దవ్వే,శ్రీపాద్ ఎశో నాయక్ సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్,కేరళ సిఎం పినరయి విజయన్, తమిళనాడు సిఎం స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, అస్సాం సిఎం హిమంత విశ్వశర్మలు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ప్రధాని దేవేగౌడ,మాజీ కేంద్ర మంత్రి,మెగాస్టార్ చిరంజీవి,హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక మాజీసిఎం కుమారస్వామి, ≫2

## సిఎం బర్త్‌డే వేడుకల్లో అపశ్రుతి 3లో

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు తప్పిన ప్రమాదం

టపాసుల నిప్పురవ్వలు పడి పేలిన నైట్రోజన్ గ్యాస్ బెలూన్లు

గన్‌మన్ సహా బిఆర్ఎస్ కార్యకర్తలకు స్వల్ప గాయాలు



నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ సిఇఒ టెడ్ శారన్‌డోస్ శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో భేటీ అయిన దృశ్యం

# దేవాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం

## దేవాదాయ శాఖ తాజా చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** రాష్ట్రంలోని దేవాలయాల్లో పర్యావరణ హిత వస్తువుల వినియోగంపై దేవాదాయ శాఖ తాజాగా దృష్టి సారించింది. ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో ఉత్సవాలు,జాతరలు జరుగుతున్న నేపథ్యంలో ప్లాస్టిక్ బ్యాగులు,పాలిథిన్ కవర్లపై నిషేధం విధించింది. శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని ప్రధాన శైవాలయాలలలో బ్రహ్మోత్సవాలు ఇప్పటికే ప్రారంభం కాగా, త్వరలో యాదాద్రి,భద్రాచలం వంటి దివ్యక్షేత్రాలలో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దేవాలయలలో భక్తులు కొబ్బరికాయలతో పాటు స్వామివార్లకు నివేదించే ఇతర పూజా సామాగ్రిని ప్లాస్టిక్ కవర్లలోనే విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం తర్వాత వాటిని దేవాలయ పరిసర ప్రాంతాలు, కోనేరు వంటి ప్రాంతాలలో వేస్తుండటంతో మొత్తం కలుషితంగా మారుతున్నది. ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రంలోని ఆలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ కవర్ల స్థానంలో వెదురు బుట్టలు,క్లాత్ బ్యాగులు ఉపయోగించేలా చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ అన్ని ఆలయాల ఈవోలకు సర్క్యులర్ జారీచేశారు. భక్తులు ప్లాస్టిక్ కవర్లలో కొబ్బరికాయలు, పూలు, పసుపు, కుంకుమ,పండ్లు వంటి పూజా సామాగ్రి తీసుకురాకుండా నిషేధం విధించారు. ప్రముఖ ఆలయాలలో దేవాదాయ శాఖ సిబ్బంది క్యూలైన్లలో తనిఖీలు చేపట్టి ప్లాస్టిక్ కవర్లను తీసివేస్తున్నారు. అదీగాక నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలే జరుగకుండా దుకాణాదారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పసుపు,కుంకుమను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా చిన్నచిన్న పేపర్లలో పొట్లాలుగా కట్టి ఇచ్చేలా కొబ్బరికాయలు,పూలు,పండ్లను వెదురు బుట్టలు,పేపర్ బ్యాగులలో విక్రయించేలా చర్యలు చేపట్టారు. దేవాదాయ శాఖ కూడా భక్తులకు పులిహోర,లడ్డు,వడ వంటి ప్రసాదాలను ఆలయం పేరుతో ముద్రించిన పేపర్ కవర్లలో అందజేస్తున్నారు. కాగా, నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకునేందుకు దేవాదాయ శాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు.

# కృష్ణా నీటి వినియోగం లెక్కలు తేల్చండి

## కెఆర్ఎంబిని కోరిన తెలంగాణ ఇఎన్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** ప్రస్తుత నీటి సంవత్సరంలో కృష్ణా నీటి వినియోగం లెక్కలు తేల్చాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కెఆర్ఎంబీ)ను తెలంగాణ కోరింది. తద్వారా రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం ఎంత వాడుకొన్నది, ఎవరి వాటా ఎంత మిగిలి ఉందో తేలిపోతుందని పేర్కొంది. జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ వాదనలు వినిపించారు. అయితే, శుక్రవారంనాటి సమావేశానికి తాను హాజరు కావడం లేదని ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి ముందుగానే సమాచారం ఇచ్చారు. పోలవరం పర్యటన ఉన్నందున హాజరు కావడం వీలు కాదని బోర్డు సభ్య కార్యదర్శికి తెలిపారు. దీంతో కెఆర్ఎంబీ సభ్య కార్యదర్శి రాయిపురే, తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ సమావేశమయ్యారు.

# శుభాకాంక్షల వెల్లువ

>> ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం అఖిలేష్ యాదవ్,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, హైదరాబాద్‌లో భారత డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ వోయెన్,తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, సినీ హీరో మహేశ్‌బాబు తదితర ప్రముఖులు సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనతా కాంగ్రెస్ చత్తీస్‌గఢ్ ప్రెసిడెంట్ అమిత్ అజిత్ జోగి, లోకమత్ మీడియా సంస్థ చైర్మన్ విజయ్ దర్దా తదితరులు సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రపంచ వ్యాప్తంగా...**

లండన్‌లో ఘనంగా సిఎం కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి. బిఆర్ఎస్ నాయకులు సతీష్‌రెడ్డి,దూసరి అశోక్‌గౌడ్,రత్నాకర్,అబు జాఫర్,షణ్ముగరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో 150 మందికి పైగా హాజరయ్యారు. యుఎస్ఏలో హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో,బహ్రెయిన్‌లో సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జర్మనీలో అరవింద్‌బాబు,రాజీవ్ ఆధ్వర్యంలో,ఖతర్‌లో శ్రీధర్ ఆధ్వర్యంలో,న్యూజీలాండ్‌లో జగన్,విజయ్ ఆధ్వర్యంలో, సౌతాఫ్రికాలో గుర్రాల నాగరాజు ఆధ్వర్యంలో,డెన్మార్క్‌లో శ్యామ్ ఆకుల ఆధ్వర్యంలో ఘనంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.

**ఢిల్లీ,ఒడిశా,ఆంధ్రప్రదేశ్ సహా జాతీయ స్థాయిలో సంబురాలు**

సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఢిల్లీ బిఆర్ఎస్ జాతీయ కార్యాలయంలో పలువురు నేతలు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఒడిశా రాష్ట్రంలో బిఆర్ఎస్ శ్రేణులు అధినేత పుట్టిన రోజును ఘనంగా జరిపారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో సిఎం కెసిఆర్ పుట్టిన రోజున వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపి బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ పుట్టిన రోజు సంబురాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిపారు. బెజవాడ దుర్గామాత గుడిలో సిఎం కెసిఆర్ క్షేమాన్ని కాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యనేత రావెల కిశోర్‌బాబు పలు చోట్ల రక్తదాన శిబిరాలను నిర్వహించారు. అన్నదానం,పండ్లు ఫలాల పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు. హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా పలువురు రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,చైర్మన్లు పలువురు ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు,సిఎంవో అధికారులు సిబ్బంది తదితరులు సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాల వ్యాప్తంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ భవన్‌లో, ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

## హెచ్‌సిఎ గత అధ్యక్షుడి అక్రమాలన్నీ

# కమిటీకి వివరిస్తాం

## జస్టిస్ లావు నాగేశ్వరరావును కలిసిన మాజీ సభ్యులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి17:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావును అసోసియేషన్ సభ్యులు కోరారు. గత హెచ్‌సిఏ అధ్యక్షుడు చేసిన అరాచకాలను ఏక సభ్య కమిటీకి వివరిస్తామని హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు హర్షద్ అయూబ్,మాజీ కార్యదర్శి శేష్ నారాయణ,మాజీ ఉపాధ్యక్షుడు జాన్ మనోజ్ ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. గతంలో సభ్యులను స్టేడియం లోపలికి రానీయ్యకుండా గేట్లకు తాళాలు వేసి అడ్డుకున్నారని హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు హర్షద్ అయూబ్ ఆవేదన వ్యక్తంచేశారు. స్టేడియం బయట టెంట్ వేసుకుని సమావేశం నిర్వహించుకోవాల్సి వచ్చిందన్నారు. శుక్రవారం స్టేడియం లోపల సమావేశం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ విషయాలన్నింటినీ కమిటీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. క్రికెట్‌ను దారికి తీసుకురావాల్సిన అవసరం ఉందని మాజీ కార్యదర్శి శేష్ నారాయణ అన్నారు. హెచ్‌సిఏకు ఎన్నికలు నిర్వహించాలని గుర్తించినందుకు సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో హెచ్‌సిఏపై మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడిన అంశంపైతామేమీ మాట్లాడలేమన్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరిపించాలని కోరారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యకలాపాల కోసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు నేతృత్వంలో వన్ మ్యాన్ కమిటీ నియమిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఇకపై హెచ్‌సిఏ వ్యవహారలన్నీ జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీనే పర్యవేక్షిస్తుందని స్పష్టం చేసింది. హెచ్‌సిఏ తదుపరి కార్యాచరణ,కమిటీ ఏర్పాటు,నిధుల ఖర్చు వంటి అన్నీ అంశాలపై ఏక సభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుందని ఉత్తర్వుల్లో సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.



బెంగళూరులో జరిగిన ఏరో ఇండియా ప్రదర్శనలో శుక్రవారం ముగింపు దృశ్యం

# షిండే వర్గానికే

>> మంత్రి పదవిలోకివచ్చారు. ఎన్నికల సంఘం పార్టీ పేరు, గుర్తును షిండేవర్గానికి కేటాయించిన తర్వాత ఉద్ధవ్‌థాకరే వర్గానికి వెలుగుతున్న జ్యోతి గుర్తునే కొనసాగించాలనిసూచించింది. వెలుగుతున్న టార్చ్ గుర్తును గత ఏడాదే ఎన్నికల గుర్తుగా కేంద్ర ఎన్నికలసంఘం కేటాయించింది. ప్రజాస్వామ్యంలో పెద్ద విజయమని ఎన్నికల సంఘానికి ధన్యవాదాలని ఏక్‌నాథ్‌షిండే ప్రకటించారు. మాదే నిజమైన శివసేన అని బాలాసాహెబ్ వైభవాన్ని మరింతగా ముందుకు తీసుకువెళతామనిఆయన చెప్పారు. థాకరే వర్గంనుంచి ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ ఇలాంటి నిర్ణయమే వస్తుందని ముందుగానే ఊహించామని, ఎన్నికలసంఘంపై మాకు ఎంతమాత్రం నమ్మకం లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వర్గం ఎన్నికలసంఘం నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తుందని తెలిపారు. గత ఏడాదిజూన్‌లో వెల్లువెత్తిన తిరుగుబాటుతో శివసేనలో మెజార్టీ ఎమ్మెల్యేలతో తిరుగుబాటును ప్రకటించి ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వాన్ని కూలదోసారు. పార్టీ గుర్తింపుకోసం అప్పటినుంచి రెండు వర్గాలు పతాకస్థాయిలో ఘర్షణ పడుతున్న సంగతి తెలిసిందే. తర్వాత ఎన్నికలసంఘం విలు, బాణం గుర్తును స్తంభింపచేసింది.

ఏక్‌నాథ్‌షిండేకు రెండు కత్తులు డాలు గుర్తును కేటాయించి ప్రజ్వరిల్లేజ్యోతిని థాకరే వర్గానికి కేటాయించింది. గత ఏడాది నవంబరులోనే ఉద్ధవ్‌థాకరే వర్గం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసి ఎన్నికలసంఘం నిర్ణయాన్ని కొట్టివేయాలనికోరింది.

# కమిటీ వేస్తాం

>> చేస్తే..అది ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమానమవుతుందని..దాంతో, కమిటీ పట్ల దేశ ప్రజల్లో విశ్వాసం ఉండదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ పట్ల ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించిందన్న ఆరోపణలున్న విషయం గమనార్హం. అదానీ, మోడీల మధ్య స్నేహంపైనా దేశంలోని ప్రతపక్షాల నుంచే కాకుండా అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ అంశంలో సుప్రీంకోర్టు పారదర్శక దర్యాప్తు దిశగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. కాగా, కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ధర్మాసనానికి కేంద్రం సూచించింది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనమయ్యాయి.

# మార్పు లేదు: 'సుప్రీం'

>> టార్గెట్ చేసి విచారణ చేసిందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే తాము హైకోర్టును ఆశ్రయించి సిబిఐ విచారణకు డిమాండ్ చేయాల్సి వచ్చిందని ఆ యన తెలిపారు. ఇరు వర్గాల వాదనల అనంతరం ఈ కేసు విచారణను ఫిబ్రవరి 27వ తేదీకి వాయిదా వేస్తూ సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో ఈ కేసుపై స్టే ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం విముఖత వ్యక్తంచేసింది. కనీసం ఈకేసు విచారణ సుప్రీం కోర్టులో పూర్తయ్యే వరకైనా తాత్కాలిక స్టే ఇచ్చేందుకు, ఎవరినీ అరెస్టు చేయరాదని, సిబిఐని ఆదేశించాలన్న రాష్ట్ర సర్కారు వినతిని కూడా ధర్మాసనం తోసిపుచ్చింది. సిబిఐని తాము నియంత్రించలేమని జస్టిస్ గవాయి, జస్టిస్ మనోజ్ మి శ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

# గ్రీన్ సిగ్నల్

>> స్టే విధించింది. కాగా. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ) జరిమానా విధిస్తూ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారంనాడు విచారణ జరిపింది. తాజాగా ప్రజల తాగునీటి అవసరాలకు అవసరమయ్యే విధంగా 7.15 టిఎంసీ నీటి వరకు మాత్రమే పనులకు అనుమతిని ఇచ్చింది. తదుపరి విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది. మరోవైపు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఆరు వారాల్లో ప్రతివాదులంతా కౌంటర్ అఫిడవిట్‌లు దాఖలు చేయాలని ఆదేశించింది.

# జెండా ఎగరేస్తాం..

>> డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఎస్సీకార్పోరేషన్ నిధులు ఇవ్వలేదని, దళితబంధులో 30శాతం కమిషన్ తీసుకుంటున్న ఎమ్మెల్యే రాజయ్య, దొకబాజీ దయాకర్‌రావుకు ఓనమాలు రావన్నారు. దయాకర్‌రావుకు ఓనమాలు నేర్పింది కడియం శ్రీహరి అని పేర్కొన్నారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తానని ఇవ్వలేదని, ఉద్యమంలో రబ్బరు చెప్పులు లేనోళ్లు ఇవ్వాల కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఆరూరి రమేష్‌ను ఎమ్మెల్యేను చేస్తే భూములు లాక్కుంటున్నారని, మాదిగలకు పౌరుషం చచ్చిపోయిందా.. కడియం శ్రీహరన్న దొరల దగ్గర బానిసయ్యావా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం బెల్టుషాపులు, ల్యాండ్ మాఫీ, డ్రగ్స్ మాఫియా, ఇసుకమాఫియా కొనసాగుతుందని మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివిన గొల్లకురుమల యువతను గొర్లు కాసుకోమంటున్నారని, ఉద్యోగాలు లేక యువత హమాలీ పనిచేస్తున్నారని, చెప్పులు అమ్ముకుంటున్నారని తెలిపారు. లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే తొమ్మిదేళ్ల ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో యువత జీవితాలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగాలు ఇచ్చామని తెలంగాన రాష్ట్రాన్ని ఇచినచంది సోనియమ్మ అని, ఏం తప్పుచేశామని కాంగ్రెస్‌పార్టీని ఓడగొట్టారని ఆవేదనతో ప్రజలను అడిగారు. సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. రైతులకు రెండులక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యానికి ఐదులక్షలు అందిస్తామని తెలిపారు. నీ అబ్బా కేసీఆర్ నీ గడికోటను బద్దలు కొట్టి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలోటీపీసీసీ రాష్ట్ర ప్రధాన క్యార్యదర్శి సింగపురం ఇందిర, మాజీ మంత్రి షబ్బీర్‌అలీ, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సుదర్శన్‌రెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, దొమ్మాటి సాంబయ్య, జులుకుంట్ల శిరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిబిసి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

>> పన్నులు ఇప్పటికీ చెల్లించలేదని, అంతేకాకుండా భారత్‌లో ఉన్న గ్రూపులోని విదేశీ సంస్థల రాబడుల వివరాలను ఐటిశాఖకు నివేదించలేదన్నారు. ధరలబదిలీ డాక్యుమెంట్లలో స్పష్టత లేదని, బహుళజాతి సంస్థ మరో సంస్థకు జిఎస్‌టి లేదా మేధోసంపత్తి హక్కులకింద బదలాయింపులు చెల్లింపులు చేసేసమయంలో పారదర్శకత ఉండాలని సూచించారు. విచారణను జాప్యంచేసేందుకు బిబిసి సిబ్బందికూడా కొంత జిమ్మికులు చేస్తున్నట్లు ఐటిశాఖ భావిస్తోంది. వార్తల సేకరణవిభాగంలో ఎలాంటి జోక్యంలేదని, నిరంతర మీడియా, ఛానల్ కార్యకలాపాలకు ఆటంకాలు కలిగించలేదన్నారు. అయితే ఈ ఆరోపణలపై బిబిసి స్పందించాల్సి ఉంది. 60 గంటలపాటునిర్వహించిన సర్వేలో ఐటిశాఖ ఢిల్లీ, ముంబయి నగరాల్లో విస్తృత సోదాలునిర్వహించింది. బిబిసి ప్రసారంచేసిన మోడీ డాక్యుమెంటరీవల్లనే ఇలా ఐటి దాడులు జరుగుతున్నాయని విపక్షాలు ఆరోపిస్తుంటే కేంద్ర ప్రభుత్వంపైనా మోడీపైనా బిబిసి విషం చిమ్ముతోందంటూ బిజెపి నేతలు ఆరోపణలుచేస్తున్నారరు. న్యూయార్క్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టుల పరిరక్షణ కమిటీ ఒక నివేదిక ఇస్తూ కనీసం నాలుగు మీడియా ఔట్‌లెట్లు గతంలో ప్రభుత్వ పనితీరుపై విస్తృత విశ్లేషణలుచేసాయని, ఆనాలుగింటిపైనా పన్నులశాఖ అధికారులు ఆర్థికనేరాల విచారణ మాటున గడచిన రెండేళ్లలో విస్తృత దాడులుచేసి వేధించారన్నారు. ప్రపంచ పత్రికాస్వేచ్ఛ సూచీలో భారత్ 150వ స్థానానికి పడిపోయింది. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ నిర్వహించిన నివేదికలో భారత్ స్వేచ్ఛపరంగా పది ర్యాంకులు తగ్గింది. అలాగే భారత్‌లో జర్నలిస్టులను సుదీర్ఘకాలం పాటు వేధింపులకు గురిచేస్తున్నారని, న్యాయపరంగా హెచ్చరికలుచేస్తూ వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారని ఈసంస్థ వ్యాఖ్యానించింది. అనేకమందిపై క్రిమినల్‌కేసులు నమోదుచేసారని, ఫ్రీస్పీచ్ కలెక్టివ్‌కింద రిపోర్టర్లపై నమోదవుతున్న కేసులను వివరించారు.

## వారం - వర్జ్యం

**18-2-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
త్రయోదశి సా.06-10; ఉత్తరాషాఢ సా.04-03
వర్జ్యం రా.07-46 ల 09-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ ఖర్చులధికం.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. సాహిత్య సభలకు హాజరు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** కుటుంబ సౌఖ్యం. సంతానాభివృద్ధి ఆశించినట్లుగా ఉంటుంది.

**తుల:** దేవాలయాలు సందర్శిస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వాహన ప్రాప్తి.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. దేశాంతర ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** తీర్థ యాత్రలు చేస్తారు. పెట్టుబడులు లభిస్తాయి.

**మీనం:** శుభ వార్తలు వింటారు. దేవాలయాలు సందర్శిస్తారు. ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 932886
2nd Prize Rs.7000/- 68660
3rd Prize Rs.3500/-
00413 04924 08268 16220 18746
22839 36177 43912 48233 69110
4th Prize Rs.200/-
1578 1635 2211 2592 6200 6607 6790
8700 9765 9768
5th Prize Rs.100/-
0236 0908 2227 4160 4820 5524 6810
6824 7529 9507
6th Prize Rs.50/-
0064 1361 3012 4377 6571 7850 9346
0303 1407 3079 4561 6678 7929 9369
0385 1645 3085 4791 6706 8324 9473
0494 1691 3177 4831 6814 8509 9523
0765 1879 3225 4922 6843 8587 9540
0800 2170 3351 5105 6887 8776 9624
1055 2286 3389 5152 6907 8834 9713
1057 2310 3528 5242 6991 8848 9755
1086 2319 3540 5369 7146 8873 9757
1130 2382 3691 5388 7191 8930 9945
1131 2702 4086 5433 7260 8935
1198 2761 4125 5625 7302 8953
1214 2863 4128 6251 7447 8963
1242 2946 4199 6265 7551 8995
1266 2995 4245 6492 7616 9119

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 149234
2nd Prize Rs.7000/- 52323
3rd Prize Rs.3500/-
00654 04161 36761 45925 74810
79510 81220 94521 95747 96625
4th Prize Rs.200/-
0628 2043 3007 3433 4384 6043 6993
8394 8435 9196
5th Prize Rs.100/-
2410 2431 2917 2998 4626 6241 8247
8290 8641 9746
6th Prize Rs.50/-
0064 2485 4148 5666 7319 8194 9308
0226 2547 4188 5955 7546 8223 9390
0257 2560 4229 6009 7591 8261 9467
0339 2844 4304 6132 7598 8322 9826
0487 2932 4550 6299 7764 8323 9827
0763 3078 4552 6536 7781 8428 9849
1351 3159 4590 6597 7858 8509 9880
1525 3168 5081 6657 7923 8644 9895
1590 3232 5398 6687 8023 8653 9930
1606 3275 5405 6694 8037 8730 9966
1830 3461 5482 6730 8039 8955
1842 3579 5532 6737 8119 8988
2060 3827 5570 6793 8121 9106
2099 3989 5597 6998 8152 9244
2197 4066 5599 7299 8178 9267

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 235169
2nd Prize Rs.7000/- 84383
3rd Prize Rs.3500/-
18955 21618 22441 28784 38266
72228 87481 90009 97711 97813
4th Prize Rs.200/-
0607 3327 4290 4873 5628 6203 6428
8060 8556 8650
5th Prize Rs.100/-
0445 1304 3716 6636 6787 7179 9388
9502 9530 9686
6th Prize Rs.50/-
0002 1704 3014 4277 5542 6448 8570
0063 1805 3289 4375 5585 6628 8819
0202 1925 3373 4522 5729 6664 9132
0395 1991 3428 4529 5785 6734 9157
0773 2045 3526 4576 5844 6992 9411
0791 2148 3561 4579 5934 7386 9461
0792 2219 3724 4803 5981 7497 9508
0830 2300 3732 4820 5995 7650 9635
0897 2403 3866 4890 6023 7791 9740
1054 2533 3910 4976 6062 7872 9997
1371 2557 3925 5146 6133 8026
1376 2600 3973 5308 6147 8054
1538 2687 4062 5393 6148 8321
1541 2746 4114 5412 6257 8353
1632 2894 4226 5476 6437 8409

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 462537
2nd Prize Rs.7000/- 38181
3rd Prize Rs.3500/-
07332 21311 24545 24850 26160
33236 35710 45504 76212 83176
4th Prize Rs.200/-
1368 1561 3201 3345 3436 4690 5315
5558 8036 9269
5th Prize Rs.100/-
1635 5090 5188 6153 6593 7010 7686
8035 8660 9007
6th Prize Rs.50/-
0091 1806 3412 4932 5951 7415 8883
0132 1831 3661 4942 6161 7427 8962
0462 1873 3695 4950 6171 7706 9017
0549 2023 3710 5004 6222 7717 9219
0627 2174 3846 5053 6314 7863 9273
0673 2202 3861 5116 6448 8040 9526
0744 2301 3865 5203 6471 8084 9581
0975 2377 4142 5219 6493 8170 9603
0990 2469 4154 5222 6561 8280 9665
1047 2471 4272 5224 6888 8476 9822
1153 2832 4280 5435 6891 8536
1383 2970 4613 5557 7013 8613
1491 3047 4688 5837 7126 8731
1546 3134 4703 5875 7193 8734
1791 3223 4727 5884 7259 8817

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 546283
2nd Prize Rs.7000/- 01365
3rd Prize Rs.3500/-
03294 11511 30031 36307 38443
48709 66069 67516 92336 98912
4th Prize Rs.200/-
1180 1456 1464 5298 6215 8098 8677
9119 9655 9853
5th Prize Rs.100/-
1833 3627 5018 5205 6101 6652 7429
7655 7965 8335
6th Prize Rs.50/-
0268 1976 3124 4357 5833 7481 9103
0377 1996 3347 4410 5872 7694 9205
0784 2037 3443 4449 6160 7732 9287
1021 2142 3446 4489 6212 7801 9350
1032 2154 3497 4492 6507 7893 9519
1037 2246 3548 4726 6820 7923 9621
1082 2287 3925 4738 6848 7944 9730
1101 2295 3977 4780 6855 8170 9819
1357 2296 3993 4881 6947 8233 9903
1528 2343 4037 4955 7120 8464 9953
1545 2592 4154 5127 7145 8647
1738 2619 4165 5135 7315 8794
1775 2673 4170 5204 7345 8814
1902 2961 4203 5525 7400 8957
1937 2982 4302 5748 7421 9044

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 612954
2nd Prize Rs.7000/- 42091
3rd Prize Rs.3500/-
09798 14367 22522 33695 59894
68231 78425 90200 92790 96975
4th Prize Rs.200/-
1492 5511 5674 6481 6541 7675 8736
8779 8857 9802
5th Prize Rs.100/-
0649 1811 2442 3100 4172 5772 6393
7314 7391 9590
6th Prize Rs.50/-
0033 1307 2681 4621 5699 7182 8725
0091 1371 2712 4640 5741 7188 8782
0381 1394 2851 4650 5749 7232 9050
0409 1443 3044 4894 5824 7242 9208
0678 1541 3066 5015 6032 7304 9248
0700 1627 3324 5123 6122 7482 9427
0738 2004 3342 5158 6236 7608 9581
0789 2011 3473 5182 6288 7613 9608
0869 2034 3528 5270 6419 7627 9656
0957 2119 3795 5362 6470 7819 9701
0976 2267 3812 5482 6600 7847
0995 2309 3969 5530 6614 8329
1032 2401 4095 5536 6750 8407
1120 2536 4287 5596 6984 8446
1164 2671 4517 5622 6995 8514

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 853503
2nd Prize Rs.7000/- 74344
3rd Prize Rs.3500/-
00231 07298 07911 28327 37060
47749 49003 50646 75251 88835
4th Prize Rs.200/-
0154 2212 3595 3782 3921 3924 4359
5006 9611 9660
5th Prize Rs.100/-
1461 2672 2888 4401 4899 5043 6875
8264 8721 9940
6th Prize Rs.50/-
0019 1333 2384 4148 5681 7137 9247
0030 1524 2406 4233 5708 7188 9250
0138 1537 2689 4629 5773 7204 9397
0263 1589 2974 4776 5781 7351 9488
0326 1652 3146 4835 5882 7389 9528
0377 1654 3547 4959 6078 7592 9555
0399 1753 3579 4965 6164 7608 9704
0421 1803 3627 4990 6267 8040 9733
0522 1852 3925 5042 6273 8235 9752
0600 2131 3927 5087 6277 8338 9943
0654 2261 3938 5168 6334 8387
0713 2309 3965 5193 6447 8434
1061 2323 4106 5287 6636 8589
1101 2374 4110 5347 6722 8640
1285 2383 4126 5543 6804 8735

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 551250
2nd Prize Rs.7000/- 26480
3rd Prize Rs.3500/-
07898 26286 31547 31727 61067
64132 64279 64354 68998 76262
4th Prize Rs.200/-
0983 1453 2366 2781 4242 4328 5524
6114 6910 7799
5th Prize Rs.100/-
0649 1217 1686 2823 3276 5670 7185
7464 7525 8001
6th Prize Rs.50/-
0037 2585 3843 4740 5606 6695 8898
0327 2591 4044 4741 5608 6756 9198
0345 2689 4053 4832 5650 6790 9381
0534 2721 4177 4922 5660 6852 9598
0721 2790 4333 4991 5785 7127 9605
0823 2940 4355 5013 5850 7164 9622
0851 3053 4364 5019 5888 7368 9715
1152 3205 4387 5062 5931 7433 9763
1183 3243 4459 5099 5958 7601 9940
1288 3383 4548 5130 6089 7825 9995
1768 3467 4640 5177 6247 8288
1884 3519 4677 5358 6337 8316
2204 3702 4702 5423 6357 8521
2434 3782 4727 5490 6503 8807
2528 3821 4728 5536 6674 8877

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 937740
2nd Prize Rs.7000/- 27597
3rd Prize Rs.3500/-
03967 09418 16773 18316 20510
25077 69503 75640 79535 81287
4th Prize Rs.200/-
0559 1378 1612 2900 3778 4315 7807
9060 9207 9393
5th Prize Rs.100/-
1262 1477 2221 2479 4449 4945 5041
6243 7953 8157
6th Prize Rs.50/-
0286 1664 3523 5280 6109 7793 8912
0511 1792 3653 5312 6284 7809 8913
0525 1811 3750 5323 6555 8092 8948
0560 1844 4109 5339 6623 8118 8956
0804 1852 4168 5355 7105 8158 9104
0806 1958 4284 5389 7130 8253 9226
1051 2183 4311 5526 7302 8278 9515
1072 2200 4695 5531 7359 8289 9683
1103 2257 4714 5611 7490 8386 9810
1149 2397 4745 5805 7590 8463 9821
1226 2663 4899 5858 7608 8483
1229 3006 5007 5862 7638 8590
1335 3030 5008 6041 7669 8709
1486 3198 5024 6052 7672 8732
1598 3448 5222 6104 7776 8769

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 734645
2nd Prize Rs.7000/- 64318
3rd Prize Rs.3500/-
22632 49946 52669 72301 79041
88347 92398 96167 98453 98630
4th Prize Rs.200/-
1026 1229 1973 2847 5255 7126 7548
7703 7750 8923
5th Prize Rs.100/-
1371 1544 2686 3430 3997 5622 5664
6179 6382 6535
6th Prize Rs.50/-
0043 1744 3203 5041 6515 7925 9228
0129 1811 3222 5198 6520 8057 9275
0188 2088 3290 5233 6608 8161 9290
0443 2116 3502 5352 6625 8214 9341
0484 2152 3731 5610 6641 8386 9389
0597 2205 3758 5628 6875 8430 9484
0756 2361 3764 5779 6941 8514 9516
0885 2579 3805 5914 7234 8542 9583
0956 2918 3907 5933 7271 8584 9637
1106 2978 4057 6206 7458 8718 9692
1304 2985 4140 6328 7464 8734
1361 3063 4285 6384 7488 8786
1378 3079 4340 6442 7602 8897
1695 3112 4431 6480 7715 9011
1743 3168 4888 6505 7894 9124

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 546778
2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-
13898 13974 24850 35345 46513
57189 68770 79671 81434 92505
4th Prize Rs.200/-
0561 0806 1048 1817 2987 3321 4320
5055 6398 9573
5th Prize Rs.100/-
0610 1350 4679 5970 6281 7235 7884
8932 9353 9664
6th Prize Rs.50/-
0237 1789 2886 4610 5731 7188 8609
0382 1807 2958 4707 5993 7264 8754
0459 1865 3015 4773 6040 7374 8842
0527 2061 3041 4810 6169 7382 8931
0570 2166 3128 5012 6190 7479 9371
0618 2242 3182 5129 6266 7563 9424
0790 2399 3260 5194 6355 7716 9452
0809 2410 3583 5238 6392 7777 9521
0822 2503 3613 5487 6499 7802 9956
0962 2516 3914 5529 6606 7843 9967
1106 2542 4084 5559 6667 7909
1161 2576 4176 5614 6748 7976
1488 2739 4348 5620 6848 8111
1508 2769 4416 5706 7090 8273
1530 2802 4490 5709 7180 8444

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 389453
2nd Prize Rs.7000/- 34901
3rd Prize Rs.3500/-
12377 23438 34558 45679 56796
67548 78345 78955 89891 91619
4th Prize Rs.200/-
0138 0587 3161 3169 4424 5345 7513
8085 9141 9440
5th Prize Rs.100/-
2904 2937 3593 3851 4175 4423 5636
6894 7560 7981
6th Prize Rs.50/-
0050 1723 3131 4184 5720 6566 8443
0347 1826 3134 4275 5724 6588 8764
0467 1861 3255 4327 5785 6847 8836
0534 1910 3266 4333 5818 7102 8889
0667 1991 3274 4405 5887 7169 9097
0732 2238 3447 4626 6043 7375 9329
0838 2281 3620 4664 6077 7457 9463
0862 2319 3721 4950 6162 7643 9467
0969 2441 3830 5021 6176 7823 9823
1132 2494 3881 5028 6180 7886 9939
1146 2698 4049 5209 6278 7941
1155 2726 4074 5271 6290 8088
1339 2763 4116 5454 6503 8336
1374 2794 4165 5547 6512 8375
1427 3113 4182 5567 6515 8386

## అదానీ గ్రూప్‌పై జెపిసి దర్యాప్తునకు మోడీ ఎందుకు భయపడుతున్నారు?

### సెబి, ఆర్‌బిఐ మౌనం వల్ల మదుపర్లకు రూ.10 లక్షల కోట్ల నష్టం: కాంగ్రెస్

**జైపూర్, ఫిబ్రవరి 17:** ఇన్వెస్టర్లను మోసం చేసినట్లు అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జెపిసి) ఏర్పాటుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని కాంగ్రెస్ ప్రశ్నించింది. అదానీ గ్రూప్‌ను కాపాడేందుకు ఎవరు ప్రయత్నిస్తున్నారంటూ పరోక్షంగా ప్రధాని మోడీనుద్దేశిస్తూ విమర్శలు గుప్పించింది. అదానీ గ్రూప్ విషయంలో ప్రభుత్వ నియంత్రణ సంస్థలైన సెబీ, ఆర్‌బిఐ మౌనంగా ఉండటంతో చిన్న ఇన్వెస్టర్లు రూ.10.5 లక్షల కోట్ల సంపదను కోల్పోయారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరవ్‌వల్లభ్ పేర్కొన్నారు.



అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక జనవరి 24న వెల్లడైన తర్వాత అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనమైన విషయం గమనార్హం. అదానీ గ్రూప్‌పై ఆరోపణల విషయంలో జెపిసి లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తునకు కాంగ్రెస్‌తోపాటు ఇతర ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అదానీ గ్రూప్ వ్యవహారంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ప్రశ్నించగా..వాటిపై సమాధానమిచ్చేందుకు కేంద్రం నిరాకరించిందని వల్లభ్ అన్నారు. అదానీ గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టిన విదేశాల్లోని షెల్(డొల్ల) కంపెనీలు ఎవవి..? జెపిసి దర్యాప్తునకు మోడీ ఎందుకు భయపడుతున్నారు..? ఎవరిని కాపాడేందుకు..? అని వల్లభ్ ప్రశ్నించారు. ఏ వ్యక్తికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, ఏకస్వామ్యానికి, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి మాత్రమే తాము వ్యతిరేకమని వల్లభ్ అన్నారు. ప్రపంచ ధనవంతుల్లో 609వ స్థానంలో ఉన్న వ్యక్తి(అదానీ) అకస్మాత్తుగా రెండో స్థానానికి ఎలా ఎగబాకారు..? మిగతా పారిశ్రామికవేత్తలకు ఈ ప్యాకేజీ ఎందుకు సాధ్యం కాలేదు..? తమ పార్టీ అమృత్ కాల్‌కు వ్యతిరేకం కాదు. మిత్రకాల్‌కు మాత్రమే వ్యతిరేకమని వల్లభ్ దుయ్యబట్టారు. అదానీ గ్రూప్ ఏదైనా భారీ ప్రాజెక్ట్ ప్రారంభించినప్పుడల్లా ప్రధాని మోడీ విదేశాలకు వెళ్లడం కాకతాళీయమనుకోవాలా..? అని వల్లభ్ ప్రశ్నించారు.

# అదానీ వ్యవహారంపై మోడీ జబాబు చెప్పాలి

### అమెరికా బిలియనీర్ జార్జి సోరోస్

### ఆయన వ్యాఖ్యలు భారత ప్రజాస్వామ్యంపై దాడి: కేంద్రమంత్రి స్మృతిఇరానీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక దేశ రాజకీయాలను కుదిపేస్తున్నవేళ..ప్రధాని మోడీనుద్దేశిస్తూ అమెరికా బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సోరోస్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అదానీ వ్యవహారంలో హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయాల వల్ల భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందని సోరోస్ అన్నారు. అదానీతో తనకున్న స్నేహం వల్ల ఇన్వెస్టర్లకు జరిగిన నష్టంపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని సోరోస్ స్పష్టం చేశారు. సోరోస్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జర్మనీలో నిర్వహిస్తున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో 92 యేళ్ల జార్జ్ సోరోస్ గురువారం ప్రసంగించారు. ఆ సందర్భంగా అదానీ వ్యవహారాన్ని ప్రస్తావించిన ఆయన మోడీ, అదానీ మధ్య దగ్గరి సంబంధాలున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్ కష్టాల్లో పడింది. దాంతో, మోడీ బలహీనపడే అవకాశముంద్ని అన్నారు. అదానీ వ్యవహారం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణను ప్రేరేపిస్తోందని, దానిపై ప్రధాని మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. మోడీపై వచ్చిన ఆరోపణలపై విదేశీ మదుపర్లు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు.

సోరోస్ వ్యాఖ్యలకు స్మృతి ఇరానీ కౌంటరిచ్చారు. 'జార్జ్ సోరోస్ కేవలం ప్రధాని మోడీపైనే కాదు..భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను దోచుకున్న ఆయనను ఆ దేశం ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. అలాంటి వ్యక్తి ఇప్పుడు భారత ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే కోరికను బయటపెట్టారు. ఇలాంటివారు ఇతర దేశాల్లో ప్రభుత్వాలను పడగొట్టి, తమకు నచ్చిన వ్యక్తులను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తారు. అందుకోసం బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడ్తారు. గతంలోనూ మన అంతర్గత వ్యవహారాల్లో ఇలాగే విదేశీ శక్తులు జోక్యం చేసుకోగా, వారిని మనం ఓడించాం. ఈసారి కూడా అలాగే చేస్తాం. జార్జ్ సోరోస్‌కు వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఏకమవ్వాల్లి అని స్మృతి ఇరానీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్మృతి ఇరానీ ప్రతిపక్షాలనుద్దేశిస్తూ పరోక్ష హెచ్చరిక చేశారు. సోరోస్ వ్యాఖ్యలకు మద్దతిచ్చే రాజకీయ సంస్థలకు ప్రజలే సరైన తీర్పునిస్తారని ఆమె అన్నారు.

**ఎవరీ జార్జి సోరోస్?**

ప్రపంచంలోని సంపన్నుల్లో ఒకరైన జార్జి సోరోస్(92)..హంగేరీకి చెందిన యూదు జాతీయుడు. 17 యేళ్ల వయసులో లండన్‌కు వెళ్లారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఫిలాసఫీ చదివారు. చదువు పూర్తయిన తర్వాత లండన్‌కు చెందిన సింగర్ అండ్ ఫ్రైడ్ ల్యాండర్ మర్చంట్ బ్యాంక్‌లో పని చేశారు. 1956లో న్యూయార్క్‌కు వెళ్లి యూరోపియన్ సెక్యూరిటీస్‌లో ఎనలిస్ట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఫోర్బ్స్ ప్రకారం బ్రిటీష్ పౌండ్ విలువను తగ్గించడం ద్వారా ఒక బిలియన్ లాభాన్ని ఆర్జించారు. 1992లో ఇది జరి



గింది. దాంతో, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను కొల్లగొట్టిన వ్యక్తిగా గుర్తింపు పొందాడు. బ్లూమ్‌బర్గ్ ప్రకారం సోరోస్ నికర సంపద విలువ 8.5 బిలియన్ డాలర్లు. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్‌ను స్థాపించిన సోరోస్.. ఆ సంస్థ ద్వారా ప్రజాస్వామ్యం, పారదర్శకత, వాక్ స్వేచ్ఛను ప్రోత్సహించే సమూహాలు, వ్యక్తులకు నిధులు అందజేస్తున్నారు. రాజకీయాల్లో చురుగ్గా ఉండే సోరోస్.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో బరాక్ ఒబామా, హిల్లరీ క్లింటన్, జోబైడెన్‌లకు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు.

# సిఎం బర్త్‌డే వేడుకల్లో అపశ్రుతి

## ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు తప్పిన ప్రమాదం

### టపాసుల నిప్పురవ్వలు పడి పేలిన నైట్రోజన్ గ్యాస్‌బెలూన్లు

### గన్‌మాన్‌సహా టిఆర్‌ఎస్ కార్యకర్తలకు స్వల్పగాయాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది.టపాసుల నిప్పురవ్వలు పడి నైట్రోజన్ గ్యాస్ బెలూన్లు భారీ శబ్దంతో పేలిన ఘటనలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటనలో ఎమ్మెల్యే గన్‌మెన్‌తో సహా పలువురు టిఆర్‌ఎస్ నాయకులు స్వల్పంగా కాలిన గాయాలకు గురయ్యారు. పెను ప్రమాదం తప్పడంతో టిఆర్‌ఎస్ శ్రేణులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం కాచిగూడ డివిజన్, లింగంపల్లి చౌరస్తాలోని డివిజన్ టిఆర్‌ఎస్ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. టిఆర్‌ఎస్ సీనియర్ నేత డాక్టర్ ఓంప్రకాశ్‌యాదవ్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు భీష్మ తెచ్చిన నైట్రోజన్ గ్యాస్‌తో కూడిన బెలూన్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఎగురవేసే సమయంలో భారీ టపాసుల లడీ పేల్చారు. దీంతో టపాసుల నిప్పు రవ్వలు ఎగిరి బెలూన్లపై పడడంతో పెద్ద శబ్దంతో బెలూన్లు పేలిపోయి మంటలు వచ్చాయి. బెలూన్ల పేలుళ్ల దాటికి ఎమ్మెల్యే కాలేరుతో పాటు పలువురు టిఆర్‌ఎస్ కార్యకర్తలు, జిహెచ్‌ఎంసి పారిశుధ్య సిబ్బంది కిందపడిపోయారు. వెంటనే తేరుకున్న సెక్యూరిటీ సిబ్బంది ఎమ్మెల్యేను పైకిలేపారు. ఈ సంఘటనతో వెంటనే తేరుకున్న ఎమ్మెల్యే అందర్ని అప్రమత్తం చేసి ధైర్యం చెప్పారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే షర్టుపై గ్యాస్ బెలూన్ల నల్లటి ద్రవం పడడంతో వెంటనే ఆయన షర్ట్‌ను



గ్యాస్ బెలూన్ల పేలుళ్ల నుండి బయటపడిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

మార్చుకున్నారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే గన్‌మెన్ లక్ష్మీనారాయణ, జిహెచ్‌ఎంసి ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, టిఆర్‌ఎస్ కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జీ డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్‌యాదవ్, మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి, టిఆర్‌ఎస్ నాయకుడు సురేష్, జిహెచ్‌ఎంసి పారిశుధ్య సిబ్బంది శోభారాణితో పాటు పలువురు కార్యకర్తలకు స్వల్పంగా గాయాలకు గురయ్యారు. వీరిలో కొందరికి తల వెంట్రుకలు కూడా కాలిపోయాయి.అనంతరం స్వల్పంగా గాయాలకు గురైన వారిని ఆస్పత్రికి వెళ్లమని సూచించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అనంతరం యదావిధిగా అంబర్‌పేట నియోజకవర్గంలో నిర్వహించిన పలు కెసిఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కాగా ఈ ఘటన కూతవేటు దూరంలో కాచిగూడ పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ అక్కడికి స్థానిక పోలీసులు ఎవరూ రాకపోవడం గమనార్హం.

## వేగం పుంజుకున్న కంది కొనుగోళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో కంది కొనుగోళ్ల వేగం పుంజు కుంటున్నాయి. రాష్ట్రంలోని 100 కొనుగోలు కేంద్రాల ద్వారా మార్క్‌ఫెడ్ కందులను సేకరిస్తోంది. గత ఏడాది కందులకు మద్దతు ధర 6,300 రూపాయలు ఉండగా, ఈ ఏడాది దాన్ని 300 రూపాయలకు పెంచింది. దీంతో ఈ ఏడాది కందులకు కనీస మద్దతు ధర 6,600 రూపాయలుగా ఉంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ రాష్ట్రంలోని మార్క్‌ఫెడ్ ద్వారా మొత్తం దిగుబడిలో 39.55 శాతం సేకరించడానికి గత నెలలోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ లెక్కన ఈ సారి 70 వేల 20 టన్నుల కందులు కనీస మద్దతు ధరతో నాఫెడ్ కొనుగోలు చేస్తోంది. కాగా రాష్ట్రంలో పప్పు ధాన్యాలలో వానాకాలంలో అధికంగా సాగయ్యే కందిని అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో 1 లక్షా 42 వేల ఎకరాలు, సంగారెడ్డి జిల్లాలో 90 వేల 658 ఎకరాలు, నారాయణ పేట్‌లో 77 వేల ఎకరాలు, అదిలాబాద్ జిల్లాలో 57 వేల ఎకరాలు, ములుగు జిల్లాలో 30 వేల ఎకరాల్లో సాగైంది. పంటల కోత పూర్తయితే ఒక్క సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 54 వేల 394 టన్నుల దిగుబడి వరకూ వచ్చే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

## తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాలపై సూచనలకు ఆహ్వానం

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ రచనల్ని ప్రోత్సహించడానికి ప్రతీయేటా సాహితీ పురస్కారాలను ప్రదానం చేస్తున్న విషయం మా పాఠకులకు విదితమే. అందులో భాగం 2021 సంవత్సరానికి ప్రదానం చేసే పురస్కారాల ఎంపికకు పాఠకులు, రచయితల నుండి విశ్వవిద్యాలయం సూచనలను ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. వివిధ ప్రక్రియల్లో 2018 జనవరి నుండి 2020 డిసెంబరు మధ్యకాలంలో తొలిసారిగా ప్రచురణ పొందిన గ్రంథాల్లో పాఠకులు ఉత్తమంగా భావించిన గ్రంథాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, రచయిత మరణించినప్పటికీ వారి రచనలు 2018 నుండి 2020 డిసెంబరు మధ్యకాలంలో ప్రచురణపొంది ఉంటే సూచించవచ్చునని వివరించారు. వచన కవిత, పద్యకవిత, బాలసాహిత్యం, నవల, కథానికల సంపుటి, నాటకం/నాటికల సంపుటి, సాహిత్య విమర్శ, అనువాద సాహిత్యం, వచన రచన, రచయిత్రి ఉత్తమ గ్రంథం అనే 10 ప్రక్రియల్లో అన్ని ప్రక్రియలకు గానీ, కొన్నింటికి గానీ, తమకు నచ్చిన గ్రంథాలను పురస్కారాలకు సూచించవచ్చునన్నారు. సూచనలో ప్రక్రియ పేరు, గ్రంథం పేరు, రచయిత పేరు, చిరునామా, పేజీల సంఖ్య, ప్రచురణ సంవత్సరం, ప్రచురణకర్త పేరు తప్పక పేర్కొనాలని, రచయితలు కూడా తమ గ్రంథాలను స్వయంగా సూచించవచ్చునని తెలిపారు. అనువాద సాహిత్య విభాగానికి తప్ప మిగతా విభాగాలకు అవార్డుల కోసం అనువాదాలు, అనుసరణలు ఆమోదింపబడవన్నారు. వచన రచన అనే ప్రక్రియలో సామాజిక, ఆర్థిక, తాత్త్విక, వైజ్ఞానిక, స్వీయచరిత్ర, దేశ చరిత్ర, సంస్కృతి, కళలకు సంబంధించిన గ్రంథాలూ సూచించవచ్చన్నారు. అన్ని ప్రక్రియల్లోనూ ప్రామాణికమైన మౌళిక గ్రంథాలనే సూచించాలని, కవితా సంపుటులైతే కనీసం 60 పేజీలు, మిగతా ప్రక్రియల్లో గ్రంథాలు 96 పేజీలకు తగ్గరాదని పేర్కొన్నారు. బాలసాహిత్యం, నాటకం ప్రక్రియల్లో పుటల పరిమితి లేదన్నారు. పాఠకులు/రచయితలు తమ దరఖాస్తులను రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ పక్కన, నాంపల్లి, హైదరాబాద్-500004 చిరునామాకు 20-03-2023 తేదీలోగా పంపవలసి ఉంటుందని రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు.



కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన సందర్భంగా బెంగళూరులోని కెనడా రాయబార కార్యాలయ కాన్సుల్ డేనియల్ మోరెన్సీకి మెమెంటో అందజేస్తున్న కొత్వాల్ ఆనంద్. ఫొటోలో ఆ దేశ రాయబార కార్యాలయ అధికారులు క్లాడ్ రోచన్, జస్విందర్‌సింగ్ తదితరులున్నారు

## కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన కెనడా రాయబార కార్యాలయ అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** భారత్‌లోని కెనడా రాయబార కార్యాలయ అధికారు లు శుక్రవారం నాడు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌ను సంద ర్శించారు. ఈ బృందం లో బెంగళూరులోని కెనడా రాయబార కార్యాల కాన్సుల్ జనరల్ డేనియల్ మోరెన్సీ, ఢిల్లీలోని ఆ దేశ రాయబార కార్యాలయ కాన్సుల్ క్లాడ్ రోచన్, సీనియర్ అధికారి జస్విందర్ సింగ్ తది తరులు వున్నారు. ఈ బృందానికి సిటీ కొత్వాల్ ఆనంద్ స్వాగతం పలికి కమాండ్ కంట్రోల్ పనితీరును వివరించారు. కమాండ్ కంట్రోల్ ఎలా నిర్మాణం అయ్యింది, దీనివల్ల కలుగుతున్న ప్రయోజనాలను ఆయన వారికి వివరించారు. ఈ సందర్భంగా కెనడా రాయబార కార్యాలయ కా న్సుల్ జనరల్ డేనియల్ మోరెన్సీకి ఆనంద్ మెమెంటో అందించారు. అంతకు ముందు కెనడా రాయబార కార్యాలయ అధికారులు షీ బృం దాల పనితీరును తెలు సుకునేందుకు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిసిఎస్ డిసిపి స్నేహ మెహ్రా కెనడా రాయబార కా ర్యాలయ అధికారులకు స్వాగతం పలికి భరోసా కేంద్రం పనితీరును వివరించారు. భేటీ అనంతరం కెనడా రాయబార కార్యాలయ అధికారుల బృందం సిటీ పోలీసుల పరితీరును ప్రశంసించింది.

## బిజెపి నాయకులు అదానీ గురించి ఎందుకు మాట్లాడటం లేదు?

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దేశంలోని బిజెపి నాయకులు ఆదానీ గురించి ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రశ్నించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నెహ్రూ చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీర సావర్కరన్‌ను ప్రమోట్ చేస్తున్నారని మండిపడ్డారు వీరసావర్కర్ బ్రిటీష్ వాళ్లకు సహకరించాడని అన్నారు. స్వతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారిలో కాంప్రమైజ్ అయ్యాడని, వీర సావర్కర్ బ్రిటీష్ ఏజెంట్‌గా పనిచేశాడన్నారు. బ్రిటీష్ వాళ్లతో పోరాడిన వారు దేశ భక్తులా? లేదంటే బ్రిటీష్ వాళ్లకు లొంగి పనిచేసిన వీర సావర్కర్ దేశ భక్తుడా అంటూ ప్రశ్నించారు. వీర సావర్కర్ భారతరత్న ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. దేశంలో చరిత్రను మార్చే ప్రయత్నం చేస్తున్న బిజెపి కుట్రలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. బిజెపిలో ఎవరూ స్వాతంత్ర్య సమరయోధులు లేరన్నారు. టిప్పుసుల్తాన్ వారసులను దేశం నుంచి వెళ్లగొట్టాలని కర్నాటక బిజెపి అధ్యక్షులు అనడం దుర్మార్గం అన్నారు. రాముడిని పూజించే వాళ్లే దేశంలో ఉండాలని చెప్పడం కూడా సరికాదన్నారు. టిప్పుసుల్తాన్ గురించి మాట్లాడిన సిద్ధరామయ్యను ఖాయం చేయాలని కర్నాటక మంత్రి చెప్పడం ఏమిటన్నారు. దేశంలో ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి, రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బిజెపి చేస్తుందన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశలో రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతం: ఎపి గవర్నర్

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశ లో రెడ్‌క్రాస్ సొసైటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం మరింతగా ఉం దని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.వైద్య ఆరోగ్య సేవలకు రెడ్ క్రాస్ సొసైటీ చిరునామా కావాల్సి ఉందన్నారు.ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ శాఖ ఆధ్వర్యంలో కెనడియన్ రెడ్‌క్రాస్ సహకారంతో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడేలా రూపొందించిన ప్రత్యేకవాహనాన్ని విజయవాడ రాజ్‌భవన్ వేదికగా గవర్నర్ ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతృత్వాన్ని సద్వినియోగం అవు తుందన్న నమ్మకం కలిగించగలిగితే సమాజంలో వ్యధ్యానులకు కొదవలేదన్నారు. రెడ్‌క్రాస్ ఆ దిశలో అనుసంధాన కర్తగా వ్యవహరించాలన్నారు. జిల్లా కలెక్టరు ఢిల్లీరావు మాట్లాడుతూ నిత్య ఈవాహనం ద్వారా 10 యూనిట్లు రక్తాన్ని సమీకరిం చడం జరుగుతుందన్నారు. రక్తదానం, వ్యాక్సినేషన్, అత్యవసర వైద్యసేవలు సందర్భంలో ఈ వాహనం ఉపయోగ పడుతుందన్నారు.గవర్నర్ ముఖ్యకార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్. రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉపకార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు.

## 2,416 గ్రామాల్లో కంటివెలుగు పరీక్షలు పూర్తి

### 43.83 లక్షల మందికి కంటి పరీక్షలు పూర్తి

### 1500 క్యాంపులతో కొనసాగింపు

### 8.42 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 2416 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 976 గ్రామాల్లో చివరి దశలోకొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 43,83,282 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 20,57,824 మంది పురుషులు ఉండగా.. మహిళలు 23,21,954 మంది ఉన్నారు. వీరితోపాటు 538 మంది ట్రాన్స్ జెండర్స్ కంటీ పరీక్ష లను చేయించు కున్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 8,42,855 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 5,80,031 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 29,60,284 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

## సుప్రీంకోర్టుపై ఆర్‌ఎస్‌ఎస్ వ్యాఖ్యలు వాంఛనీయం కాదు

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** సుప్రింకోర్టుపై ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక చేసిన వ్యాఖ్యలు వాంఛనీయం కాదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ మూలస్తంభా లలో న్యాయవ్యవస్థ అత్యంత కీలక అన్నారు. సుప్రింకోర్టు అనేది ప్రజలకు ఒక పెద్ద దిక్కు అన్నారు. కేవలం బిబిసి విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ ఇవ్వమన్నందుకు ఆర్‌ఎస్‌ఎస్ తన పత్రికలో సుప్రింకోర్టును తప్పుపడుతూ దేశ వ్యతిరేక శక్తుల పనిముట్టుగా ఉందని వ్యాఖ్యలు చేసయడం సరికాదని, తక్షణమే వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు, వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

# పొత్తులపై బిఆర్‌ఎస్‌తో మాట్లాడలేదు

- సిపిఎంతో కలిసి పనిచేయాలని నిర్ణయించాం
- రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి రావాలో నిర్ణయించేది కమ్యూనిస్టులే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్రంలో పొత్తులపై ఇప్పటి వరకు భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)తో ఇప్పటి వరకు మాట్లాడలేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తులపై కొన్ని పత్రికల్లో తప్పుడు వార్తలు వస్తున్నాయని తెలిపారు. తాము ఇప్పటి వరకు కేవలం సీపీఎంతో మాత్రమే మాట్లాడామని.. వారితో కలిసి పని చేయా లని నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఎవరు అధికా రంలో రావాలో నిర్ణయించేది కమ్యూనిస్టులేనని చెప్పారు. ఇందుకు సంబం ధించిన విషయాలను ఆయన పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ తదితరులతో కలిసి శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యా లయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.



రబీలో రైతులకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయడం లేదని.. దీంతో రైతులు వేసిన పంటలకు నీరు అందడం లేదన్నారు. కాబట్టి ప్రభుత్వ రబీ పంటకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ ఛార్జీలను పెంచొద్దని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై ఎవరితోనూ చర్చించకుండా ఏకపక్షంగా పెం చారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది రాకుండా, భారం పడకుండా విద్యుత్ ఛార్జీలను పెంచకుండా చర్యలను తీసుకోవాలన్నారు. ఆర్టీసీల్లో యూనియన్లకు గుర్తిం పు ఎన్నికలు లేవని.. గుర్తింపు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూనియన్ ఏర్పాటు అనేది కార్మికుల ప్రాథమిక హక్కు అని.. దానిని వారికి కల్పించాలని అన్నారు. పోలీసు నియామకాల్లోని లోపాలను సరిచేయాలని.. ఎక్కడ లేని నిబంధనలను తొలగించి అందరికీ ఉపయోగకరంగా ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పొత్తులకు సంబంధించి బీఆర్ఎస్‌తో ఇప్పటి వరకు ఎలాంటి చర్చలు జరపలేదని సాంబశివరావు స్పష్టం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు మద్ధతు ఇచ్చా మన్నారు. బీజేపీని ఓడించేందుకు మాత్రమే మద్ధతు ప్రకటించా మన్నారు. బీఆర్ఎస్‌కు మును గోడులో మద్దతిచ్చినప్పటికీ అనేక ప్రజా సమస్యలపై పోరా టం చేస్తున్నామన్నారు. పొత్తు లు.. పోరాటం.. రెండూ వేర్వే రని తెలిపారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతు న్నారని కూనంనేని మండి పడ్డారు. రోజుకొకపార్టీ మారే వారు.. అనామకులు మా గురించి మాట్లాడితే పట్టించుకో బోమని స్పష్టం చేశారు. ఎవరికిష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతుంటే తమ మనోభావాలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. తామేదో రెండు సీట్లు.. మూడు సీట్లో అడిగినట్టు పత్రికల్లో రాస్తున్నారని అది కరెక్ట్ కాదన్నారు. త్వరలోనే పొత్తులపై స్పష్టంగా చెబుతామన్నారు. ఇప్పటి వరకు పొత్తులపై చర్చలే జరగలేదన్నారు.


IDBI BANK | ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
CIN No: L65190MH2004GOI148838
రిజిష్టర్డు ఆఫీస్ : ఐడిబిఐ టవర్, డబ్ల్యూటిసి కాంప్లెక్స్, కుఫే పరేడ్, ముంబాయి - 400005

టెండరు నోటీసు

NIT No.02 / అడ్మిన్ & ఐఎండి / ఇన్-హౌస్ క్యాటరింగ్ మరియు హాస్టల్ హౌస్ కీపింగ్ సేవలు / 2022 - 23

IDBI ట్రైనింగ్ కాలేజ్, గచ్చిబౌలి, హైదరాబాద్ వద్ద ఇన్-హౌస్ క్యాటరింగ్ మరియు హాస్టల్ హౌస్ కీపింగ్ సేవల కోసం టెండర్

IDBI ట్రైనింగ్ కాలేజ్ (IDBITC), IDBI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అపెక్స్ ట్రైనింగ్ సెంటర్, IDBITC, హైదరాబాద్‌లో ఇన్-హౌస్ క్యాటరింగ్ మరియు హాస్టల్ హౌస్ కీపింగ్ సేవల కోసం సీల్డ్ టెండర్‌లను ఆహ్వానిస్తుంది. టెండర్‌ను సమర్పించడానికి చివరి తేదీ మార్చి 14, 2023-15:00 గంటల వరకు (మధ్యాహ్నం 03:00 వరకు) వివరాల కోసం, దయచేసి బ్యాంక్ వెబ్‌సైట్ www.idbibank.in ని సందర్శించండి

గమనిక: పైన పేర్కొన్న టెండర్‌కు సంబంధించి ఏదైనా తదుపరి అనుబంధం / కొరిజెండా / తేదీల పొడిగింపు / స్పష్టీకరణలు / బిడ్డర్ల ప్రశ్నలకు సమాధానాలు బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పోస్ట్ చేయబడతాయి మరియు ప్రెస్‌లో ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయబడదు.

తేదీ : 18, ఫిబ్రవరి 2023 | సం/- జనరల్ మేనేజర్, అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, IDBITC, హైదరాబాద్

POONAWALLA FINCORP | పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్
(గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : 201 మరియు 202, 2వ అంతస్తు, AP 81, కోరేగావ్ పార్క్, అనెక్స్, ముండ్వా, పూణె 411036. మహారాష్ట్ర

డిమాండ్ ప్రకటన
సర్ఫేసి చట్టం, 2002, విభాగం 13(2) ప్రకారం

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు గృహ రుణాలను/స్థిరాస్తులపై రుణ సౌకర్యాన్ని, మీ యొక్క స్థిరాస్తులను తనఖాపెట్టడం ద్వారా మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్" "MFL" ప్రస్తుతం పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్‌గా "PFL" నామకరణం చేయబడిన సంస్థ నుండి రుణాన్ని పొందియున్నారు. మీరు ఇట్టి రుణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు కావున, మీ యొక్క రుణాలు నిరర్థక ఆస్తులుగా పరిగణింపబడుచున్నవి. ఇట్టి బకాయిల వసూలు కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క విభాగం 13(2) ప్రకారం చిట్టచివరిసారిగా తెలుపబడిన చిరునామాపై డిమాండ్ నోటీసులు పంపబడినవి మరియు అట్టివి బట్వాడా చేయబడకుండా వాపసు వచ్చినవి. కావున చట్టపు రూల్ 3(1) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002 యొక్క విభాగం 13(2) ప్రకారం వివరములు ఇట్టి ప్రచురణ ద్వారా ప్రత్యామ్నాయ మార్గంగా మీకు తెలియజేయబడుచున్నది.
రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు బకాయిపడిన మొత్తం, విభాగం 13(2) క్రింద పంపబడిన డిమాండ్ నోటీసులు మరియు క్లెయిమ్ చేయబడిన మొత్తం మొ॥నవి. దిగువ ఇవ్వబడినవి.

| రుణగ్రహీత పేరు, సహ-రుణగ్రహీత , హామీదారు మరియు రుణ మొత్తం | తనఖా పెట్టబడిన ఆస్తుల వివరములు | డిమాండ్ ప్రకటన తేదీ | బకాయి మొత్తం రూ.లు |
|---|---|---|---|
| కుటుంబక కళావతి వీరయ్య కుటుంబక కుటుంబక ప్రవీణ్ కుమార్, కుటుంబక స్వప్న, కుటుంబక యజ్ఞశ్రీ, కుటుంబక సాయి సోహిత్ రుణ మొత్తం: రూ.67,00,000.00. (రూపాయలు అరవై ఏడు లక్షలు మాత్రమే) రుణ నెం. HL/0159/H/13/000027. | ఆస్తి యొక్క భాగము-ఖమ్మం పట్టణం మరియు జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ధంసాలపురం గ్రామ పంచాయతీ, ధంసాలపురం సర్వే నెం.53 & 54 లో ప్లాట్ నెం.6లో గల 221.00 చ.గజముల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 17, పడమర: 10 ఫీట్ల వెడల్పు గల PWD రోడ్డు. ఉత్తరం: ప్లాట్ నం. 6 మరియు దక్షిణం: ప్లాట్ నెం.7 మరియు ఖమ్మం పట్టణం మరియు జిల్లా ఖమ్మం అర్బన్ మండలం, ధంసాలపురం గ్రామ పంచాయతీ, ప్లాట్ నెం.6, ధంసాలపురం సర్వే నెం. 53 & 54 లో 221.00 చ.గజముల విస్తీర్ణం గలది. దీని సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.17, పడమర: కాలువ, ఉత్తరం: ప్లాట్ నెం.5, దక్షిణం: ప్లాట్ నెం.6 భాగం. | 25.11.2022 | రూ.1,11,06,873.00. (రూపాయలు ఒక కోటి పదకొండు లక్షల ఆరువేల ఎనిమిది వందల డెబ్బది మూడు మాత్రమే) దీనికి 15.80% p.a తో వాపసు తేదీ వరకు తదుపరి వడ్డీ. |

రుణగ్రహీత(లు)/మరియు సహ-రుణగ్రహీత(లు)/హామీదారులు ఇందుమూలముగా పైన తెలిపిన మొత్తాన్ని తదుపరి వడ్డీతో సహా ఈ యొక్క నోటీసు తేదీ నుండి 60 రోజులలోపుగా పూర్తిగా చెల్లించగలరని తెలుపబడుచున్నది. లేని పక్షంలో దిగువ సంతకందారు తెలుపబడిన చట్టం క్రింద తెలుపబడిన ఆస్తులపై చర్యలను చేపట్టాల్సి ఉంటుంది. తెలిపిన చట్టం యొక్క విభాగము 13(13) ప్రకారం గమనించాల్సింది ఏమనగా, మా యొక్క అంగీకారం లేనిదే మీరు తనఖా పెట్టబడిన ఆస్తులను బదిలీ చేయడం, విక్రయించడం, లీజు కివ్వడం లేదా ఇతరత్రా లావాదేవీలు నెరపడం నుండి నియంత్రించబడుచున్నారు.

ప్రదేశం : ఖమ్మం (తెలంగాణ)
తేదీ : 18.02.2023

పూనాలావా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తరఫున
(గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్)
అధీకృత అధికారి.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి!

'యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే జాతి అభివృద్ధికి బాటలంటూ' ఉపన్యాసాలిస్తూ లక్షలాది కోట్లరూపాయలు దేశవ్యాప్తంగా యువజనసంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా వెచ్చించినా, ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి యువజన సంక్షేమం కోసం పురోభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లే చెబుతున్నారు. పథకాల మీద పథకాలు పెడుతున్నారు. ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో, పట్టణాల్లో ఉన్న యువజనుల పరిస్థితిఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. ముఖ్యంగాకొవిడ్ మహమ్మారి బీభత్సం సృష్టించిన తర్వాత పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయి. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక కోట్లాది మంది యువకులు పడుతున్నఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది, ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపనఉంది. అయినా ఏ ఆధారంలేక నిరుత్సాహంగా అర్ధాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము ఇక్కడ చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంతప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో మనదేశమే అగ్రస్థానంలో ఉంది. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. యువజనుల అభ్యున్నతికోసం ఇటు రాష్ట్రప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాల ద్వారా, సంస్థల ద్వారా లెక్కకు మించిన నిధులు వెచ్చిస్తున్నారు. తమ ప్రభుత్వాలు యువజనుల సంక్షేమంకోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నది, రంగురంగుల పుస్తకాలతో ఆకర్షణీయంగా ముద్రించి పంపిణీ చేస్తున్నారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యతయువజనుల భుజస్కంధాలపై ఉన్నదని, సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్పులకు, జాతివికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులనే వాస్తవాన్ని పెద్దలు విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఇంత పెద్దఎత్తున పథకాలు ప్రకటించి ఇన్ని కోట్లు ఖర్చుపెడుతూ యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువకుల్లో ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానాలు రాకతప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటునగరాల్లోని యువత కుల, మత, వర్గ, బేధాలు అన్నదిలేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోకాక వాస్తవాల్లోకి వెళ్లితే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. మనదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా కూడా యువత నిరాశానిస్పృహల్లోనే మునిగితేలుతున్నది. ప్రపంచ జనాభా గత యేడాది నవంబరు 15నాటికి ఎనిమిదివందల కోట్లకు చేరుకున్నది. అందులో 120 కోట్లు15-24యేళ్ల వయోవర్గానికి చెందినవారే. 2020-22 యువజనాభా అత్యధికంగా ఉన్నదేశాల్లో 66శాతంతో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో చైనా, ఇండోనేషియా, అమెరికా, పాకిస్థాన్, తదితర దేశాలు నిలుస్తున్నాయి. భారత్ జనాభాలో 80 కోట్ల మందికిపైగా 35యేళ్లలోపు వారే. భారత్ త్వరలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా రికార్డు కెక్కబోతున్నది. అంతేకాదు 2030 నాటికి ప్రపంచంలో అత్యధిక యువ జనాభాకలిగిన దేశంగా భారత్ నిలువబోతున్నది. ప్రపంచ యువజన నివేదిక (డబ్ల్యువైఆర్) విశ్వవ్యాప్తంగా యువజనాభా అభ్యుదయానికి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించికొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసింది. ప్రపంచంలోని వంద దేశాల్లో 2022లో నిరుద్యోగిత రేటు 7.11శాతం, దక్షిణాఫ్రికాలో అత్యధికంగా 34.63 శాతం నిరుద్యోగిత నమోదు అయింది. ప్రపంచంలోనే అతి తక్కువగా థాయిలాండ్‌లో కేవలం ఒకశాతమేనిరుద్యోగిత ఉంది. ఉపాధి, ఉద్యోగ భద్రత లేకపోవడం, సాంకేతికపర మైన అంతరాలు, నైపుణ్యలేమి, మహిళా, పురుష అసమానతలు వంటి ఎన్నో సమస్యలు యువజనాన్ని అడుగడుగున పట్టిపీడిస్తున్నది. భారత్‌లో నిరాశానిస్పృహలకులోనైన యువజనులు ఆత్మహత్యలకు కూడా వెనుకా డడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసంపెంచాలి. స్వశక్తితో రాణించేలా ప్రోత్సహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాల్లో త్రికరణశుద్ధిగా వ్యవహరిస్తే ఆశించిన లక్ష్యం కొంతమేరకైనా సాధించే అవకాశాలుంటాయి.

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టిమనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకేఒక సూత్రం ఉంది. ప్రపంచంలో పనికిమాలిన వాళ్లంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి.



జోనథన్ స్విఫ్ట్

## ప్రజావాక్కు



### రాష్ట్ర గవర్నర్ కట్టడి చేయాలి!

ప్రభుత్వ పాలనలో, విధానాలలో రాజకీయ సలహాదారు సజ్జల గారు నేరుగా జోక్యం చేసుకోవడమే కాకుండా ముఖ్యమంత్రి, మంత్రుల ప్రకటనలకు భిన్నంగా పత్రికా సమావేశాలు పెట్టి మరీ ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో అసలు రాజ్యాంగబద్ధ పాలనసాగడం లేదని స్పష్టమవుతుంది. న్యాయస్థానం తీర్పులుకూడా బేఖాతరుచేస్తున్నారు. పాలకుల్లో జవాబుదారీతనం లేకుండాపోయింది. ఈ నేపథ్యంలో గవర్నర్ తగు దిద్దుబాటుచర్యలు తీసుకోవాలి. లేకుంటే వ్యవస్థల ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది. పరిధిదాటిమాట్లాడుతున్న సలహాదారు సజ్జల రాజ్యాంగేతర శక్తిగా మారారు. గవర్నర్ తక్షణం వారిని ప్రభుత్వ సలహాదారు పదవి నుంచి తొలగించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎందుకీ సమావేశాలు!

దేశంలో జరుగుతున్న స్కాంలు, పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇంకా మరికొన్ని సమస్యల గురించి ప్రతిపక్షాల వారు ప్రశ్నిస్తుంటే వారికి సమాధానం చెప్పలేక అనవసర విషయాలు, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడనివి ఏనాడో గతంలో పాలకులు వారు చేసిన తప్పిదాలను సభ ముందుకు తెస్తూ లోక్‌సభ సమావేశాలను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు లోక్‌సభ ఎందుకో, అది ఎవరి కోసం పనిచేస్తుందో అందులో కూర్చునే ఎమ్మెల్యేలతోపాటు ప్రధానమంత్రికి కూడాతెలియనట్టుగా జరుగుతున్నాయి లోక్‌సభ సమావేశాలు.

-మిథునం, హైదరాబాద్

### ఎవరిని మభ్యపెడుతున్నారు?

రాజధాని కాకపోతే విశాఖను రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అంటున్నారు. మరి మూడు రాజధానులతీర్మానాన్నిఎందుకు ఉపసంహరించుకున్నారు? అందుకు మంత్రిగా ధర్మాన కూడా బాధ్యులే కదా? అభివృద్ధి చేసిన హైదరాబాద్ వదులుకున్నాం అన్ని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అది మీనిర్వాకం కాదా? సుదీర్ఘ కాలం మంత్రిగా ఉండి మీరు శ్రీకాకుళం జిల్లాకు ఒక పరిశ్రమనైనా ఎందుకు తీసుకు రాలేకపోతున్నారు? విశాఖ రాజధానిఅయితే నరసన్నపేటకుఒరిగేదేముంది? కర్నూలు న్యాయరాజధాని అనికర్నూలు ప్రజలను రెచ్చగొట్టి అభాసుపాలయ్యారు! ఇలాంటి దివాలాకోరు ఆలోచనలతో ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే భంగపాటు తప్పదు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### రాళ్ల సీమగా మారుతున్న రాయలసీమ

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధిలేక గ్రామాలకుగ్రామాలు వలసపోతున్నాయని గతఇరవై సంవత్సరాలుగా కథనాలువస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతిబీరకాయ చందంగా మారింది. గత వర్షాకాలంలో కృష్ణానదివరద నీటితోపాటు పెన్నావరద నీరు కూడా సముద్రంపాలు అవుతోందన్న సత్యం కలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటి కాలంలో వర్షపు నీటిని వృథా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడమే అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించడమే విషాదం. వేలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడు దశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు. సకాలంలో చర్యలు తీసుకొని ఉంటే రెండేళ్లకొక సారైనా క్షామపీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### అమెరికాలో కాల్పులు సరికావు

ఇటీవలకాలంలో అమెరికా దేశంలో గన్ కల్చర్ ఎక్కువైపోయింది. విచ్చలవిడిగా కాల్పులు జరిపి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వారిలో భారతీయులు కూడా ఉంటున్నారు. ఎంతో మంది భారతీయులు ఎన్ఆర్ఐలుగా అమెరికాలో స్థిరపడ్డారు. ఉద్యోగరీత్యా, వ్యాపార రీత్యా మన దేశీయులు అమెరికా వెళ్లి వస్తుంటారు. వారికి అమెరికా రక్షణ కల్పించాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకొనే అమెరికా తమ దేశంలో శాంతిభద్రతల మాటేమిటి. ఇకనైనా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలనలో లొసుగులు సవరించుకొని వారి దేశ ప్రజలకే కాక మన భారతీయులకు రక్షణ కల్పించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### గెజిటెడ్ సంతకాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక కోసం దరఖాస్తులు చేసుకునే ప్రజలు గెజిటెడ్ అధికారుల సంతకాల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిపోతున్నారు. గెజిటెడ్ నిబంధనలను సవరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంస్కరణలతో సంక్షోభమా! సంక్షేమమా?

**ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు? తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది. పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు.**

దామెర్ల సాయిబాబ

'కొండుగు గుణం పెళ్లి తర్వాత, భర్త గుణం భార్య అనారోగ్యం తర్వాత, భార్య గుణం భర్త పేదరికంలో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే నాయకుల గుణం అధికారంలో ఉన్నప్పుడు తెలుస్తుందంటారు. సమాజమైనా, వ్యవస్థయినా, దేశమైనా ప్రజారంజకంగా పురోగమించాలంటే సమర్థమైన నాయకత్వం అవసరమనేది నిర్వివాదం. ఎన్ని వనరులున్నా, మరెంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా వాటిని ప్రజావసరాలకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దేసామర్థ్యం ఉన్న నాయకత్వం లభిస్తేనే అభ్యున్నతికి బాటలుపడతాయి. బిజెపినేత, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీపై దేశవ్యాప్తంగా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అందుకే ఆయనకు, ఆయన పార్టీకి వరుసగా రెండుసార్లు పట్టంకట్టారు. ఇక భారత్‌లో తిరుగులేని నాయకుడిగా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకుంటారని అందరూ ఊహించారు. కానీ ఎందుకోఏమో రానురాను పరిస్థితులు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఆయన ప్రభుత్వ నిర్ణయాలు ఒక్కొక్కటి వికటిస్తున్నాయి. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు, మరొకపక్క జిఎస్టీ, పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అసలు ఆ పెద్దనోట్ల రద్దు ఎవరికి ఏమేరకు మేలు చేశాయేమోకానీ సన్న, మధ్యతరగతి ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఆ ప్రభావంతో సామాన్యులు పడిన ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయని చెప్పొచ్చు. బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం తగ్గిపోయిందనే చెప్పొచ్చు. బ్యాంకుల్లో దాచుకుంటే అవసరానికి అందుతాయనే నమ్మకం సన్నగిల్లిపోతున్నది. అందుకే బ్యాంకుల్లో నుంచి డ్రా అవుతున్న డబ్బు తిరిగి బ్యాంకులకు చేరుకోవడం లేదు. పాలకులు ఏ కార్యక్రమం, పథకాలు, సంస్కరణలు చేపట్టినా అవి ఏమేరకు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడతాయి? అమలులో ఉన్న సాధకబాధకాలు ముందుగా అధ్యయనం చేసి అడుగు ముందుకు వేయాలి. కానీ అలాకాకుండా ఎసి రూమ్‌ల్లో కూర్చుని కొందరి ఆలోచనలకు అనుగుణంగా ముందు, వెనుక పరిస్థితులు క్షేత్రస్థాయిలోని వాస్తవాలు అంచనావేయకుండా చేపడితే ఫలితాలు దారుణంగా ఉంటాయి. వ్యవసాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఐదేళ్లు దాటిపోయాయి. రెట్టింపు ఆదాయం సంగతి దేవుడెరుగు. నష్టాలు రెట్టింపు అయ్యాయి. వ్యవసాయానికి సంబంధించి ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఒకటేమిటి కూలీల రేట్లతోసహా అన్ని పెరిగిపోయాయి. అందుకు అనుగుణంగా ఉత్పత్తులకు ధరలు పెరగలేదు. పెట్రోల్, డీజిల్ ప్రభావం ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా మోడీ ప్రభుత్వంపై చూపక తప్పదు. ఇదేదో ఎసివాహనాల్లో తిరిగేవారికి సంబంధించింది అనుకుంటే పొరపాటే. అసలు వాస్తవంగా ఈ ధరలు ఎంత పెరిగినా, డబ్బును ఎలా ఖర్చు పెట్టాలనే ఆలోచించే నల్లధనస్వాములకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. బీదాబిక్కి, మధ్యతరగతి ప్రజలే ఇబ్బందిపడుతున్నారనేది పాలకులకు తెలియందికాదు. ధరల పెంపుతో నిత్యావసర వస్తువులు అదుపు లేకుండా పెరిగిపోయాయి. మరొకపక్క ప్రజారవాణా సంస్థల పరిస్థితి అయోమయంగా తయారవుతున్నది. ఇప్పటికే వందలాది కోట్ల రూపాయలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ, తెలంగాణ రోడ్డురవాణాసంస్థల పరిస్థితి దారుణంగా తయారైంది. ఆ లోటును పూడ్చుకునేందుకు కొంతమేరకు చార్జీలు పెంచారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా మళ్లీ ఇప్పట్లో పెంచేందుకు ఏ ప్రభుత్వాలు ధైర్యం చేయలేవు. దీంతో నష్టాలు మరింత పెంచుకోవడం తప్ప మరోమార్గం కన్పించడం లేదు. నష్టాలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ప్రైవేట్ రవాణావ్యవస్థపై కూడా తీవ్రంగాపడింది. ప్రైవేట్ సంస్థలు రేట్లను ఇష్టానుసారంగా పెంచుకున్నారు. డిమాండ్‌ను బట్టి ప్రయాణికులరద్దీని బట్టి ఒకటికి రెండురెట్లు పెంచుతున్నారు. ఇప్పటికే బెంగళూరు, షిర్డి, ముంబాయి తదితర దూరప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ బస్సు చార్జీలు విపరీతంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. వ్యవసాయరంగంపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. ఒకపక్క యాంత్రీకరణకు ప్రోత్సాహం ఇస్తూ మరొకపక్క రేట్లు


## ఒక్క మాట

పెంచడం ఈ ప్రభావం రైతులపైపడుతున్నది. గతంలో ట్రాక్టర్‌తో దుక్కిదున్నేందుకు గంటకు ఆరేడువందల రూపాయలు తీసుకుంటుండగా ఇప్పుడది ఒక్కసారిగా వెయ్యి, పన్నెండువందలకు పెరిగింది. అయినా గిట్టుబాటు కావడంలేదని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు. అంత చెల్లించి సాగు చేస్తే పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. చాలా ప్రాంతాల్లో అటు రైతులు, ట్రాక్టర్ల ఓనర్ల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. ఇక కూరగాయల రైతులపరిస్థితి ఇందుకు విరుద్ధంగాలేదు. ముఖ్యంగా రవాణా విషయంలో ఖర్చులు పెరిగిపోయాయి. రవాణా ఖర్చులు కూడావెళ్లడంలేదని ప్రస్తుతం టమోటా రైతులు వాపోతున్నారు. మొన్నటివరకు కిలో అరవై, డెబ్బై రూపాయలు ఉన్న టామోటాలు నేడు ఇరవై రూపాయలకు పడిపోయాయి. మరొకపక్క నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరగడంతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపు ఇలా అన్ని రంగాలపై ప్రభావం చూపుతూ బీదాబిక్కి జీవితాలనే కాదు సామాన్యులను సైతం మరింత దుర్భరానికి గురి చేస్తున్నాయి. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోపెట్టే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. డీజిల్, పెట్రోల్‌ధరల పెంపునకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడిసరుకు (క్రూడాయిల్) ధరలే కారణమని చెప్తున్నా అంతర్జాతీయంగా తగ్గుతున్నా ఇక్కడ తగ్గకపోవడం ఏమిటనేది సామాన్యులకు అర్థంకాని విషయం. పాలకులు చేపడుతున్న పథకాలు ఆచరణలో లక్ష్యానికి అంత చేరువకాలేక పోతున్నాయి. కొవిడ్ వల్ల కష్టాలపాలైన పేదలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం 2020 ఏప్రిల్‌లో 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. జాతీయ ఆహార భద్రతాచట్టం కింద లబ్ధిదారులకు ప్రతినెలా సబ్సిడీధరపై అందించే ఆహారధాన్యాలకు అదనంగా ఐదుకిలోల ఉచిత బియ్యం కానీ గోధుమలు కానీ అందిస్తున్నారు. మొత్తం ఎనభై కోట్ల మంది లబ్ధిదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహారభద్రత పథకంగా ప్రశంసలు పొందింది. గడువును పొడిగించుకుంటూ వస్తున్నారు. ఈ పథకం అర్ధాకలితో అల్లాడుతున్నవారికి ఎంతోఉపయోగపడాలి. కానీ ఈ పథకంకింద సరఫరా అవుతున్న బియ్యం వాడుకునేందుకు అధికశాతం ప్రజలు అంతగా ఇష్టపడడం లేదు. దాంతో చాలాచోట్ల ఎంతోకొంతకు తెగనమ్ముకుంటున్నారు. దళారులు కిలో ఐదారు రూపాయలకుకొని తిరిగి ప్రభుత్వానికే ఏదో ఒక రూపంలో అంటగడుతున్నారు. పాలకపెద్దలు ఏ ఏజెన్సీతోనైనా దర్యాప్తు చేయిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. ఇక పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర కూడా సామాన్యులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. 1980లో గ్యాస్ ధర రూ.56 ఉంటే, 1986 నాటికి ఆరేళ్లలో ఆరురూపాయలు మాత్రమే పెరిగింది. కానీ ఆ తర్వాత పెంపునకు అదుపులేకుండా పోయింది. ప్రస్తుతం రూ.1150లకు చేరుకుంది. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పరిస్థితి లేదు. గ్రామీణప్రాంతాల్లో సామాన్యులు అందుకోలేనంతగా పెంచేశారు. రాష్ట్రాలకు వస్తున్న కిరోసిన్‌లో అధికశాతం నల్లబజారులకే తరలిపోతున్నది. మరొకపక్క గ్రామాల్లో సైతం కట్టెల పొయ్యిని మరిచిపోతున్నారు. రానురాను కట్టెలు దొరకడం కష్టమైపోతున్నది. మరొకపక్క కిరోసిన్, గ్యాస్ అందుబాటులో లేక మహిళలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. వాస్తవంగా చూస్తే చాలావరకు బియ్యంతోసహా అన్ని పంటలు సమృద్ధిగానే పండుతున్నాయి. దిగుబడులు ఆశించిన మేరకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరలు కనీసం తగ్గకపోయినా పెరగకూడదు. ఇప్పటికే బియ్యం కిలో యాభైరూపాయలకు చేరుకొన్నది. మరింత పెరిగే అవకాశాలున్నాయి. వ్యాపారులు కూడా రకరకాల ఇబ్బందులుపడుతున్నారు. ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు? తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది. పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు. ●

# చట్టసభల్లో పెరుగుతున్న నేరచరితులు

సి.హెచ్.ప్రతాప్

దేశ రాజకీయాలలో నేర చరితులది ముఖ్యస్థానంగా మారిపోతుండడం మన ప్రజాస్వామ్యస్ఫూర్తికే విఘాతం. ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం తాజా అధ్యయన నివేదిక ప్రకారం ప్రస్తుత లోక్‌సభలో 46 శాతం మందిపై క్రిమినల్ కేసులుంటే, కేంద్రమంత్రుల్లో 42శాతం మంది నేరగాళ్లు ఉన్నారు. వీరిపై దేశంలో ఏదో ఒక కోర్టులో కేసులు నమోదు కాబడి ఉన్నాయి. హత్య, హత్యాయత్నం, లైంగికదాడులు, అపహరణలు, బలవంతపు వసూళ్లు, దోపిడీ, మహిళలపై బలత్కారం, తదితర తీవ్ర కేసులు ఉన్నవారు సింహభాగం ఉండడం గమనార్హం. నేర రాజకీయాల కబంధహస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడుతోందన్నది వాస్తవం. ఇలాంటి నేపథ్యంలో నేరస్తులు చట్టసభలలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడంలో చేతులెత్తేసిన ఈసి చివరికి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. దీనిపై 2018 సెప్టెంబర్‌లోనే బలమైన చట్టం చేయాలని పార్లమెంటును న్యాయస్థానం ఆదేశించింది. అయినా కేంద్రం ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూనే ఉంది. నేరాలు రుజువుకాకుండా ఒక వ్యక్తిని చట్టసభలలోకి రానీయకుండా తాము ఆపలేమని దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో తిరిగి నిర్ణయాధికారం పార్లమెంటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ఒకరికొకరు కూడబలుక్కున్నట్టు, ఒకరితో ఒకరు కుమ్మక్కు అయినట్టు పార్టీలన్నీ కలిసి నేరచరితులను ఎన్నికల బరిలో దింపేందుకే ప్రయత్నిస్తున్నాయి. నేరచరితుల్ని రాజకీయాల నుంచి దూరం చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా వినిపిస్తోంది. గతంలో రెండేళ్ల శిక్ష పడినవారు ఆరేళ్లపాటు



ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తీసుకువచ్చారు. అయితే భారతీయ న్యాయవ్యవస్థలో కేసుల విచారణలు చాలా నెమ్మదిగా సాగుతున్నాయి. చట్టాల్లో లొసుగులను ఆధారంగా చేసుకుని నేతలు, కేసులు విచారణకు రాకుండా చేసుకుంటున్నారు. ఈ కేసులు ఎప్పటికీ తేలకపోతూండటంతో చట్టసభలలో నేర చరితులను ప్రవేశించనియ్యకుండా సర్వోన్నత న్యాయస్థానమే కల్పించుకోవాలని అశేష ప్రజానీకం భావిస్తోంది. అటువంటి నేర చరిత్ర ఉన్న నేతలను ఎన్నికలలో చిత్తుగా ఓడించేందుకుప్రజలు సైతం ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. రాజకీయ సంబంధమైన అనేక చీకటిఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న తరుణంలో జనం నేరరాజకీయాలను నియంత్రించలేమా? నిజాయితీతో కూడిన రాజకీయాలను చూడలేమా? అన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థలో మార్పు రావాలంటే రాజకీయాల నుంచి నేర చరితులను దూరం పెట్టాలి. దోషులుగా తేలిన వారిని రాజకీయాలనుంచి శాశ్వతంగా వెలివేయాలి. చట్టాలను కఠినతరం చేసి సత్వర న్యాయాన్ని అందించినప్పుడే రాజకీయాల్లో మార్పు చూడగలం అని విస్పష్టం. ఆర్థిక లైంగిక అరాచకాలకు పాల్పడినప్పుడు అలాంటి వారిని శాశ్వతంగా రాజకీయాల నుంచి వెలివేసే చట్టం తీసుకురావలసి ఉంది. రాజకీయాల్లో ఉండి నేరాలు మోపబడినప్పుడు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా న్యాయవ్యవస్థను సమీక్షించుకోవలసిన అవసరం ఉంది. సమాజంలో మారుతున్న, మారిన పరిస్థితులకు అనుగుణంగా న్యాయవ్యవస్థను మార్చుకోవలసిన అవసరం తక్షణం ఏర్పడింది. ఒక్క నేరానికి సంబంధించి సంవత్సరాల తరబడి విచారణ కొనసాగితే బాధితులకు న్యాయం జరగడం కలగానే మిగిలిపోతుంది. ●

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కరవు

దండంరాజు రాంచందర్‌రావు

వర్షాకాలం వచ్చిందంటే గిరిజన తండాలు అల్లాడిపోతుంటాయి. అంటువ్యాధులు మొదలవుతుంటాయి. ఎన్ని ప్రభుత్వాలు వస్తున్నా, పోతున్నా ఎందరు పాలకులు మారుతున్నా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదు. వర్షాకాలం వస్తే చాలు. ఇంటెదుట బురద, దోమలు, ఎక్కడ కూడా కనిపించని మురుగునీటి పారుదల వ్యవస్థ. రోడ్డు మార్గం కొన్ని ప్రాంతాలకే పరిమితం. ఎక్కడకు వెళ్లినా కాలినడకే శరణ్యం. వేషధారణలోనూ ఇంకా మార్పురాలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే వారంతా కనీస మౌలిక వసతులకు జీవితకాల దూరంలో నివసిస్తున్నారు, జీవిస్తున్నారు. గిరిజనులు వైరల్ జ్వరాలకు నాటు వైద్యానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. దీనితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. తద్వారా వారి దీనస్థితి ఎప్పుడు వారితోనే ఉంటున్నది. తెలంగాణలో ఒకసామెత ఉన్నది. దప్పి అయినప్పుడే చెలిమె తోడుకొని నీళ్లు తాగుడు. అంటే ఏదైనా విపత్కర పరిస్థితిలో అనారోగ్యం పాలైనప్పుడే వారినిఆదుకోవడం తప్ప ఆ తరువాత అది, ఇది చేస్తామని రాజకీయ నాయకులు అధికారులు అంటారు. కానీ జరిగిన సంఘటనలు వెంటనే మర్చిపోయి శాశ్వత ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఎప్పటికీ పునరావృతం అవుతూనే ఉన్నాయి. వీరి బాగోగులు చూడటానికి ఐటిడిఏ ఏర్పాటు చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ దరి చేరడం లేదు. సరైన వసతుల్లేక గిరిజన ప్రజలు ప్రత్యేకించి గర్భిణులు పలు ఇబ్బందుల పాలవుతున్నారు. గిరిజన పల్లెల్లో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఇదే పరిస్థితి. ఇదే క్రమంలో గర్భిణుల పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గిరిజన తండాల్లో వీరు కాలినడకనే వెళ్లాల్సివస్తున్నది. నొప్పులు వస్తే కూడా తెల్లారే వరకు ఉండాల్సి వస్తున్నదని పలువురు గర్భిణులు అంటున్నారు. వైద్యపరీక్షల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తామని వారు వాపోతుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో నడుచుకుంటూ వెళ్తామని, వైద్యులు ఎవరూ రారని, కనీసం మందులు కూడా ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడ్లు, పాలు మాత్రం ఇస్తారని గర్భిణీలు తెలుపుతున్నారు. సమీప వైద్య సౌకర్యం కలిగిన గ్రామాలకు పట్టణాలకు వెళ్లాలంటే వాగులు వంకలు ఒర్రెలు పర్రెలు దాటుకుంటూ వెళ్లవలసి వస్తుందని తెలుపుతున్నారు. ప్రత్యేకించి వర్షాకాలంలో వాగు దాటడం కష్టంగా ఉంటుందని, నొప్పులు వస్తే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంఘటనలు మనం పత్రికలలో టీవీఛానల్‌లో కూడా చూస్తూనే ఉంటున్నాం. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో జ్వరం, దగ్గు, కడుపు నొప్పి తదితర అనారోగ్య కారణాలతో కిలోమీటర్ల దూరం నడ



వాల్సివస్తోందని అనేక గ్రామాలకు చెందిన వారు తరచుగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు రావు, దారిలేదు. దరిదాపుల్లో అత్యవసర సేవలు ఉండవు. కొన్ని గంటలు దూరం నడిస్తేనే వైద్యసేవలు లభ్యం అవుతాయని వారు అంటున్నారు. పసిపిల్లలకు టీకాలు వేయించడానికి కూడా నడుచుకుంటూ కిలోమీటర్ల కొద్దీ దూరం పోతుంటారు. మన్యంలో చాలా పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు మధ్యాహ్నానికే ఇంటిబాట పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరైతే వారానికోసారి, నెలకోసారి వస్తున్నారని, వంతులు వేసుకుంటున్నారని చెబుతున్నారు. వచ్చినా గంట, అరగంట ఉండి వెళ్లిపోతుండడంతో పిల్లలకు అరకొర చదువులే దిక్కవుతున్నాయి. ఐదోతరగతి విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో అ, ఆ, ఇ, ఈలు కూడా రావడం లేదు. కావాలంటే పరీక్షించుకోవచ్చని చెబుతున్నారు. చదువులు ఇలా ఉండడంతో చాలా మంది పిల్లలు చదువుకోవడం మానేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు విషయంలో ఆసక్తి చూపడం లేదు. తమ ఇద్దరు పిల్లల్లో ఒకరిని బడికి పంపిస్తున్నామని మరొకరిని పశువులు మేపడానికి పంపిస్తున్నామని తెలుపుతున్నారు. ఇంటింటికి వెళ్లి పిల్లలను బడికి పంపించాలని చెబుతున్నామని పొలం పనులు, పశువులు మేపడానికి ఎవరూలేరని తల్లిదండ్రులు చెబుతున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదన్నారు. బట్టలు, పుస్తకాలు, మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నామన్నారు. కేవలం మధ్యాహ్నభోజనం ఏర్పాట్లు చేయడం మాత్రానా గిరిజన పిల్లలు బడికి రారు. ఉపాధ్యాయులచే పిల్లలకు, వారి తల్లిదండ్రులకు చదువు నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియచేయాలి. మన్యంలో చాలా గ్రామాల్లో నేటికీ సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరాఅవుతుంది. కొన్ని తండాలు, గ్రామాల్లో ఆసౌకర్యం కూడా లేదు. డాబాతో కూడిన ఇళ్లు వేళ్లమీద లెక్కించవచ్చు. నిజం చెప్పాలంటే పక్కా భవనాలు చాలాతక్కువ. ఇంటి పైకప్పు బెంగ ళూరుగూనతో కప్పేస్తారు. ఇంటి ప్రహరీ నిర్మాణం కట్టెలతోనే ఉంటుంది. ఇళ్ల వాకిళ్ల ముందు వంటావార్పు పూర్తి చేస్తారు. ప్రతి ఇంటిలోనూ ఇంకా ఇప్పసారా కాస్తున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఇప్పసారా తాగుతామని చెబుతున్నారు. రాష్ట్రాల రాజధానుల సమీపానే ఉన్న గిరిజన తండావాసులకు కూడా సరైన వైద్య సౌకర్యం అంద డం లేదని తెలుస్తున్నది. నాటు పద్ధతులను ఉపయోగించి వారికి వారే వైద్యం చేసుకుంటున్నారు. నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందు బాటులోకి తీసుకురావాలి. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రులు నిర్మించి వారికి వైద్యాన్ని అందుబాటులో ఉంచాలి. ఏదో ఆస్పత్రులు నిర్మించాం కదా అని చేతులు దులుపుకుంటే చాలదు. అలాగే ఆస్పత్రుల్లో డాక్టర్లు, మందులు సమయానికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. గిరిజన ప్రాంతాల్లో నివసించేవారికి సరైన మౌలిక వసతులు కల్పిస్తూ ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలి. 75ఏళ్ల ఆజాదిక అమృతోత్సవం జరుపు కుంటున్న తరుణంలో గిరిజన తండాలో నేటివరకు కూడా మౌలిక వసతులకు నోచుకోకపోవడం దిగ్భ్రాంతికరమైన విషయం. ●

# ఇరాన్ విదేశాంగమంత్రి భారత పర్యటన రద్దు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** భారత్‌లో జరిగే రైసినా డైలాగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న ఇరాన్ విదేశాంగమంత్రి హోస్సేన్ ఆమిర్ అబ్దులాహియన్ తన భారత పర్యటనను రద్దుచేసుకున్నట్లు ఇరాన్‌ప్రభుత్వం ప్రకటించింది. రైసినా డైలాగ్ కార్యక్రమానికి సంబంధించి నిర్వాహక సంస్థ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ విదేశాంగశాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేదిక ప్రమోషన్ కోసం రూపొందించిన విడియోలో ఇరాన్ మహిళలు ఆదేశ అధ్యక్షుడు చిత్రపటం ముందు నిలుచుని కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను కూడా పొందుపరచడంపై ఇరాన్ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ప్రమోషనల్ విడియో పైనే ఇరాన్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ చిత్రం ముందు ఇరాన్ మహిళలు తమ కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను ప్రదర్శించడం ఇరాన్ ప్రతిష్టను దిగజార్చడమేనని ప్రక టించింది. నెలరోజులక్రితమే ఈ విడియోను విడు దల చేసారు. ఈ నిరసనలను విడియోలో పొందుపరిచినవైనంపై ఇరాన్ విదేశాంగశాఖ తన నిరసనను భారత్‌కు తెలియజేసింది. అంతేకాకుండా నిర్వాహకులు ఈ విడియోను వెంటనే తొలగించాలని పదేపదే డిమాండ్‌చేసారని అంచనా. అయితే ఇరాన్‌లో మహిళలపట్ల అనుసరిస్తున్న ప్రభుత్వ వైఖ రిపై ఐక్యరాజ్యసమితిలోని మానవహక్కుల కమిటీ నిజనిర్ధారణ కమిటీ వేసేందుకు ప్రతి పాదించిన తీర్మానంపై ఓటు వేసేందుకు భారత్ వెనక్కి తగ్గింది.

## 16 గంటల ప్రయాణం తర్వాత టేకాఫ్ అయిన చోటే ల్యాండ్ అయిన విమానం!

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 17:** న్యూజిలాండ్, అమెరికా విమాన ప్రయాణికులకు వింత అనుభవం ఎదురైంది. అక్లాండ్ నుంచి న్యూయార్క్‌కు బయల్దేరిన విమానం ఒకటి సుదీర్ఘ ప్రయాణం తరువాత మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది. దిగాల్సి న విమానాశ్రయంలో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఎయిర్ న్యూజిలాండ్‌కు చెందిన విమానం అక్లాండ్ నుంచి బయల్దేరింది. దాదాపు 8 గంటల పాటు ప్రయాణించిన అనంతరం మళ్లీ తిరుగు ప్రయాణమైంది. విమానం దిగాల్సి న న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెనడీ విమానాశ్రయంలో విద్యుదాఘాతం జరగడంతో ల్యాండ్ అవడానికి అనుమతి లభించలేదు. దీంతో తిరుగు ప్రయాణమై, విమానం బయలుదేరిన అక్లాండ్ విమానాశ్రయంలోనే ప్రయాణికులను దించింది. పాసింజర్స్‌కు ఈ విషయాన్ని ముందుగానే విమాన సిబ్బంది తెలియజేశారు. ఈ ఒక్క విమానమే కాదు సియోల్, రోమ్, మిలాన్ నుంచి కొన్ని విమానాలు సైతం తిరుగు ప్రయాణమయ్యాయి. మరికొన్ని విమానాలు అమెరికాలోని ఇతర విమానాశ్రయాల్లో ల్యాండ్ అయ్యాయి. న్యూజిలాండ్ విమాన ఘటనపై కొందరు ప్రయాణికులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదు అని ఓ ప్రయాణికురాలు పేర్కొన్నారు. ఏముంది రోజంతా విమానంలో ప్రయాణించి ఇంటికొచ్చేశానంటూ మరో వ్యక్తి తన అనుభవాన్ని పంచుకున్నారు. గత నెల దుబాయ్, న్యూజిలాండ్ విమానంలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దాదాపు 13 గంటలు ప్రయాణించిన విమానం మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది.

## ఢిల్లీ మేయర్ ఎన్నిక సుప్రీంలో ఆప్‌కు భారీ విజయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఎన్నికల్లో గెలిచి కూడా మేయర్ ఎన్నికకు ఆటంకాలు ఎదుర్కొంటున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ విజయం దక్కింది. నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పు




వెలువరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ కోసం జరిగే ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ అనుమతించారు. ఈ తరుణంలో వాళ్లంతా బిజెపికే ఓటేస్తారని, సత్యశర్మ బిజెపి గనుక సొంత పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆప్ మొదటి నుంచి వాదిస్తోంది. పైగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌యాక్ట్ 1957 ప్రకారం నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హతలేదని గుర్తు చేసింది. ఈ తరుణంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడగా ఆప్ సుప్రీంను ఆశ్రయించింది. ఆప్ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్‌లో పాల్గొనే అర్హత లేదని స్పష్టం చేసింది. అంతేకాదు 24 గంటల్లో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికపై నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్నిక నిర్వహణ తేదీని కూడా స్పష్టంగా ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఢిల్లీ మేయర్ ఎన్నికపై ప్రతిష్టంభన తొలిగిపోయే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు సుప్రీం తీర్పుపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా జనవరి 6, జనవరి 24 తేదీల్లో, ఫిబ్రవరి 6 తేదీల్లో సభ్యుల ఆందోళన వల్ల నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది.

ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నికల ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిన నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ, ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది. ఫలితాలు వెలువడి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా మేయర్ ఎన్నికపై సస్పెన్షన్ కొనసాగుతోంది. ఢిల్లీ మేయర్‌ను ఎన్నికల్లో నెగ్గిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఢిల్లీ పరిధిలోని ఏడుగురు లోక్‌సభ ఎంపిలు, ముగ్గురు రాజ్యసభ ఎంపిలు, వీళ్లతో పాటు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసే 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు.

# బడ్జెట్ సమావేశాల్లో చెవిలో పువ్వులు

## చూడడానికి బాగుందని చెప్పిన సిఎం



**బెంగళూరు, ఫిబ్రవరి 17:** కర్ణాటకలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయ్ 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను శుక్రవారం విధాన సౌధాలో ప్రవేశపెట్టారు. ఉదయం బెంగళూరులో ఓ ఆలయానికి వెళ్లిన బసవరాజ్ బొమ్మయ్ ప్రత్యేక పూజలు చేసి బడ్జెట్ పత్రాలు ఉన్న సూట్‌కేసు తీసుకుని నేరుగా విధాన సౌధకు వెళ్లారు. విధాన సౌధలో సిఎం బసవరాజ్ బొమ్మయ్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి సిద్ధం అయిన సమయంలో ఆ రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సిఎం సిద్ధరామయ్య చెవిలో ఆరంజ్ కలర్ పువ్వు పెట్టుకున్నారు. వెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెవిలో పూలు పెట్టుకున్నారు. ఈ సందర్భంలో సిద్ధరామయ్యను చూసిన కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మయ్ చేసిన వ్యాఖ్యలతో ఓ పక్క నవ్వులు, మరో పక్క నిరసనలతో అసెంబ్లీ సమావేశంలో గందరగోళం నెలకొంది. సిఎం బసవరాజ్ బొమ్మయ్ ఎంట్రీతో అంత వరకు ఏదో చదువుకుంటూ కూర్చున్న సిద్ధరామయ్య వెంటనే పక్కన ఉన్న ఆరంజ్ కలర్ పువ్వు తీసుకుని చెవిలో పెట్టుకున్నారు. సిద్ధరామయ్యను షాలో అయిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ వారి చెవిలో పూలు పెట్టుకుని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశాలపై నిరసన వ్యక్తం చేసింది. సిద్ధరామయ్య తీరుతో సిఎం బసవరాజ్ బొమ్మయ్ నవ్వుకున్నారు. ఇంతకాలం కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చెవిలో పువ్వుపెట్టారు. అందుకే ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు చెవిలో పువ్వు పెట్టారు, త్వరలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు కన్నడిగులు కచ్చితంగా చెవిలో పువ్వు పెడుతారని, అందులో ఎలాంటి అనుమానం లేదని సిఎం బసవరాజ్ బొమ్మయ్ వ్యంగంగా అన్నారు.

కాంగ్రెస్ నాయకుల చెవిలో పూలు చూడముచ్చటగా ఉన్నాయని సిఎం బసవరాజ్ బొమ్మయ్ అన్నారు. సిఎం బసవరాజ్ బొమ్మయ్ వ్యాఖ్యలతో అంత వరకు సైలెంట్‌గా కూర్చున్న మాజీ సిఎం సిద్ధరామయ్య లేచి సిఎం మీద విరుచుకుపడ్డారు. మీరు 7 కోట్ల మంది కర్ణాటక ప్రజల చెవిలో పువ్వులు పెట్టారని, ఇంతకాలం ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేర్చలేదని ఆరోపించారు. మీరు ప్రజల చెవిలో పువ్వుపెడితే మేము మా చెవిలో పువ్వులు పెట్టుకున్నామని సిద్ధరామయ్య అన్నారు. ఏమైనా కాంగ్రెస్ నాయకుల చెవిలో పువ్వులు భలే ఉన్నాయని బిజెపి ఎమ్మెల్యేలు కేకలు వెయ్యడంతో కొంతసేపు సభలో గందరగోళం నెలకొంది.



## చైనాకు క్షమాపణ చెప్పేదే లేదు

### అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** బెలూన్ కూల్చిన ఘటనలో చైనాకు క్షమాపణలు చెప్పే ఉద్దేశం లేదని, అలాగే తాను త్వరలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మాట్లాడే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఇటీవల అమెరికా గగనతలంపై ప్రయాణించిన ఓ చైనా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చివేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే బైడెన్ నోటి నుంచి ఈ కీలక వ్యాఖ్యలు వచ్చాయి. త్వరలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడతానని భావిస్తున్నాను. మేం సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధాన్ని కోరుకోవడం లేదని, బెలూన్ కూల్చివేసిన విషయంలో క్షమాపణలు చెప్పే ఉద్దేశం లేదని, అమెరికా ప్రజల ప్రయోనాలు, భద్రతకే మా మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. అమెరికా గగనతలంపై ప్రయాణించిన ఓ చైనా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చివేయగా, అది వాతావరణ పరిశోధన కోసమే ప్రయోగించామని చైనా చెప్పింది. అది గూఢచర్య బెలూన్ అని విశ్వసించిన అమెరికా యుద్ధ విమానాన్ని పంపించి తమ దేశ తీరానికి సమీపంలోని అట్లాంటిక్ మహా సముద్రంలో కూల్చివేసింది. అది కూలిన ప్రదేశంలో సెన్సర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించినట్లు యుఎస్ వెల్లడించిన విషయం విదితమే.

## కలవరపెడుతున్న కొత్త కరోనా కేసులు ప్రపంచంలో 67.83 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 17:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ అక్కడక్కడా కనిపిస్తున్నాయి. కొత్తకేసులతోనే సర్వత్రా కలవరం వ్యక్తం అవుతోంది. ఇటీవలికాలంలో వెల్లువెత్తిన వేరియంట్లు, ఉపవేరియంట్లవల్లనే కొత్తకేసులు మళ్లీ పెరుగుతున్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 67.83 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 67.88 లక్షలమంది చనిపోయారు. మరో 40,933 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.09 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.56 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. చమరో 6450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.27 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.41 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 16.06 లక్షలమంది చనిపోయారు. మరో 8066 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.38 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 15.34 లక్షలమంది చనిపోయారు. మరో 15,580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లకుపైగా ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లకుపైగా కరోనా బాధితులంటే వారిలో 13.49 లక్షల మంది చనిపోయారు. మరో 10,218 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా 4,41,587 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకపైగా బాధితులుంటే వారిలో 2,58,562 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,60,734మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,936 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,30,856 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈదేశాలునివేదికలు పంపించినట్లు తెలుస్తోంది.

**67.88 లక్షలకు చేరుకున్న మరణాలు**

# కాంగోలో మహిళలపై ఎం23 రెబెల్స్ లైంగిక దాడులు

## ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంచలన నివేదిక

**కిన్‌షాసా(కాంగో), ఫిబ్రవరి 17:** కాంగోలో ఎం23 తిరుగుబాటుదారులు తమ అదుపులోకి తీసుకున్న 60 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలుచేసినట్లు అమ్నెస్టీ ఇంటర్నేషనల్ శుక్రవారం ప్రకటించింది. మానవహక్కుల



సంస్థగాపనిచేస్తున్న అమ్నెస్టీ ఇందుకు సంబంధించి 35 మంది బాధితులనుంచి, ప్రత్యక్ష సాక్షులనుంచి ఈ వివరాలను సేకరించింది. అంతేకాకుండా వీటిని యుద్ధనేరాలుగా ప్రకటించింది. మానవత్వాన్ని విస్మరించి మరీ నేరాలకు పాల్పడినట్లు సంస్థ స్పష్టంచేసింది. కిషిసే నగరంలోనే ఎక్కువ ఇలా జరిగిందని, గోమా నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో ఎం23 తిరుగుబాటు దారులు విచ్చలవిడిగా అకృత్యాలకు పాల్పడ్డారని అమ్నెస్టీ ప్రకటించింది. 2021 నుంచి కూడా ఎం23 రెబెల్స్ ఉత్తర కివు ప్రావిన్స్‌లోని ప్రాదేశిక లోయప్రాంతాలను స్వాధీనంచేసుకుని అరచాకాలకు పాల్పడుతుండటంతో వందలు వేలాదిమంది ఇళ్లనుంచి పరారయ్యారు. తుత్సి నేతృత్వంలోని గ్రూప్‌ను ఎం23గా పేర్కొంటున్నారు. ఎం23 అంటే మార్చి 23 ఉద్యమం అని షార్ట్‌కట్‌లో ఎం23 అని పిలుస్తున్నారు. 2021 నవంబరువరకూ నిస్తేజంగా ఉన్న ఈ సంస్థ మళ్లీ తెరపైకి వచ్చింది. తమ ఫైటర్లను ఆర్మీలోకి చేర్చుకోవడంలో కాంగో ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వదళాలపై కొన్ని చోట్ల విజయాలను కూడా సొంతంచేసుకుంది. కాంగో ఈ దాడులు అరాచకాలపై స్పందిస్తూ పొరుగుననే ఉన్న చిన్నదేశం రువాండా ఈ గ్రూపునకు మద్దతిస్తోందని తెలిపారు. అంతేకాకుండా గతవారంలోనే ఈరెబెల్స్ 171 మంది పౌరులకు మరణశిక్ష విధించారని, 27 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలకు పాల్పడినట్లు ఐక్యరాజ్యసమితి కూడా ప్రకటించింది. తాజాగా మరో నివేదిక విడుదలచేసిన అమ్నెస్టీ ఇప్పటివరకూ ఈ రెబెల్స్ 66 మంది మహిళలు బాలికలపై లైంగిక దాడిక ఇపాల్పడినట్లు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి రెబెల్స్ ప్రతి పురుషుడిని చంపివేసారని, మహిళలను తమ వెంట లాక్కెళ్లి నిర్బంధించి లైంగిక దాడులకు పాల్పడ్డారని కొన్నిసార్లు సామూహిక లైంగిక దాడులకు సైతం తెగబడినట్లు అమ్నెస్టీ వివరించింది.

# గుజరాత్‌లో 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహం

## నేడు ప్రారంభించనున్న సిఎం భూపేంద్ర పటేల్

**గాంధీనగర్, ఫిబ్రవరి 17:** గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలోని ప్రసిద్ధ సుర్‌సాగర్ సరస్సు మధ్యలో 12 కోట్ల రూపాయల ఖరీదైన 17.5 కేజీల బంగారుపూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. లోని మంజల్‌పూర్ ఎమ్మెల్యే యోగేష్ పటేల్ ఆధ్వర్యంలోని సత్యం శివం సుందరం సమితి అనే ట్రస్ట్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. 1996లో ప్రారంభమైన ఈ విగ్రహ పనులు 2002లో పూర్తయ్యాయి. అయితే ఈ విగ్రహాన్ని అప్పుడు బంగారుపూతతో ఏర్పాటు చేయలేదు. రాగితో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం 2012లో ప్రజలకు అంకితం చేసిన 15 ఏళ్ల తరువాత ఈ విగ్రహానికి బంగారుపూత వేయాలని స్వర్ణసంకల్ప్ ఫౌండేషన్‌కి ఓ ఆలోచన వచ్చింది. అయితే ఇది అసాధ్యం అని అప్పుడు ఎమ్మెల్యే యోగేష్ పటేల్ అన్నారు. అయితే చివరికి దీనికి బంగారుపూతకి అంగీకరించారు. దీనికోసం ఈ ఫౌండేషన్‌కి ప్రజల నుంచి విరాళాలు కూడా వచ్చాయి. 17.5 కేజీల బంగారాన్ని విగ్రహానికి పూతకోసం వినియోగించిన విషయాన్ని ఎమ్మెల్యే పటేల్ తాజాగా బయటపెట్టారు. ఆ బంగారుపూతకి రూ.12కోట్లు ఖర్చు అయిందన్నారు. వడోదరలో ఏటా నిర్వహించే శివుడి ఊరేగింపు సుర్‌సాగర్ దగ్గర ముగుస్తుంది. అప్పుడు విగ్రహం దగ్గర హారతి ఇవ్వబడుతుంది. బంగారు పూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల శివుని విగ్రహాన్ని మహాశివరాత్రి సందర్భంగా అధికారికంగా వడోదరకి అంకితం చేయనున్నారు సిఎం భూపేంద్ర పటేల్.



# ఒక్కరోజులో కరోనా కేసులు 156

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,658

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 156 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,658 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52, 039మంది కోలుకోగా 1862మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,757కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,346కి చేరగా,79,88,833 మంది వరకు కోలుకున్నారు. 1,48, 421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,268కి చేరింది.అందులో 67,57,431మంది కోలుకున్నారు.71,580మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,322చేరింది. అందులో 40,32,865మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,750కి చేరింది.అందులో 35,56,659 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## నా కూతురి పేరు మరెవరికీ ఉండొద్దు: కిమ్ హుకుం

**ప్యాంగాంగ్, ఫిబ్రవరి 17:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ అంటే ప్రపంచ దేశాలే కాదు సొంత ప్రజలు కూడా భయపడుతారు. ఆయన నిర్ణయాలు అలా ఉంటాయి. తాజాగా కిమ్ ప్రభుత్వం విధించిన కొత్త ఆంక్షలు ఉత్తరకొరియాలో కొంతమంది అమ్మాయిలు, మహిళలకు ఇబ్బందికరంగా మారాయి. కిమ్ కూతురు 'జు ఏ' పేరు దేశంలో మరెవరికీ ఉండొద్దని, అలాంటి పేరు ఎవరికి ఉన్నా..వారు వెంటనే మార్చుకుని వేరే పేరు పెట్టుకోవాలని కిమ్ ప్రజలకు హుకుం జారీ చేశారు.'జు ఏ' అనే పేరుతో ఉన్న మహిళతో పాటు, అదే పేరు పెట్టుకున్న 12యేళ్ల చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం నోటీసులు పంపింది. వెంటనే పేర్లు మార్చుకోవాలని సూచించింది. జనన ధ్రువీకరణ పత్రం కూడా మార్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో జు ఏ పేరు ఉన్న వారు మాకేంజీ బాధ..అనుకుంటున్నారు. గత్యంతరం లేక పేరు మార్చుకుంటున్నారు. కిమ్ కూతురు జు ఏ కొద్ది రోజులుగా తండ్రితో పాటు ముఖ్య కార్యక్రమాలకు హాజరవుతున్నారు. దీంతో కిమ్ తర్వాత ఉత్తరకొరియాను పాలించబోయేది ఆమే అని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఉత్తరకొరియాలో ప్రజలు పేర్లు మార్చుకోవాలని అధినేతలు హుకుం జారీచేయడం ఇది తొలిసారేం కాదు. కిమ్11-సంగ్ పాలనలో కూడా ప్రజలు ఆయన పేరును పెట్టుకోకూడదనే రూల్ ఉండేది. కిమ్ జోంగ్ ఉన్ అధికారం చేపట్టాక కూడా తన పేరుతో పాటు, తన భార్య పేరు సోల్-జు పేరు ఎవరికీ ఉండొద్దని నిబంధన తీసుకొచ్చారు. అప్పటికే ఆ పేరు ఉన్నవారు మార్చుకోవాలని తేల్చి చెప్పారు.



## మహారాష్ట్ర ఎమ్మెల్యేల అనర్హత కేసు ఉద్ధవ్ థాక్రే వర్గానికి సుప్రీంలో షాక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** నబం రెబియా తీర్పును పునఃపరిశీలన కోసం ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి పంపాలన్న శివసేన థాక్రే వర్గం విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం నిజానిజాల గురించి తెలుసుకోకుండా పునఃపరిశీలనకు పంపలేమని చెప్పింది. శివసేన థాక్రే, ఏక్‌నాథ్ షిండే వర్గం మధ్య విభేదాల గురించి ఫిబ్రవరి 21న విచారణ చేపడతామని శుక్రవారం పేర్కొంది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్‌కున్న అధికారాలపై అరుణాచల్ ప్రదేశ్‌లోని నబం రెబియా కేసులో 2016లో సుప్రీం తీర్పు చెప్పింది. ఈ తీర్పు ప్రకారం శాసనసభ స్పీకర్‌ను తొలగించిన నిర్ణయం సభలో పెండింగ్‌లో ఉన్న సమయంలో ఎమ్మెల్యేలపై అనర్హత వేలు వేసే అధికారం సభాపతికి ఉండదు. దీని ఆధారంగా తమపై స్పీకర్ వేసిన అనర్హత వేటు చెల్లదని ఉద్ధవ్ థాక్రేపై తిరుగుబాటు చేసిన షిండే వర్గం ఎమ్మెల్యేలు వాదించారు. దీంతో న్యాయస్థానం వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. అయితే దీన్ని థాక్రే వర్గం సవాల్ చేసింది. రెబియా కేసులో తీర్పును పునఃసమీక్షించాలని, విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని కోరింది. కానీ సుప్రీంకోర్టు ఇందుకు నిరాకరించింది. కేసు యోగ్యతలు తెలుసుకోకుండా అలాంటి సూచన చేయలేమని స్పష్టం చేసింది.



## జమ్మూ కాశ్మీర్ ఘజ్నవి ఫోర్స్ (జెకెజిఎఫ్)ను నిషేధించిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** లష్కరే తాయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థల శ్రేణులతో రూపుదిద్దుకున్న జమ్మూ కాశ్మీర్ ఘజ్నవి ఫోర్స్ (జెకెజిఎఫ్)ను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నిషేధించింది. ఈ మేరకు కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉగ్ర సంస్థ.. జెకెజిఎఫ్ భద్రతా దళాలకు అదేపనిగా బెదిరింపులకు పాల్పడడమేకాకుండా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర దాడులకు దిగుతున్నదని హోమ్‌మంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అలాగే నార్కోటిక్స్, ఆయుధాలను స్మగ్లింగ్ చేయడంతోపాటు చొరబాటుదారులకు ఊతం ఇస్తున్నట్లు తేలిందన్నారు. అంతేకాకుండా ఈ జెకెజిఎఫ్ ఉగ్రవాద సంస్థ వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయడమే కాకుండా ఉగ్రవాద సంస్థల్లో చేరేలా జమ్మూ కాశ్మీర్ ప్రజలను రెచ్చ గొడుతున్నది. దాంతో జెకెజిఎఫ్‌ను చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం ప్రకారం ఉగ్రవాద సంస్థను నిర్ధారిస్తూ నిషేధం విధిస్తున్నట్లు హోమ్‌మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో పేర్కొన్నది.

## పదికోట్ల స్వయంసహాయక బృందాల ఏర్పాటు లక్ష్యం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి గిరిరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** కేంద్ర ప్రభుత్వం 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్ల స్వయం సహాయక బృందాలను ఏర్పాటుచేసే లక్ష్యంతో ఉందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. 2014 లో బిజెపి అధికారంలోకి వచ్చే నాటికి ఈ స్వయంసహాయక బృందాల మహిళలు కేవలం 2.35 కోట్లు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత ప్రస్తుతం తొమ్మిది కోట్లకు పెరిగిందని అన్నారు. ఎస్‌హెచ్‌జిలు రూపొందించిన ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెట్ కల్పించేందుకుగాను మీషో తో ఒప్పందం జరిగిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. దీన్‌దయాల్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కింద ఈ ఒప్పందం జరిగింది. స్వయం సహాయకబృందాల్లో ఉన్న ప్రతి మహిళ కూడా సాలీనా లక్షరూపాయలు ఆదాయం సంపాదించుకునేవిధంగా టార్గెట్ విదించినట్లు తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది కోట్ల లబ్దిదారుల్లో కేవలం 20శాతం మందికి మాత్రమే ఆదాయ వనరులు అందుతున్నాయి. ఈకామర్స్ సంస్థలతో ఒప్పందాలవల్ల ఎస్‌హెచ్‌జిలకు రాబడులు పెరుగుతాయని అందువల్లనే వీటితో టైఅప్ పెడుతున్నట్లు తెలిపారు. 2014 నాటికి స్వయం సహాయకబృందాలకు 80వేల కోట్ల రూపాయలు రుణాలు అందించామని, ప్రస్తుతం 6.25 లక్షల కోట్లకుపెరిగాయని అన్నారు. అయితే వీటిలో నిరర్ధక ఆస్తులుగ ఆమారినవి కేవలం 2.08శాతం మాత్రమేనని ఎన్‌పిఎలను ఒకటిశాతంకంటే దిగువకు తగ్గించేందుకు కృషిచేస్తున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.



# రాష్ట్రానికి రావాల్సిన నిధులు తక్షణమే మంజూరు చేయాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- తెలంగాణ ఇచ్చేది కొండంత, కేంద్రం పంపేది గోరంత
- విభజన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదు?
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌పై మంత్రి హరీశ్‌రావు ధ్వజం

**గజ్వేల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు అవాస్త వాలు, అబద్ధాలు, బురదజల్లే ప్రయత్నమని, సిఎం కెసిఆర్ మాట్లాడింది వందశాతం నిజం. సంకుచిత భావాలతో ఆలోచించే దానిని సిఎం కెసిఆర్ తప్పుపట్టారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత మార్కెట్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, కిషన్‌రెడ్డిలపై మండిపడ్డారు. 2024-25 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా చేస్తామని చెప్పారు. కాని ఇప్పటి వరకు సాధించింది 3.3 ట్రిలియన్ మాత్రమేనని, ఒక్క ఏడాదిలో మిగతా లక్ష్యాన్ని సాధించడం సాధ్యమా అని సిఎం కెసిఆర్ అడిగినట్లు తెలిపారు. అందులో జోక్ ఏముందని, నిజాలు చెప్పలేకనే వ్యంగ్యంగా మాట్లాడి తప్పుదోవ పట్టించే యత్నం చేశారని అన్నారు. ప్రతి మీటింగ్‌లో 5 ట్రిలియన్ డాలర్లు అని చెప్పారు కదా మీరు పెట్టుకున్న లక్ష్యం సరిగ్గాలేదు, సరైన కార్యాచరణ కాదని సిఎం కెసిఆర్ చెప్పినట్లు అన్నారు. మీ వద్ద సమాధానం ఉంటే చెప్పండి, ఒక్క ఏడాదిలో ఎలా సాధించగలుగుతారో దేశ ప్రజలకు చెప్పాలన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కిషన్‌రెడ్డిలు పూటకో మాట మాట్లాడుతున్నట్లు ఎద్దేవ చేశారు. ముఖ్యంగా దేశంలో 157 మెడికల్ కాలేజీలు, 157 నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయగా అందులో సైతం తీవ్ర అన్యాయం చేసినట్లు విమర్శించారు. ఖమ్మం, కరీంనగర్ పట్టణాల్లో మెడికల్ కళాశాలలు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరగా ప్రతిపాదనలు రాలేదని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అబద్ధాలు చెబుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఉన్నాయనే నెపంతో ప్రభుత్వ కళాశాలలు మంజూరు చేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాత్రం రాష్ట్రంలో 8 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ప్రధాన పట్టణాలైన హైద్రాబాద్, నిజామాబాద్, వరంగల్‌లలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉండగా, పెద్ద పట్టణాలుగా ఉన్న కరీంనగర్, ఖమ్మంలో సైతం మెడికల్ కళాశాలలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ రాజకీయ ప్రయోజనాలు ఆశించి తీవ్ర అన్యాయం తలపెడుతుందని పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నట్లు అర్థమైందన్నారు. ముఖ్యంగా రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 125 వేల కోట్లు నిలిపివేయగా వివిధ కారణాల సాకుతో బడ్జెట్‌లో 38వేల కోట్ల కోత విధించినట్లు తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో బోర్లకు మీటర్లు బిగించలేదన్న సాకుతో 16వేల 653 కోట్లు నిలిపివేసినట్లు స్పష్టం చేశారు. ఫైనాన్స్ కమీషన్ సిఫారసు మేరకు 5 సంవత్సరాలలో 5374 కోట్లు, వివిధ గ్రాంట్ల కింద 2016 కోట్లు, జిఎస్‌టి బకాయిలు 2432 కోట్లు కేంద్రం నిలిపివేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం 1350 కోట్లు, సిసిఎస్ నిధులు 495 కోట్లు, నిధులు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కింద నీతి అయోగ్ ఆదేశించినప్పటికీ 2405 కోట్లు నిలిపివేసినట్లు మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. కేంద్రం ఇప్పటి వరకు రోజువారి ఖర్చుల కింద వంద లక్షల కోట్లు అప్పులు చేస్తే శాశ్వత ప్రయోజనాలు ఆశించి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు వివిధ పనుల కోసం తెలంగాణ రాష్ట్రం అప్పులు చేస్తే కేంద్ర మంత్రులు గగ్గోలు పెడుతున్నట్లు ఆరోపించారు. సిఏజి అనుమతితో ఆర్టికల్ 293 ప్రకారం తెలంగాణ రాష్ట్రం అతి తక్కువ అప్పులు చేసి చివరి వరుసలో ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. కేంద్రం వివిధ అంశాలలో మొండి వైఖరి ప్రదర్శిస్తూ అన్యాయం చేస్తున్నప్పటికీ బిజెపి నాయకులు నోరు మెదపడంలేదని ఎద్దేవ చేశారు. కేంద్ర మంత్రులు ఏ ముఖం పెట్టుకొని గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని, ఖమ్మం, కరీంనగర్‌లకు మెడికల్ కాలేజీలు ఇవ్వకుండా ఓట్లు ఎలా అడుగుతారని నిలదీశారు.

కేంద్ర మంత్రుల వ్యాఖ్యల్లో నిజాయితీ లేదని, రాజకీయ లబ్ధి కోసమే వారు రాష్ట్రానికి అతిథులుగా వచ్చి వెళ్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుండి కొండంత నిధులు వెళ్తుండగా కేంద్రం నుండి గోరంత నిధులు ఇస్తూ మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల నోట్లో మట్టి కొడుతున్న కేంద్రం బడా సంస్థలకు 12 లక్షల కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. విలేకరుల సమావేశంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



భరత్‌చంద్ర భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న డిజిపి అంజనీకుమార్.

## విశ్రాంత ఐపిఎస్ అధికారి భరత్‌చంద్ర మృతి

### డిజిపి అంజనీకుమార్ సహా పలువురు నివాళులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఉమ్మడి ఏపి హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐపిఎస్ అధికారి భరత్ చంద్ర గురువారం సాయంత్రం మరణించారు. నగరంలోని బంజారాహిల్స్‌లోని తన ఇంట్లో ఆయన అనారోగ్య సమస్యలతో కన్నుమూశారు. కాగా భరత్ చంద్ర భౌతిక కాయానికి డిజిపి అంజనీ కుమార్ సహా పలువురు సీనియర్ ఐపిఎస్ అధికారులు శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భరత్ చంద్ర పోలీసు శాఖకు చేసిన సేవలను అంజనీకుమార్ కొనియాడారు. ఆయన కుటుంబసభ్యులను డిజిపి పరామర్శించారు.

## కల్తీ విత్తనాల విక్రేతలపై పోలీసు శాఖ ఉక్కుపాదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు తీరని నష్టం కలిగిస్తున్న కల్తీ విత్తనాలపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిర్ణయించి ంది. కల్తీ విత్తనాలు అ మ్మే వారిపై ఉక్కుపాదం మోపాలని డిజిపి అంజనీ కుమార్ అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లను ఈ సందర్భంగా ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుంచి 2022 వరకు కల్తీ విత్తనాలకు సంబంధించి 991 కేసులు నమోదు కాగా ఈ సందర్భంగా 1932 మందిని అరెస్టు చేసినట్లు డిజిపి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడిం చింది. ఇదే సమయంలో పదే పదే ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న 58 మందిపై పిడి నమోదు చే సినట్లు ఆ ప్రకటనలో వుంది.

## మంత్రి మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ సిఇసికి ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మంత్రి మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ చీఫ్ ఎలక్షన్ కమిషన్ రాజీవ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కీసర బ్రహోత్సవాల సందర్భం గా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లో కోడ్ అమలులో ఉండగా, కార్మిక శాఖ మంత్రి సిఎం కెసిఆర్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించారన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు. కీసర బ్రహోత్సవాల సందర్భంగా కీసర రామలింగేశ్వరస్వామి ఆలయ అధికారులు గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌డిఓ ప్రారంభించడగా, అక్కడే మంత్రి మల్లారెడ్డి సిఎం కెసిఆర్‌ను పొగుడుతూ ప్రసంగించారు. అంతేకాకుండా ప్రతి ఎన్నికల్లో కూడా కోడ్ ఉల్లంఘించడం పరిపాటిగా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ కోరారు.




మధ్యప్రదేశ్‌లో పురస్కారాలు అందుకున్న సాహిత్యకారులు

## కవులు, సాహితీవేత్తలకు పురస్కారాల ప్రదానం ఆనందకరం

### మధ్యప్రదేశ్ వైద్య విద్య, పునరావాస శాఖ మంత్రి విశ్వాస్‌సారంగ్

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కవులు, సాహితీవేత్తలకు పురస్కారాలను అందించడం ఎంతో గొప్పదని మధ్యప్రదేశ్ వైద్య విద్య, పునరావాస శాఖ మంత్రి విశ్వాస్ సారంగ్ అన్నారు. అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ సభ భోపాల్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివరాలను గోళ్లమూడి పద్మావతి వెల్లడించారు. ఈ మహాసభలో అఖిల భారత భాషా సాహిత్య సమ్మేళన్ దక్షిణ భారత అధ్యక్షుడుగా ఆచార్య కడారి సత్యమూర్తిని నియ మించారు. జాతీయ ఉపాధ్యక్షుడుగా ఆచార్య కడారి సత్యమూర్తిని ఎనున్నకున్నారు. ఈ సం దర్భంగా తెలంగాణ నుంచి వచ్చిన 17 మంది సాహిత్యకారులు జాతీయ అవార్డులను అందుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన 'రాష్ట్ర భాషా గౌరవ్ సమ్మాన్' పురస్కారాన్ని తెలు గు విశ్వవిద్యాలయం పూర్వడీన్ డాక్టర్ బి.జయరాములుకు, సరస్వతి సమ్మాన్ పురస్కారాన్ని విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి అందుకోగా, డాక్టర్ పోతుకూచి సాంబశివరావు ఎక్సలెన్సీ అవార్డును డాక్టర్ ఆనంద్‌ప్రభు, డాక్టర్ సతీష్ చతుర్వేది స్మృతి పురస్కారాన్ని తంగిరాల చక్రవర్తి, సుమన్ చతుర్వేది స్మృతి పురస్కారాన్ని గోళ్లమూడి పద్మావతి అందుకున్నారు. అదేవిధంగా ప్రేమ్ చతుర్వేది స్మృతి పురస్కారాన్ని డాక్టర్ సుజాత అందు కున్నారు. సరస్వతి సమ్మాన్ పురస్కారాలను డాక్టర్ పులిగడ్డ విజయ లక్ష్మి, సుందరవల్లి శ్రీదేవి, ఆర్‌వి ఎస్ఎస్.శ్రీనివాస్, సాహిత్యశ్రీ పురస్కా రాలను కెఎల్.కామేశ్వరరావు, ఇందిరరాణి, డాక్టర్ శరత్‌చంద్ర, డాక్టర్ లలిత వాణి, కె.లలిత, బి.లలితకుమారి, జి.దశరథరామయ్యలకు ప్రదానం చేశారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు మూడు నామినేషన్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మూడు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో దేవన్నగిరి మల్లారెడ్డి, గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, గుర్రం చెన్నకేశవరెడ్డిలు ఒక్కొక్క సెట్టు నామినేషన్లను టీచర్స్ ఎమ్మెల్సీ రిటర్నింగ్ అధికారి ప్రియాంక ఆలాకు అందించారు. ఇప్పటి వరకు ఏడు అభ్యర్థులు తొమ్మిది సెట్‌ల నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అదికారి తెలిపారు. హైదరాబాద్ లోకల్ అథారిటీ ఎన్నికకు రెండోరోజు కూడా ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని ప్రియాంక ఆలా తెలిపారు.

## తెలంగాణ గిరిజన రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** గిరిజన రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ గిరిజన రిజర్వేషన్ల పెంపు ఉత్తర్వులపై అత్యున్నత న్యాయస్థానంలో శుక్రవారం విచారణ జరిగింది. గిరిజన రిజర్వేషన్ పిటీషన్లపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ దీపాంకర్ దత్త ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రిజర్వేషన్ల పెంపు విషయంపై స్పందించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయవచ్చని సూచిస్తూ విచారణను ముగించింది. గిరిజన రిజర్వేషన్ల పెంపు జీవో చట్టబద్దం కాదని, ఈ జీవో వల్ల అదివాసీలకు నష్టం జరుగుతుందంటూ పలు సంఘాలు దాఖలు చేసిన పిటీషన్లపై విచారణ సందర్భంగా సుప్రీం ఈ వ్యాఖ్యలు చేసింది. కాగా కొత్త జీవోతో రిజర్వేషన్లు 50 శాతం దాటుతాయని అదివాసీ సంఘాలు చెబుతున్నాయి. అంతేకాకుండా చెల్లప్ప కమిషన్ 9 శాతం వరకే రిజర్వేషన్లు పెంచుకోవాలని సూచించిందని పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో జీవోను సవాలు చేయాలని సూచించింది.

### పోలీసు డ్యూటీమీట్‌లో

## రాష్ట్ర పోలీసులకు పలు విభాగాల్లో పతకాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈ నెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగిన 66వ అఃల భారత పోలీసు డ్యూటీ మీ ట్‌లో రాష్ట్ర పోలీసులకు పలు విభాగాల్లో పతకాలు దక్కాయి. లిఃత పరీక్ష విభాగంలో రాచకొండ కమిషనరేట్‌కు చెందిన ఎల్‌బినగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ మన్‌మోహన్‌కు బంగారు పతకం దక్కింది. పోలీసు విడియోగ్రాఫీ విభాగంలో సైబరాబాద్ పోలీసు విభాగం కానిస్టేబుల్ అనిల్ కుమార్‌కు రజత పతకం దక్కింది. కంప్యూటర్ ప్రోగ్రా మింగ్ విభాగంలో ఎస్‌ఐబిలో ఎస్‌ఐగా పనిచేస్తున్న వెంకటేష్, సిఐ సెల్ హెడ్ కానిస్టేబుల్ విజయ్‌లకు రజత పతకాలు దక్కాయి. యాంటీ సాబోటేజ్ చెకింగ్ విభాగం లో రాష్ట్ర పోలీసు విభాగం ఉమ్మడిగా కాంస్య పతకం దక్కించుకుంది. కాగా పోలీసు డ్యూటీ మీట్‌లో పతకాలు అందుకున్న అధికారులను డిజిపి అంజనీ కుమార్ శు క్రవారం అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో హర్షవర్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ మద్దతు: మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ సంఘం నాయకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. హర్షవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించిన మేరకు సీనియర్ నాయకులతో చర్చించి ఆయనకు మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకు న్నామన్నారు. హర్షవర్ధన్‌రెడ్డి ఉపాధ్యాయ, విద్యా సంబంద సమస్య లపై 20 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ఆయన గెలిచేందుకు మండలి ఎన్నికల పరిధిలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కాంగ్రెస్ నేతలు సమష్టిగా కృషి చేయాలన్నారు.



నిరసన తెలుపుతూ నడకయాత్ర చేస్తున్న సురేందర్

## నా భూమిని ఇప్పించి, న్యాయం చేయండి

### వినూత్న రీతిలో వరంగల్ రైతు సురేందర్ నిరసన

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తన భూమిని తనకు ఇప్పించి తనకు న్యాయం చేయాలని వరంగల్ జిల్లా, పోనకల్ గ్రామానికి చెందిన సురేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు నుండి డీజీపీ కార్యాలయం వరకు భుజాన నాగలి ఎత్తుకుని, ఒక చేత్తో ఉరితాడు పట్టుకుని అర్ధనగ్నంగా నడకయాత్ర చేపట్టాడు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తన భూమిని స్థానిక బీఆర్ఎస్ నేతలు తప్పుడు పత్రాలతో తన తమ్మునికి రాయించారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని డీజీపీని కలిసేందుకు ప్రయత్నిస్తే సెక్యూరిటీ అనుమతించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చెప్పేది వాస్తవమని, ఒకవేళ అబద్ధం అయితే తాను ఏ శిక్షకయినా సిద్ధమేనని తెలిపారు. గవర్నర్, హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర డీజీపీ తన విషయంలో జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని, తనకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

## మిర్చి ధరలు పతనం

### క్వింటాలుకు రూ.10 వేలు పడిపోయిన రేట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మార్కెట్లో మిర్చి ధరలు పడిపోవడంతో తెలంగాణ రైతులకు గిట్టుబాటు కావడం లేదు. గత నెలలో క్వింటాలు 25 వేల రూపాయలు పలికిన ఎండు మిర్చి ధర ప్రస్తుతం భారీగా 10 వేల రూపాయలు తగ్గిపోయింది. దీంతో క్వింటాలు ఇప్పుడు 14 వేల రూపాయల నుండి 17 వేల రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు. గత నెలలో సూపరైన్ వంటి మిరప పంటకు మార్కెట్లో 26 వేల రూపాయలు చొప్పున ధర పలకడంతో దిగుబడి తగ్గినా రేట్లు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఆ ఆశలు పూర్తి స్థాయిలో నెరవేరకుండానే ఇప్పుడు వాటి ధరలు పతనానికి చేరాయి. దీంతో పెరిగిన పెట్టుబడులు, తెగుళ్ల దాడితో నష్టాల్లో ఉన్న తమకు మార్కెట్‌లో ధరలు పడిపోవడం తీవ్ర నష్టాల బారిన పడాల్సివస్తోందని రైతాంగం ఆందోళన చెందుతోంది. ఇందువల్ల కనీసం పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది. కాగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చు తదితర వాటి నిమిత్తం ఎకరానికి లక్ష రూపాయలకు పైగా రైతులు మిర్చి పంట సాగుకు పెట్టుబడి పెట్టారు. గత ఏడాది ఎకరానికి 20 నుండి 25 క్వింటాళ్ల వరకూ దిగుబడి రాగా ఈసారి తామరపురుగు, ఆకుముడత తదతర తెగుళ్ల కారణంగా ఎకరానికి 2 నుండి 10 క్వింటాళ్లకే పరిమితమైంది. దీనికి తగినట్లుగా ప్రస్తుతం మిరపకు దాదాపు 10 వేల రూపాయలు తగ్గడంతో ఈ ధరకు అమ్మితే పెట్టుబడులు కూడా రావడం లేదని కన్నీటి పర్యాంతమవుతున్నారు. కాగా తక్కువ ధరలకు మిర్చిన అమ్మేందుకు ఇష్టపడని రైతులు వాటిని శీతలగిడ్డంగుల్లో నిల్వ ఉంచుతున్నారు. ఇందుకు రవాణా ఖర్చులతో సహా నిల్వ నిమిత్తం క్వింటాలుకు 180 రూపాయల నుండి 225 రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి ఉంటున్నట్లు పలువురు రైతులు అంటున్నారు. ఈ విధంగా నిల్వ చేసిన మిర్చిని 11 నెలల లోపు అమ్ముకోనట్లయితే మరో ఏడాదికి రైతులు మళ్లీ సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని అంటున్నారు.

## సిఎం పుట్టినరోజు.. ట్రాన్స్‌కోలో రక్తదాన శిబిరం

- పాల్గొన్న ఇంధన ప్రత్యేక సిఎస్ సునీల్‌శర్మ, సిఎండి ప్రభాకర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు దినోత్సవం సందర్భంగా పివి నరసింహారావు మెమోరియలన చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో తెలంగాణ విద్యుత్ సంస్థల అధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ, ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్ రావులు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్‌శర్మ మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంలో ట్రాన్స్‌కో, జెన్‌కో తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమయ్యే వేలాది మంది ప్రజల ప్రాణాలను కచ్చితంగా కాపాడుతుందని చెప్పారు. సిఎండి ప్రభాకర్ మాట్లాడుతూ 24 గంటల నమ్మకమైన విద్యుత్‌ను అందించడంలోనే కాకుండా సమాజ సేవా కార్యక్రమాలను చేపట్టడంలో కూడా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ముందంజలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సక్రమంగా సరఫరా చేయడంలో ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. వ్యవసాయంతో సహా అన్ని వర్గాల వినియోగదారులకు నిరంతరాయంగా 24 గంటల పాటూ విద్యుత్‌ను సరఫరా చేసి విశ్వసనీయను సాధిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో జెఎండి సి శ్రీనివాసరావు, డైరక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితులకు దేశ ఖజానాను దోచిపెడుతోన్న మోడీ

### ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి, ఎంపి సప్తగిరి ఉల్లాక

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలపై చర్చ జరగకుండా బిజెపి ప్రజల దృష్టిని మరలిస్తుందని ఏఐసిసి జాతీయ అధికార ప్రతినిధి, ఎంపి సప్తగిరి ఉల్లక మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి, బొల్లు కిషన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నిజాముద్దీన్‌లతో కలిసి మాట్లాడారు. మోడీ తన స్నేహితులకు దేశ ఖజానా దోచిపెడుతున్నారన్నారు. మోడీ, ఆదానీ కుంభకోణం గురించి ప్రధాన ప్రతిపక్షగా ప్రజల ముందు ఉంచామన్నారు. రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలు పార్లమెంటులో మాట్లాడిన అంశాలపై చర్చ జరగకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. దేశ ఆస్తులపై కొంత మందే గుత్తాధిపత్యం చెలాయి స్తున్నారన్నారు.

ప్రపంచ ధనికుల జాబితాలో 609 స్థానంలో ఉన్న వ్యక్తి 2వ స్థానంలోకి ఎలా ఎగబాకాడో ప్రజలు తెలుసుకోవలాన్నారు. ఆధాని ఆస్తుల కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి ఎందుకు బయపడుతు న్నారన్నారు.

హర్షద్ మెహతా, కేతన్ పరేక్‌ల కుంభకోణం జరిపినప్పుడు పివి నర్సింహారావు, వాజ్‌పేయ్‌లు జేపిపి వేసి విచారణ జరిపారన్నారు. మోడి మిత్రుడు ఆదానీ ప్రపంచ వ్యాప్తంగా షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి షేర్ల కుంభకోణం చేసారన్నారు. ఎల్ఐసి, ఎస్‌బిఐలు కుప్పకూలాయన్నారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, రక్షణ శాఖ, విద్యుత్ వంటి రంగాల్లో ఆదానీకి అనుభవం లేకున్నా లక్షల కోట్ల రూపాయలు కాంట్రాక్టులను ప్రభుత్వం అప్ప గించిందన్నారు. అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థలు పట్టించుకోలేదన్నారు. ఈవిషయంలో ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందన్నారు. సిబిఐ, సెబి సంస్థలతో విచారణ జరిపించాలన్నారు. లేకపోతే దేశవ్యాప్తంగా పోరాటం ఉధృతం చేస్తామన్నారు.

## తొలి అక్రెడిటేషన్ పొందిన టి హబ్ మహబూబ్‌నగర్

### త్వరలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభిస్తాం

### ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** సుమారు 50కిపైగా వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖాన ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ (టీ హబ్)కు రాష్ట్రంలోనే మొదటిసారిగా అక్రెడిటేషన్ రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఏర్పాటు చేసిన టీ హబ్‌కు జాతీయ గుర్తింపు లభించిన సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమానికి మంత్రి హాజరై కేక్ కట్ చేసి మంత్రి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మహబూబ్‌నగర్ దవాఖానలో కేన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలో క్యాన్సర్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు స్థానికంగానే ఆ పరీక్షలు చేయించుకునే అవకాశం లభిస్తుందన్నారు. గతంలో మెడికల్ కళాశాలకు లేక వైద్య విద్య అందకపోవడంతోపాటు సరిపడా వైద్యులు లేక వైద్యం కూడా సక్రమంగా అందేది కాదు. తెలంగాన ఏర్పడిన తర్వాత దాదాపు ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు అవుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు ఇప్పటికే మూడు మెడికల్ కాలేజీలు ప్రారంభం కాగా, త్వరలోనే రెండు జిల్లాలో కూడా ఏర్పాటు కానున్నాయన్నారు. మహబూబ్‌నగర్‌లో 1000పడకల అధునాత సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. స్థానిక టీ హబ్‌లో 3లక్షల21వేల777 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో భాస్కర్, ఆర్ఎంవోలు లక్ష్మన్, ప్రసన్న, టీహబ్ మోడల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, వైద్యులు రఫిక్, అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానాలో సూరింటెండెంట్ రాంకిషన్‌కు కేక్ తినిపిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

## అట్టహాసంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

### విద్యాసంస్థల్లోనూ నిర్వహణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలను నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలతో పాటు.. వివిధ సంస్థల్లోనూ సీఎం కేసీఆర్ 69వ జన్మదినోత్స వ వేడు కలను నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న కొన్ని ప్రైవేటు విద్యా సంస్థల్లోనూ సీఎం జన్మదినోత్స వ వేడుకలను నిర్వహించగా.. ప్రభుత్వ విద్యా సంస్థ ల్లోనూ నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా క్యాంపస్‌లో కేట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అకడమిక్ డైరక్టర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి మహే శ్వర్‌గౌడ్, జనరల్ సెక్రటరీ కిషోర్ బాబుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు భర్తీలు.. గర్భిణులు, బాలింతలకు పిఇటి, పిఎంటిల నుంచి మినహాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీలో హైకోర్టు ఆదేశాల మేరకు అదనపు మార్కులు కలపవడంతో అర్హత ప రీక్షలో విజయం సాధించిన అభ్యర్థుల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పిఈటీ, ఎంపిటీల నుంచి పోలీసు నియామక మండలి తాత్కాలికంగా మినహాయింపును ఇచ్చింది. ఇంతకు ముందు అర్హత పరీక్షలో విజయం సాధించిన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పిఈటీ, ఎంపిటీల నుంచి మినహాయింపు ఇచ్చినట్లుగానే ఇప్పుడు అదనపు మార్కులు కలపడంతో అర్హత పరీక్షలో విజయం సాధించిన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు మినహాయింపును ఇచ్చింది. అయితే దీనికి సంబంధించిన వైద్య పత్రాలను ఈ నెల 28వ తేదీలోపు పోలీసు నియామక మండలికి సమర్పించాలని నియామక మండలి కోరింది. ఈ పత్రాలను సమర్పించిన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు నేరుగా రాత పరీక్షలకు అనుమతి ఇస్తామని, ఇందులో విజయం సాధించిన వారు నిర్ణీత గడువులోగా పిఈటి, పిఎంటి పరీక్షలో విజయం సాధించాల్సి వుంటుందని మండలి పేర్కొంది.

## పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి పాదయాత్ర

### గుడివద్ద మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

**పాలకుర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గకేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరిగే జాతర ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పాదయాత్ర ద్వారా పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులకు సూచనలు చేస్తూ ఇంటింటికి పాదయాత్ర చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం ఉన్న ఇండ్లకు ఫైన్లు వేస్తూ కార్యకర్తలతో కాలినడకన కలియ తిరిగారు. రోడ్లపై చెత్తాచెదారాలు వేయవద్దని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని వ్యాపారస్తులకు, ప్రజలకు జరిమానా విధించాలని సర్పంచ్, కార్యదర్శికి మంత్రి ఆదేశాలు జారీచేశారు.

## సూపర్ ప్రౌడ్ మై సన్!

### హిమాన్షు పాటకు మంత్రి కెటిఆర్ ప్రశంస



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:** తన నాయకత్వ ప్రతిభతో మంత్రి కెటిఆర్ కొడుకు కల్వకుంట్ల హిమాన్షు అందరినీ ఆకట్టుకున్నాడు, తాజాగా తనలో ఉన్న మరో టాలెంట్‌ను ప్రపంచానికి చూపించి ప్రశంసలు పొందాడు.' గోల్డెన్ అవర్' హిమాన్షు రావు ఆలపించాడు. ఈ ఇంగ్లీష్ సాంగ్ ఆలాపనలో హి మాన్షు ఆంగ్ల యాసను ఉచ్చ రించిన తీరు హైలైట్‌గా చెప్పొ చ్చు. అచ్చం జాకబ్ లాసన్‌ను తలపించేలా అత ను ఈ కవర్ సాంగ్ పాడాడు. అయితే, అమెరి కాకు చెందిన గాయకుడు, గేయ రచయిత జాకబ్ లాసన్ ఈ పాటను ఆలపించారు. ఇక తాను పాడిన సాంగ్‌ను హిమాన్షు... గోల్డెన్ అవర్ అండ్ హిమాన్షు కవర్ పేరుతో తన యూట్యూబ్‌లో ఛానెల్‌లో షేర్ చేశారు. కాగా, తన కొడుకు పాట విని మంత్రి కెటిఆర్... మురిసిపోయారు. పాటకు ఫిదా అవుతూ... సోషల్ మీడియాలో 'సూపర్ ప్రౌడ్ అండ్ ఎగ్జయిటెడ్ ఫర్ మై సన్ అంటూ కామెంట్స్ చేశారు. ఐ లవుడ్ ఇట్, హోప్ యు ఆల్ దూ టూ అంటు మెచ్చుకున్నారు. ఇక, పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. పాట విన్న నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. హిమాన్షు పాటపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ప్రశంసలు కురిపించారు. చెవులకు శ్రావ్యమైన స్వరాన్ని వినిపించావు అల్లుడు... చాలా బ్యూటిఫుల్‌గా ఉన్నదని పొడిడారు. సో ప్రౌడ్ ఆఫ్ యూ అల్లుడు అని పేర్కొన్నారు. అంతేకాదు, హిమాన్షు చేసే మరో మ్యూజిక్ కోసం ఎదురుచూస్తున్నట్లు వివరించారు.

## మంత్రి మల్లారెడ్డిపై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:**మంత్రి మల్లారెడ్డిపై కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. కీసర బ్రహోత్సవాల సందర్భంగా ఆయన ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆరోపించింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 9 జిల్లాల్లో కోడ్ అమల్లో ఉండగా కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సిఎం కెసిఆర్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించడంపై ఈసీకి ఫిర్యాదు చేసింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసర రామలింగేశ్వర స్వామి ఆలయ అధికారులు గురువారం ఆటలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డీఓ ప్రారంభించారు. కాసేపటికి అక్కడే ఉన్న మంత్రి మల్లారెడ్డి స్టేజీపైకి ఎక్కి కెసిఆర్‌ను పొగుడుతూ స్పీచ్ ఇచ్చారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని ఆర్డీఓ చెబుతున్నా పట్టించుకోకుండా ప్రసంగం కొనసాగించారు.

అంతేగాక కీసరలో జరుగుతున్నది జాతర అని దానికి ఎన్నికల నియమావళి వర్తించదని చెప్పారు. ఈ క్రమంలో మల్లారెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్... ఆయనపై ఈసీకి ఫిర్యాదు చేసింది. ప్రతి ఎన్నికల్లో కోడ్ ఉల్లంఘించడం మంత్రి మల్లారెడ్డికి పరిపాటిగా మారిందని అందుకే ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరింది.

# పోలింగ్‌కు రెండురోజుల ముందు ట్వీట్లు కూడా నియమావళి ఉల్లంఘనే

### కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఎన్నికలు జరిగే పోలింగ్‌కు రెండురోజులముందు సోషల్‌మీడియా ప్రచారం కూడా ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘించడం కిందకే వస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్‌కు 48 గంటలముందు ప్రచార ఆంక్షలు సోషల్‌మీడియాకు కూడా వర్తిస్తాయని ఈసీ స్పష్టంచేసింది. నిశ్శబ్దకాలంలో ఓట్లు వేయాలని లేదా ఓటర్లను ప్రభావితం చేసేలా ట్వీట్లుచేస్తేఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని వివరించింది. బిజెపని కాంగ్రెస్, సిపిఎంలకు నోటీసులు కూడా జారీచేసింది. తమకు అనుకూలంగా ఓట్లువేయాలని లేదా ఓటర్లను ప్రభావితంచేసినందుకే ఈసీ ఈ నోటీసులు జారీచేసింది. త్రిపురలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన కొద్దిసేపటికే ఈసీ ఈప్రకటనచేసింది. ఈనెల 27వ తేదీ నాగాలాండ్, మేఘాలయల్లో ఎన్నికలు జరగనుండగా వచ్చే ఏడాదిజరిగే సాధారణ ఎన్నికలకు ముందు అన్ని పార్టీలకు ఇది స్పష్టమైన సందేశమని 48 గంటల నిశ్శబ్దకాలంలో ప్రచార ఆంక్షలు సోషల్‌మీడియాకు కూడా వర్తిస్తాయనిప్రవర్తనానియమావళి ఉల్లంఘన కింద పరిణామాలు ఉంటాయని సీనియర్ అధికారులు హెచ్చరించారు. వారి అధికారిక ట్విట్టర్‌ఖాతాలనుంచి చేసనిన ట్వీట్లు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 1951లోని సెక్షన్ 126(1)(బి)ని ఉల్లంఘించినట్లు గుర్తించి బిజెపికి రెండు, కాంగ్రెస్, సిపిఎంలకు ఒక్కొక్కటిచొప్పున నోటీసులు జారీచేసింది. సత్వరమే దిద్దుబాటుచర్యలుచేపట్టాలని 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126(1)(బి)ప్రకారం పోలింగ్‌ముగియడానికి 48 గంటలముందు పోలింగ్‌ప్రాంతంలో సినిమాటోగ్రాఫ్, టెలివిజన్‌లేదా ఎలాంటి ఉపకరణం ద్వారా అన్ని రకాలప్రచారం, ప్రదర్శనలు కూడా నిషేధం. ఈ ఉల్లంగనకు రెండేళ్లవరకూ జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండు శిక్షలు ఉంటాయి. ఈ ట్వీట్‌లు చట్టాన్ని ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. చివరినిమిషంలో




ఓటువేయడానికి పార్టీలు సోషల్‌మీడియాను దుర్వినియోగంచేస్తున్నాయని భావించి ఈసీ చర్యలుచేపట్టడం ఇదే తొలిసారి. సోషల్‌మీడియా ప్రచారంలో తప్పుడు కథనాలపై ఇటీవలే చీఫ్ ఎన్నికలకమిషనర్ రాజీవ్‌కుమార్ ఆందోళన వ్యక్తంచేసారు. ఎన్నికల సమయంలో తప్పుడు వార్తలపై చట్టపరమైన చర్యలకు ఆదేశించాలని ఇసి ఇప్పటికే యోచిస్తోంది. గత ఏడాది రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా సెక్షన్ 126(1)(బి)కింద సోషల్‌మీడియాలో 45 ఉల్లంఘనలు నమోదయ్యాయి. గోవాలో 29, గుజరాత్‌లోఐదు, హిమాచల్‌లో ఎనిమిది, పంజాబ్‌లో మూడు ఉన్నాయి. ట్విట్టర్‌లో 17, ఫేస్‌బుక్ 22, యూట్యూబ్ ఆరు మొత్తం 45 పోస్టులను తొలగించారు.

## సోరోస్‌లాంటి వాళ్లు దేశ ఎన్నికల ఫలితాల్ని నిర్ణయించలేరు

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** బిజెపిని ఎల్లవేళలా విమర్శించే పార్టీగా పేరున్న కాంగ్రెస్..జార్జ్ సోరోస్ విషయంలో మాత్రం పరోక్షంగా బిజెపిని సమర్థించేలా వ్యాఖ్యానించింది.' ప్రధాని మోడీతో లింకయి ఉన్న అదానీ స్కాం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు దారితీస్తుందా..? అనేది పూర్తిగా కాంగ్రెస్, (ఇతర) ప్రతిపక్ష పార్టీలు, మా ఎన్నికల ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. జార్జ్ సోరోస్‌తో జరిగేదేమీ ఉండదు. మా నెహ్రూ వారసత్వం సోరోస్‌లాంటివాళ్లు ఇక్కడి ఎన్నికల ఫలితాల్ని నిర్ణయించలేరని ప్రజలకు హామీ ఇస్తుంద్ది అంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి(ఇన్‌ఛార్జ్ కమ్యూనికేషన్స్) జైరామ్ రమేశ్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత ట్విట్టర్ వేదికగా చేసిన ఈ వ్యాఖ్యలు మన దేశ రాజకీయాల్లో విదేశీయుల జోక్యాన్ని అనుమతించబోమని స్పష్టం చేస్తున్నాయి. అదానీ, హిండెన్‌బర్గ్ అంశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో



విరుచుకుపడుతున్న కాంగ్రెస్..సోరోస్ వ్యాఖ్యల్ని తప్పు పట్టడం గమనార్హం. ఈ విషయంలో బిజెపికి కాంగ్రెస్ మద్దతు ఇస్తున్నదంటూ పలు మీడియా సంస్థలు విశ్లేషిస్తున్నాయి.

## మోడీజీ.. మీ మంత్రులకు ఒక అబద్ధాన్ని ఒకేలా చెప్పేలా ట్రైనింగ్ ఇవ్వండి

### కేంద్ర మంత్రుల్లో కిషన్‌రెడ్డి ఆణిముత్యం

### మంత్రి కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అబద్దాలైనా ఎప్పుడూ ఒకేలా చెప్పెలా కేంద్ర మంత్రులకు శిక్షణ ఇవ్వాలంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడికి మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. కేంద్ర మంత్రులు పచ్చి అబద్దాలు మాట్లాడటం దారుణమని, ముగ్గురు మంత్రులు పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేశారన్నారు. దేశ ఆర్థిక పరిస్థితిపైన, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీడి డైలాగ్ పేరుతో గురువారం దూరదర్శన్ నిర్వహించిన కార్యక్రమంలో నోటికొచ్చినట్లు విమర్శలు చేయడంపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు మెడికల్ కాలేజీల మంజూరు విషయంలో కేంద్ర మంత్రులు ఒకరిని మించి ఒకరు అబద్దాలు మాట్లాడారని, పైగా ఒకే అబద్దాన్ని ముగ్గురు ఒక్కోలా చెప్పారన్నారు. తెలంగాణాకు తొమ్మిది మెడికల్ కళాశాలలు మంజూరు అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారని, అయితే మరో మంత్రి మాన్సుక్ మండవీయ మెడికల్ కాలేజీల కోసం తెలంగాణ నుంచి ఒక్క ప్రతిపాదన రాలేదన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం కేవలం రెండు ప్రతిపాదనలు వచ్చాయని మాట్లాడారన్నారు. ఇలా ఒకిరికి ఒకరు పొంతన లేకుండా అబద్ధపు వ్యాఖ్యలు చేస్తున్నారు. అందరూ ఒక అబద్దాన్ని ఒకేలా చెప్పేందుకు ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా తెలంగాణలో ఉనికిలో లేని తొమ్మిది మెడికల్ కాలేజీలు ఉన్నట్లుగా క్రియేట్ చేసిన కిషన్‌రెడ్డి అపరమేధావి అన్నారు. అంతేకాకుండా ఆయూష్ పేరుతో హైదరాబాద్‌లో గ్లోబల్ మెడికల్ సెంటర్ ఏర్పాటు గురించి కిషన్‌రెడ్డి చేసిన ప్రకటన ఒట్టి బూటకమన్నారు. కేంద్రమంత్రుల అందరిట కిషన్‌రెడ్డి ఆణిముత్యం అన్నారు.

## శ్రీశైలంలో ఎపి జల విద్యుత్ నిలిపివేయాలి

### కృష్ణా వాటర్ బోర్డుకు తెలంగాణ సర్కార్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని, దాన్ని నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ సర్కార్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి మట్టాలు అడుగంటుతున్న నేపథ్యంలో అక్కడ విద్యుత్ ఉత్పాదన జరకుండా చూడాలని అందులో తెలిపింది. శ్రీశైలం ప్రాజెక్టులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా ప్రాజెక్టులోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వేసవి ఫలితంగా ప్రాజెక్టుకు దిగువున సాగునీటి, తాగు నీటి అవసరాలకు రానున్న వేసవికాలంలో తీవ్ర ఇబ్బంది ఏర్పడనుంది. దీనికి తగినట్లుగా వేసవి కాలం ప్రారంభం కాక ముందే భానుడి ప్రభావం అధికంగా ఉండటంతో పాటు, వర్షాలు లేకపోవడం వంటి కారణాలతో శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టాలు అడుగంటుతున్నాయి. ఈ నేపథ్యంలో జల విద్యుత్ ఉత్పత్తిని వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కృష్ణా బోర్డుకు రాసిన లేఖలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా జలాల్లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని వినియోగించుకుందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేసింది. కేటాయింపుల ప్రకారం చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు 615.17 టిఎంసీలు, తెలంగాణకు 316.90 టిఎంసీలు చొప్పున వాటాను కలిగి ఉన్నాయని వివరించింది. గత నెల 25వ తేదీకి ఆంధ్రప్రదేశ్ 542.45 టిఎంసీల నీటిని వినియోగించుకోగా, ఇంకా 59.68 టిఎంసీలు వాడుకునేందుకు అవకాశం ఉందని పేర్కొంది. అదే తెలంగాణ 183.05 టిఎంసీల నీటిని వినియోగించుకోగా ఇంకా 10.20 టిఎంసీల నీరు వాడుకునే వీలుందని వెల్లడించింది. అయితే తెలంగాణకు 123.63 టింఎసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 13.03 టిఎంసీలు కృష్ణా ప్రాజెక్టులో మిగులు ఉందని ఆ లేఖలో పేర్కొంది. కాగా శ్రీశైలం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 34 టిఎంసీలు నీరు అందుబాటులో ఉండగా, నీటిని తోడుకునే కనీస మట్టం స్థాయి 18 టిఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఫేక్‌న్యూస్ ప్రచారానికి ఇజ్రాయెల్ టీమ్ జార్జ్

### ప్రపంచ దేశాలను కలవరపెడుతున్న ఆన్‌లైన్ సంస్థ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** తప్పుడు కథనాలు(ఫేక్‌న్యూస్)ప్రచారంపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చజరుగుతున్నతరుణంలోనే ఇజ్రాయిల్‌కు చెందిన ఒక బృందం భారత్ సహా 30కిపైగా దేశాల్లో ఎన్నికల్లో జోక్యంచేసుకున్నట్లు ఒకఅంతర్జాతీయ అంగ్లపత్రిక సంచలన కథనం ప్రచురించింది. ఎన్నికలను ప్రభావితంచేసేలా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం కోసం ఈ బృందం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొం దించినట్లు వివరించింది. టీమ్‌జార్జ్‌పేరుతో కార్యకలాపాలునిర్వహిస్తున్న ఈ టీమ్ భారత్‌లోకూడా తప్పుడు ప్రచారంచేసింది. గార్డియన్ అనేపత్రికతోపాటు అంతర్జాతీయ జర్నలిస్టుల కన్సార్టియం జరిపిన రహస్య ఆపరేషన్‌లో ఎన్నో నిజాలు బయట పడ్డాయి. ఎన్నికలవేళ సోషల్‌మీడియాలో రాజకీయ పార్టీలు ముమ్మరప్రచారం నిర్వహిస్తాయి.



ఈ క్రమంలోనే ఇజ్రాయిల్‌కు చెందిన ఓ బృందం ఎన్నికల ప్రనచారాన్ని ప్రభావితంచేస్తోందని ఆరోపణలు వచ్చాయి. అడ్వాన్స్‌డ్ ఇంపాక్ట్ మీడియా సొల్యూషన్స్ (ఎయిమ్స్ )పేరిట ప్రత్యేకసాఫ్ట్‌వేర్‌ప్యాకేజిని రూపొందించి ఇప్పటికే దాదాపు 30కిపైగా దేశాల్లోని క్లయింట్లకు అందించిందని సమాచారం. వాటిలో 27 దేశాల్లో వారు విజయవంతమైనట్లు ఆబృందం చెప్పుకుంటోంది. తాల్‌హానన్ అనే 50 ఏళ్ల ఇజ్రాయిల్ మాజీ సైనికుడు ఆధ్వర్యంలో టీమ్‌జార్జ్‌పేరుతోప్రైవేటు కార్యకలా పాలు నిర్వహిస్తోంది. తాము చట్టప్రకారమే వెళుతున్నట్లు కూడా చెప్పింది. 2017లో హత్యకు గురైన జర్నలిస్టు గౌరీ లంకేష్ స్ఫూర్తితో ఫేకన్యూస్ కు వ్యతిరేకంగానే ఈ స్టింగ్ ఆపరేషన్‌నిర్వహిస్తే వాస్తవాలు తెలిసినట్లు జర్నలిస్టుల కన్సార్టియం వెల్లడించింది.

బ్రిటన్, అమెరికా, కెనడా, జర్మనీ, స్విట్జర్లాండ్, మెక్సికో, సెనెగల్, యుఎఇలతోపాటు భారత్‌లోకూడా ఈ తరహా ఫేక్‌న్యూస్‌ప్రచారానికి పాల్పడినట్లు తేలింది. కేంబ్రిడ్జ్ అనలిటికా తరహాలోనే టీమ్‌జార్జి బృందం పనిచేసిందని ఆరోపించింది. 30కిపైగా దేశాల్లో క్లయింట్లకు అందించామని, 27 దేశాల్లో వారు విజయంతం అయినట్లు టీమ్‌జార్జి బృందం ప్రకటించింది. హ్యాకింగ్, దౌర్జన్యం, ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రచారాలే టీమ్‌జార్జి ప్రధాన అజెండా.

## పాతబస్తీలో ఉద్రిక్తంగా మారిన బిజెపి కార్నర్ మీటింగ్

### ఎంఐఎం కార్పొరేటర్‌పై ఎస్సీ, ఎస్‌టి అట్రాసిటీ కేసు

**హైదరాబాద్ (చార్మినార్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం రంనాస్‌పుర డివిజన్ పరిధిలో గురువారం రాత్రి జరిగిన ప్రజా గోస-- భాజాపా భరోసా కార్నర్ సమావేశంపై ఎంఐఎం కార్పొరేటర్, అతని అనుచరులు విరుచుకు పాల్పడటంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బిజెపి సమావేశాన్ని నిలిపి వేయాలంటు అక్కడ ఉన్న కుర్చీలను చెల్లా చెదురు చేశారు. సమాచారం అందుకున్న కాలాపత్తర్ సిఐ బుచ్చయ్య, ఎస్ఐలు అక్కడకు చేరుకుని బిజెపి, ఎంఐఎం నాయకులను సముదాయించారు. మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోకుండ బిజెపి నాయకులను పంపించే ప్రయత్నం చేస్తున్నారంటు బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కాగా కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌లో బిజెపి నాయకులు నందరాజ్, దశరథలక్ష్మీ, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, కో కన్వీనర్ మహేష్, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సాంరెడ్డి సురేందర్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు కౌడి మ హేందర్, టి.ఉమామహేందర్, కె.సురేందర్‌తోపాటు పలువురు బిజెపి నాయకులు కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేశారు. దక్షిణ మం డలం డిసిపి సాయిచైతన్య హామి మేరకు బిజెపి నాయకులు నిరసన విర మించారు. కాగా రంనాస్‌పుర డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ మహ్మద్ ఖాదర్‌పై ఎస్‌సి.ఎస్‌టి అట్రాసిటి కింద కేసు నమోదు చేశామని ఫలక్‌నుమా ఏసిపి షేక్ జహంగీర్ తెలిపారు. కార్పొరేటర్ మహ్మద్ ఖాదర్ అరెస్ట్ అయి విడుదల అయ్యారని ఆయన తెలియజేశారు. ఈ విషయంలో ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ కార్పొరేటర్ ఖాదర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## రాజస్థాన్‌లో కిడ్నాప్

### హర్యానాలో శవాలుగా మారిన వైనం

**భివాని, ఫిబ్రవరి 17:** రాజస్థాన్‌లో బుధవారం అపహరణకు గురయిన ఇద్దరు యువకులు హరియాణాలో శవాలుగా మారారు. ఓచోట బొలెరో వాహనంలో కాలిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాలను గురువారం ఉదయమే పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌లో భరత్‌పూర్‌కు చెందిననసీర్25, జునైద్ 35లను కిడ్నాప్‌చేసినట్లు వారి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదులుచేసారు. భివానిలోని మహీంద్ర బొలెరో వాహనంలో పూర్తిగా కాలిన మృతదేహాలను గుర్తించిన హర్యానా పోలీసులు అవి నసీర్, జునైద్‌లవేననే కోణంలో దర్యాప్తుచేస్తున్నారు. భరత్‌పూర్ ఐజి గౌరవ్‌శ్రీవాత్స వ్‌మాట్లాడుతూ పూర్తిగా కాలిపోయిన రెండు గుర్తుతెలియని మృతదేహాలను కారులో గుర్తించారు. వారు కిడ్నాప్‌నకు గురయిన ఇద్దరు వ్యక్తులేనాకాదా అని నిర్ధారించడానికి మా బృందం కుటుంబసభ్యులతో సంఘటనా స్థలానికి వెళ్లింది. పోస్టుమార్టం డిఎన్ఎ పరీక్షల అనంతరం వారు ఎవరు అనేది నిర్ధారిస్తామని చెప్పారు. ఇద్దరు సజీవదహనం అయ్యారా లేక కారులో మంటలు చెలరేగి చనిపోయారా అనేకోణంలో దర్యాప్తుచేస్తున్నారు. కిడ్నాప్‌కు గురైన ఇద్దరు వ్యక్తులు కుటుంబీకులు వాహనాన్ని గుర్తించారు. ఈ ఘటన వెనుక గోసరంక్షకుల పాత్ర ఉందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జునైద్ గతంలో ఆవుల అక్రమరవాణాకు సంబంధించి ఐదుకేసుల్లో నిందితుడుగా ఉన్నాడని, నసీర్‌కు ఎలాంటి నేరచరిత్రలేదని శ్రీవాస్తవ చెప్పారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,571 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3290 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,62,043 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,430 మంది కోలుకోగా (99.51శాతం) శుక్రవారం ఐదుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 30కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 3 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## ఐఎంఎఫ్‌తో ఒప్పందం కేన్సర్‌కు డిస్ప్రిన్ వాడినట్టుగా ఉంది : పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 17: అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నుంచి ఉద్దీపన ప్యాకేజీ పొందేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం కుదుర్చుకోనున్న ఒప్పందాన్ని ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ తప్పుపట్టారు. ఐఎంఎఫ్ విధించిన షరతులన్నిటికీ తలొగ్గడం సరైంది కాదని విమర్శించారు. క్యాన్సర్ చికిత్సకు డిస్ప్రిన్(ఆస్ప్రిన్) వాటినట్లుగా ఉన్నదని ఖాన్ ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఒప్పందం వల్ల దేశానికి తాత్కాలిక ఉపశమనమేనని, దీర్ఘకాలంలో రుణాల భారం పెరుగుతూనే ఉంటుందని, దాంతో దేశం పెను సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ కీయాలకు తనను దూరం చేయడానికే దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

# యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ 'రానా నాయుడు'

రానా నాయుడుకి సెలబ్రిటీలు, వివాదాలు, గాయాలు పెద్ద విషయం కాదు. కానీ అతని తండ్రి ? అది వేరే కథ.. నెట్‌ఫ్లిక్స్ నుంచి రాబోయే సిరీస్.. రానా –నాయుడు.. ఇండియన్ సూపర్‌స్టార్స్‌లో ఇద్దరు రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి. మొదటిసారిగా తండ్రీ కొడుకులుగా కలిసి నటిస్తున్న హై యాక్ట్రెస్, యాక్షన్ ప్యాక్డ్ రైడ్‌కి సిద్ధంగా ఉండండి అని మేకర్స్ ప్రకటించారు. ప్రసిద్ధి అమెరికన్ సిరీస్ రే డోనేషన్‌కు ఎడాప్టేషన్ అయిన రానా నాయుడు ప్రీమియర్ మార్చి 10న ప్రీమియర్ అవుతుంది.. దీన్ని సుందర్ ఆరోన్ లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించారు. ఇండియా కోసం కరణ్ అన్షుమాన్ రూపొందించారు. ఈసిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సువర్ణ్ ఎస్.వర్మ దర్శకత్వం వహించారు. రానా ఒక అల్టిమేట్ సెలబ్రిటీ పిక్చర్ అయినప్పటికీ అతని తండ్రి నాగతో పెద్ద సమస్యేతో ఉంది. వెంకటేష్ దగ్గుబాటి, ఇంటెన్స్ పాత్రలో మైండ్ బ్లోయింగ్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. అసాధారణ శక్తితో మునుపెన్నడూ చూడని పాత్రలో కన్పించే



సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌ను అందిస్తూ మరింత ఆసక్తిని పెంచారు. అతని పాత్ర చిత్రీకరణ అసాధారణంగా ఉంది. వెంకటేష్ పోషించిన నాగ పాత్ర హైదరాబాద్ తేజ్ ధమకా చాయ్ లాగా ఉంది.. ఫుల్ జోష్ ఫుల్ ఎనర్జీ, నో టెన్షన్.. ట్రైలర్‌ను విడుదల చేయటానికి రానా నాయుడు సిరీస్ తారా గణం వచ్చింది. ఈ కార్యక్రమంలో రానా దగ్గుబాటి, వెంకటేష్, సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియా బెనర్జీ, ఆశిష్ విద్యార్థితోపాటు కరణ్ అన్షుమాన్, సువర్ వర్మ, సుందర్ అరోన్, మోనిక పెర్గిల్, విపి కంటెంట్, నెట్‌ఫ్లిక్స్ ఇండియా పాల్గొన్నారు. భారీ అభిమానుల సందడి, ఉత్సాహం మధ్యం ఈ యాక్షన్ థ్రిల్లర్ మసాలా ఎంటర్‌టైనర్ నుంచి ప్రేక్షకులు ఏం ఆశించారో ఒక గ్లింప్స్ రూపొందించారు. వెంకటేష్ మాట్లాడుతూ, మొదటిసారిగా మా అన్నయ్యగారి అబ్బాయితో కలిసి పనిచేసే అవకాశం లభించినందుకు థ్రిల్‌గా అన్పించిందన్నారు. రానా నాయుడు మార్చి 10న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.. హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో అందుబాటులోకి రానుంది.

# మనతో ప్రయాణించే సినిమా 'సార్': త్రివిక్రమ్ శ్రీనివాస్

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం 'సార్' (తెలుగు), వాతి(తమిళం) , శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ,



సాయి సౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా నటించారు. ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. ఈచిత్రం శుక్రవారం విడుదలైన సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గురువుల గురించి సినిమా తీసిన వెంకీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.. లాక్‌డౌన్ సమయంలో ఈ కథ చెప్పాడని అన్నారు. ఆయన చెప్పిన కథను నమ్మి ధనుష్ ఈచిత్రం చేయటం పట్ల ధన్యవాదాలు అన్నారు. నిర్మాతల్లో ఒకరైన నా భార్య ఈసినిమా చూసి కథగా విన్నపుడు కంటే సినిమాగా చూసినపుడు ఇంకా బాగుందని అని చెప్పిందన్నారు. నేను కూడ ఈసినిమా చూశానని అన్నారు.. నాకు చాలా బాగా నచ్చిందన్నారు. ప్రతి కథకి ఒక ఆత్మ ఉంటుందని, ఈ కథ తాలూకు ఆత్మ ఏంటంటే.. విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపయాలు , డబ్బుతో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉండాలనేది ప్రపంచం మనకి నేర్పితున్న పాఠం అన్నారు. కానీ వాటినే సామాన్య జనాలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారన్నారు. అసలు చదువు ఎందుకు మనిషికి ముఖ్యమంటే ఒక మనిషి జీవన శైలిని మార్చగలిగేది చదువు మాత్రమే అన్నారు. టీచర్, స్టూడెంట్‌కు మధ్య ఉండే రిలేషన్ చాలా పవిత్రమైందన్నారు. మనం ఎంత దూరం ప్రయాణం చేసినా కూడ మన గురువులు మనతోపాటేఉంటారన్నారు.. అలాగే ఈ సార్ చిత్రం కూడ మనతోపాటు చాలాకాలంపాటు ప్రయాణించే సినిమా అవుతుందన్నారు. ఈతరం గొప్ప నటుల్లో ధనుష్ ముందు వరుసలో ఉంటాడని అన్నారు. ధనుష్ మాట్లాడుతూ, 2002లో నా మొదటి చిత్రం విడుదలైందని, ఇపుడు 2023లో నా మొదటి తెలుగు సినిమా విడుదలైందన్నారు. అపుడు ఎలాంటి ఫీలింగ్ కల్గిందో ఇపుడూ అలాంటి ఫీలింగ్ కలుగుతోందన్నారు. ఇది అద్భుతమైన ఎమోషన్స్, మెసేజ్‌తో కూడ సింపుల్ మూవీ అన్నారు. ఒక అర్థవంతమైన సినిమా చేశామని, ప్రేక్షకులు ఆదరిస్తు న్నందుకు ధన్యవాదాలు అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ఈసినిమా విజయం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి, చిత్ర హీరోయిన్ సంయుక్త మీనన్, సంగీత దర్శకుడు థమన్, ప్రముఖ నటుడు సాయికుమార్, సముద్ర ఖని, నటుడు హైపర్ ఆది, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, తదితరులు మాట్లాడారు.


## ప్రతి షోకూ వసూళ్లు పెరుగుతున్నాయి: సూర్యదేవర నాగవంశీ

భారీ అంచనాలతో ఈనెల 17న ఈచిత్రం ప్రారంభమైంది.. తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత సూర్యదేవర నాగవంశీమాట్లాడుతూ, చాలా ఆనందంగా ఉందన్నారు. చిన్నఏరియాల్లో కూడా హౌస్‌ఫుల్ అయ్యాయని అన్నారు. ప్రతి షోకూ వసూళ్లు



పెరుగుతున్నాయన్నారు.. ఒక్క హైదరాబాద్‌లోనే 25 ప్రీమియర్ షోలు పడ్డాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కలిసి మొత్తం 40 షోలు వేశామన్నారు. తమిళంలో కూడ అద్భుతమైన స్పందన వస్తోందన్నారు.ఓవరాల్‌గా ధనుష్ కెరీర్‌లో రికార్డుస్థాయి వసూళ్లు వచ్చే అవకాశముందని అన్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, 2018లో వచ్చిన నా మొదటి చిత్రం తొలిప్రేమ తర్వాత మళ్లీ ఇపుడు అందరి నుంచిఫోన్లు వస్తున్నాయన్నారు. చివరి 15 నిముషాలు ప్రేక్షకులు చప్పట్లు కొట్టారన్నారు. నేను భాగమైన సినిమాకు ప్రేక్షకుల నుంచి ఇంతమంచి స్పందన రావటం గర్వంగా ఉందన్నారు.

vaartha.com



ఫొటో షూట్: షాలినీపాండే

# 'నేను స్టూడెంట్ సార్'..



స్వాతిముత్యం చిత్రంతో ఆకట్టుకున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తన రెండో సినిమా నేను స్టూడెంట్ సార్.. చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబర్2గా వస్తున్న ఈచిత్రాన్ని సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్ అంచనాలను పెంచేసింది.. ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈసినిమా విడుదల తేదీని ప్రకటించారు. మార్చి 10న థియేటర్లలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రధాన తారాగణంతో పోస్టర్‌ను విడుదల చేశారు. బెల్లంకొండ గణేష్‌కు జోడీగా అవంతిక దస్సాని హీరోయిన్‌గా నటించింది.. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు.

# 'పులి మేక'



నేరాలు జరిగినపుడు ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తారు. మరి వారినే ఓ హంతకుడు టార్గెట్ చేసి చంపుతుంటే పోలీసులు ఏం చేస్తారు? భయంకరమైన పనులు చేసే వ్యక్తిని మృగం అంటుంటా.. మృగం లాటి వేషంతో ఓ వ్యక్తి అలాంటి పనులు చేస్తే దాన్నేమనాలి.. అలాంటి మృగంలాంటి మనిషి సిటీలో వరుస హత్యలు చేస్తుంటాడు.. అయితే అతని టార్గెట్ సాధారణప్రజలు మాత్రం కాదు. ఏకంగా పోలీసులే.. తమ డిపార్ట్‌మెంట్ అధికా రులను ఎవరో ఓ వ్యక్తి వరుస హత్యలు చేస్తుంటే పోలీసులు ఏంచేశారు? అనే విషయాలు తెలియాలంటే జీ5లో ఫిబ్రవరి 24న స్ట్రీమింగ్ కాబోతున్న 'పులి మేక' ఒరిజినల్ చూడాల్సిందే అంటున్నారు మేకర్స్.. ఇండియాలో ప్రముఖ ఓటిటి జీ5 తమ ఆడియెన్స్ కోసం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ సహా ఇతర భాషల్లో అపరిమితమైన కొత్తదైన వైవిధ్యమైన కంటెంట్‌న అందిస్తోంది. ఈ ఓటిటి లైబ్రరీలలో ఫిబ్రవరి 24న మరో బెస్ట్ ఒరిజినల్ జాయిన్ కావటానికి సిద్ధమైంది.. కోన ఫిల్మ్ కార్పొరేషన్‌తో జీ5 జాయిన్ అయ్యింది.. లావణ్య త్రిపాఠి, ఆది సాయికుమార్, సిరి హన్మంత్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ రిలీజ్ చేశారు.

# సస్పెన్స్ థ్రిల్లర్.. 'కథ వెనుక కథ'

కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తున్న నిర్మాణ సంస్థ దండమూడి బాక్సా ఫీస్.. ఈ బ్యానర్‌పై రూపొందుతున్న తొలి చిత్రం కథ వెనుక కథ.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధానపాత్రల్లో నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని అవనింద్ర కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతున్న ఈచిత్రంటీజర్‌ను శుక్రవారం ప్రముఖ దర్శకుడు గోపీచంద్ మలినేని రిలీజ్ చేశారు. టీజర్ ఆసక్తికరంగా ఉందని, సినిమా పెద్ద హిట్ కావాలని యూనిట్‌కు అభినందనలు తెలిపారు. 75 సెకన్ల కథ వెనుక కథ టీజర్‌ను గమనిస్తే ఓయంగ్ డైరెక్టర్ మరో పాత్రకు ఓ క్రైమ్ కథను చెప్పటంతో టీజర్‌స్టార్ట్ అవు తుంది.. సిటీ చాలా వరకు మిస్సింగ్ కేసులుగా నమోదు అవుతున్న అమ్మాయిలను ఎవరో హత్య చేస్తుంటారు. ఇంత భయంకరమైన హత్యల ను చేస్తున్న హంతకుడెవరో పోలీసులకు అంతు చిక్కదు. దీంతో వారు కేసును సత్య అనే సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌కు అప్పగిస్తారు. సిటీలో జరుగు తున్న హత్యలకు ఓ వ్యక్తి కారణం కాదని, ఓగ్యాంగ్ కలిసి ఈ హత్యలను చేస్తుందని తెలుసుకుంటారు. నిర్మాత దండమూరి అవనీంద్ర కుమార్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించినట్లు విజువల్స్‌ను చూస్తుంటే తెలుస్తోంది. త్వరలో సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తా మన్నారు.



# 'కోనసీమ థగ్స్' భారీగా విడుదలకు సన్నాహాలు

ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా గోపాల్ దర్శకత్వంలో హ్రిదు హరూన్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం కోనసీమ థగ్స్.. సింహా.ఆర్.కె సురేష్, మునిష్ కాంత్, అనస్వర రంజన్ ఇతర ప్రధానపాత్రల్లో నటించి ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ షిబు తమీన్స్ తనయురాలు రియా షిబు హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై జియోస్టూడియోస్ భాగస్వామ్యంతో భారీస్థాయిలో నిర్మించారు. టాలీవుడ్‌లో అగ్రనిర్మాణ సంస్థ



మైత్రీ మూవీ మేకర్స్ ఇటీవల మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి పేరిట పంపిణీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది.. సంక్రాంతి కి విడుదలై ఘనవిజయం సాధించిన ఆరిచిత్రాలు వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డిలను నిర్మించటమే కాకుండా ఒకే సయయంలో నైజాం ఏరియాలో విడుదల చేసి సంచలనం సృష్టించారు మైత్రీ మూవీ మేకర్స్., ఉత్కంఠ రేపేలా రూపొందిన కోనసీమ థగ్స్ కు సంబందించిన పోస్టర్స్, ట్రైలర్, అమ్మన్ సాంగ్ చూసి ఇంప్రెస్ అయి తెలుగు వెర్షన్‌ను మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ద్వారా అన్ని ఏరియాల్లోనూ రిలీజ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 24న ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో రిలీజ్ కానుంది. కాగా ఈనెల 19న ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించబోతున్నారు.

# వరల్డ్ మ్యూజిక్ టూర్ 2023

ప్రఖ్యాత మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం శ్రీలేఖ సిఇనమా రంగంలో 25 సంవత్సరాలుపూర్తిచేసుకున్న సందర్భంగా 25 దేశాల్లో వరల్డ్ మ్యూజిక్ టూర్2023 మార్చి 17 నుంచి ప్రారంభిస్తున్నారు. ఈసందర్భంగా దీనికి సంబంధించి పోస్టర్‌ను ప్రపంచ ప్రఖ్యాత ఫిల్మ్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ఆవిష్కరించి అభినందించారు. ఈసందర్భంగా శ్రీలేఖ మాట్లాడుతూ, రాజమౌళిగారు పోస్టర్‌ను




ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. ఆయన దర్శకత్వం వహించిన తొలి టెలిసీరియర్ 'శాంతి నివాసం'కు తాను సంగీతం అందించానని గర్తుచేసుకున్నారు. రవి మెలొడీస్ ప్రై.లి. బ్యానర్ ద్వారా ఇన్వెస్టర్ గ్రోవ్స్ ప్రై.లి. సహకారంతో మిడిల్ ఈస్ట్ (ఖతార్) నుంచి మొదలై లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వరకు 25 దేశాల్లో 25 మంది సింగర్స్‌తో కలిసి ఈ మ్యూజిక్ టూర్ జరుగుతుందని శ్రీలేఖ వివరించారు.,

# మార్చిలో 'వీరఖడ్గం'

వివి ప్రొడక్షన్స్ పతాకంపై ఎంఎ చౌదరి దర్శకత్వంలో కె.కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం వీరఖడ్గం.. చరిత్ర శిథిలమైనా, దాని మూలాలు ఎక్కడో ఒక చోట మిగిలే ఉంటాయి. పగ కూడ అంతే . ఒక మనిషిని నాశనం చేయాలని అనుకుంటే ఎన్ని జన్మలైనా సరే దాన్ని సాధించే వారకు మనిషి జీవితం మసి అయినా ఆ శవమే మృతమై వెంటాడుతుంది.. వాస్తవాన్ని వెంటాడుతూ గతం చేసిన యుద్ధమే ఈ వీర ఖడ్గం..ఆధునిక సాంకేతికతో ఈ చిత్రాన్ని రూపొందించారు. తమిళ్ పొన్ను సృష్టి డాంగే తన అందాలతో అలరించింది. సీని యర్ నటులు సత్యప్రకాష్, అనంద్‌రాజ్, తమదైన నటనాశైలితో మెప్పించారు. ఎంఎ చౌదరి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించారు. మార్చి మొదటివారంలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ప్రొడ్యూసర్ కె.కోటేశ్వరరావు తెలిపారు.





# 'ఇన్ కార్' థియేట్రికల్ ట్రైలర్

జాతీయ అవార్డు గెలుచు కున్న నటి, 'గురు' సిని మా ఫేమ్ రితిక సింగ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ఇన్‌కార్.. ఇన్‌బాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై అంజుమ్ ఖురేషి, సాజిద్ ఖురేషి నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రూపొందిన ఈచిత్రంలో సందీప్ గోయత్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ కీలకపాత్రలు పోషిస్తు న్నారు. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందించారు.. ఈసినిమా ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశ్వారు. ట్రైలర్‌లో కాలేజీకి వెళ్లే అమ్మాయిని కిడ్నాప్ చేసి, ఏకాంత ప్రదేశంలో ఆమెపై అత్యాచారం చేయాలని గూండాలి ప్లాన్ చేస్తారు. ఆమె వారి నుంచి పారిపోవటాఇకి ప్రయత్నించినపుడు, వారు ఆమెను తీవ్రంగా గాయపరుస్తారు. ఇలాంటి పిరిస్థితిలోఆమెకు పోరాటం తప్ప మరో మార్గం లేదు.. ట్రైలర్ ఎగ్జయిటింగ్‌గా ఉంది.. రితికా సింగ్ పెర్ఫామెన్స్ చాలా బాగుంది..ఈచిత్రం మార్చి 3న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో థియేటర్లలో విడుదల కాబోతోంది.

# ద్రాక్ష.. ఆరోగ్య రక్ష !

తియ్యనైన ద్రాక్షలో.. విటమిన్లు, మినరళ్లు, యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. నీరు సమృద్ధిగా ఉంటుంది. ఆకుపచ్చ, ఊదా, ఎరుపు రంగుల్లో ఈ పండ్లు లభ్యమవుతాయి. వీటివల్ల ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

- అలసట, ఆకలిగా అనిపించినప్పుడు గుప్పెడు ద్రాక్షపండ్లుతినండి. ఆకలి తీరడంతోపాటు తక్షణ శక్తి లభిస్తుంది.
- కప్పుపండ్ల నుంచి 62 కెలోరీల శక్తి లభిస్తుంది. పిండిపదార్థాలు-16 గ్రా.. మాంసకృత్తులు0.6 గ్రా.. కొవ్వులు 0.3గ్రా.. ఉంటాయి.



- ఈ పండ్లలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. వీటిని తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో ఇన్‌ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు.
- వీటిలోని పొటాషియం నిల్వలు రక్తపోటు పెరగకుండా నియంత్రిస్తాయి.
- పీచు కూడా ఎక్కువే. ఇది కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది.
- ఈ పండ్లలోని విటమిన్-కెతోపాటు, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఖనిజాలు ఎముక ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- గుండె జబ్బులు, కంటి సమస్యలు కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా ఇవి అడ్డుకుంటాయి.
- పండ్లను జబ్బులు, కంటి సమస్యలు కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా ఇవి అడ్డుకుంటాయి.
- పండ్లను జ్యూస్‌లా కాకుండా నేరుగా తీసుకుంటేనే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. పిల్లలకు వీటిని ఇలాగే అలవాటు చేయాలి. 10. నల్ల ద్రాక్షలో కొన్ని రకాల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీతోపాటు వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుని చర్మానికి మెరుపునిస్తాయి.
- ఎండిన ద్రాక్షనే రెసిన్స్ /కిస్‌మిస్ అని పిలుస్తారు. వీటిలోనూ పోషకాలు బోలెడు. చిన్నా, పెద్దా అందరూ తీసుకోవచ్చు. మధుమేహులు వైద్యుల సూచనల మేరకు మాత్రమే తినాలి.
- చిన్నారులకు చాక్లెట్, స్వీట్లకు ప్రత్యామ్నాయంగా వీటిని ఇస్తే ఇష్టంగా తింటారు. ❑

# విభూతి మహాతత్త్వమే శివతత్త్వం

నేటి మహా శివరాత్రి పర్వదినం



జీవుడికి ఏది నిజంగా అవసరమైనదో, ఏది అచరమైనదో, ఏది అమూల్యమైనదో, ఆ స్థానాన్ని స్థాయిని, విభూతిని, యోగాన్ని అందించేవాడు, అందివ్వ గలిగేవాడు పరమశివుడు. విభూతి తత్త్వమే సంక్షిప్తంగా శివత్త్వం. ఇంకో రూపానికి మార్పు చెందలేని, మార్పులేని ఆఖరి అమరత్వ స్థితే విభూతి. అటువంటి స్థితికి జీవుణ్ణి చేరువ చేసేది. చేరవేసేది శివ తత్త్వం.

నిజానికి మనస్సంకల్ప మహా తత్త్వమే అసలైన శివతత్త్వం. అందుకోసం మనం మన మనస్సును 'లయం' చేసుకోవాలి. చేసుకో గలగాలి. 'ఆదిభిక్షువు వాడినేమి కోరేది. బూడిదవచ్చే వాడినేమి అడిగేది. ముఖ ప్రీతి కోరేటి డబ్బు శంకరుడు. ముక్కంటి ముక్కోపి, తిక్క శంకరుడు.' అంటారు సిరివెన్నెల సీతారామశాస్త్రి. నిందా పూర్వకంగా మహాశివుని తత్త్వాన్ని చెప్పే శివస్తుతి ఇది. శివుని తత్త్వానికి మనల్ని దగ్గర చేసే మహోత్కృష్టమైన హిందూ పర్వదినం మహా శివరాత్రి. చాంద్రమానం ప్రకారం మహాశివరాత్రి మాఘమాసంలో బహుళ చతుర్దశి నాడు అవుతుంది. మనసుకి కూడా చంద్రునికి ఉన్న 16 కళలు ఉంటాయి. బహా శివరాత్రి చతుర్దశి కాబట్టి 15 కళలు లీనమైపోయి ఒక్కకళ మాత్రమే మిగిలి ఉంటుంది. భగవత్ చింతన చేత మిగిలి ఉన్న ఆ ఒక్క కళను కూడా. సాధన ఎక్కువగా చేసి మనోనిగ్రహం ఫలించి దైవాన్ని మనం చేరుకోగలం. మనసులోని కల్మషం తొలగించుకోవటం ద్వారా 'శవాన్ని' 'శివం'గా మార్పు కోవాలనేదే మహాశివరాత్రి సందేశం. మార్చుకోవటానికి చేసే ప్రయత్నానికి సార్ధకత చేకూర్చేది మహా శివరాత్రి మహత్యం. దైవత్తంలో లీనం అవడం కోసం దైవ చింతన చేయటమే మహాశివరాత్రి పర్వదినాన మనందరి కర్తవ్యం. మహా శివరాత్రి నాడు శివుడు లింగాకారంగా ఆవిర్భవించాడని శివ పురాణం చెబుతోంది. లింగం సృష్టికి సంకేతం. బ్రహ్మము యొక్క చైతన్య ఫలిత సంకేత రూపమే లింగం. లింగం ఏదీ తనలో దాచుకోదు. ఏదీ తనతో ఉంచుకోదు. అన్నింటినీ వదిలించుకుంటుంది. అందుకే లింగం జీవిత లక్ష్యాన్ని సూచిస్తుంది. మహాశివరాత్రి మంగళకరమైన రాత్రి, చీకటిలో 'మంగళకరం' ఏమిటి? ఎలా ఉండగలుగుతుంది? గాఢమైన అజ్ఞానంలో జ్ఞానాన్ని మేల్కొలుపు చేసుకోవడమే మంగళకరం. మేల్కొవటమే మంగళకరం. త్రిమూర్తి తత్త్వాన్ని ఏకత్వం కావించుకున్నప్పుడే మానవత్వం మంగళతత్త్వం అవుతుంది. మహా శివరాత్రి రోజున ప్రధాంగా మారేడు దళాలను శివుడికి సమర్పణ చేస్తాం. రోజంతా ఉపవాసం చేసి రాత్రంతా జాగరణ చేస్తాం. జాగరణం అంటే ఏదో రకంగా రాత్రంతా మెలుకువ ఉండటం కాదు. ప్రకృతిలో నిద్రాణంగా ఉన్న శివశక్తిని శివపూజ, అభిషేకాలు, అర్చనలు, శివలీలా కథా పారాయణాలతో, భజన లీలా శ్రవణాదులతో రాత్రంతా మేల్కొలిపి, సర్వాన్ని శివ స్వరూపంగా భావించి దర్శించుటయే నిజమైన జాగరణం.

శివపూజలో సాయుజ్యం, శివ భజనలో సామీప్యం, శివుని విషయాలు ప్రసంగించడంలో సాలోక్యాన్ని, శివధ్యానంలో సారూప్యం సిద్ధిస్తాయని ఆది శంకరాచార్యులు చెబుతారు. ఈ నాలుటింటిని సాధించుకోవటానికి మనం చేసే ప్రత్యక్ష సాధనే శివరాత్రి జాగరణం. శివస్తోత్రాలన్నింటిలో 'ఓం నమశ్శివాయ' పంచాక్షరీ మంత్రం అత్యున్నతమైనది. ఈ మంత్రాన్ని మహా శివరాత్రినాడు పఠిస్తే శివ సాయుజ్యం ప్రాప్తిస్తుందనీ శాస్త్రాలు చెబుతున్నాయి. ఇక రుద్రాభిషేకం. మనసులోని మలినాన్ని తొలగించు కోవటమే 'రుద్రాభిషేకం' పరమార్థం. ఒక వేటగాడు జీవనోపాధి కోసం వేటకి వెళ్ళేడు. రోజంతా ఏ జంతువూ దొరకలేదు. రాత్రి కూడా ఓ మారెడు చెట్టుపైకి ఎక్కి కూర్చున్నాడు. జంతువుల కోసం చూస్తున్నాడు. అతడికి తెలియక పోయినా అతడు చెట్టుపైనుంచి రాల్చిన బిల్వ పత్రాలన్ని క్రిందన స్వయంభువుగా ఉన్న శివలింగంపై పడ్డాయి. ఆ కారణంగా ఆ వేటగాడు స్వర్గప్రాప్తిని ముక్తిని పొందుతాడు. ఇది మహాశివరాత్రి మహత్యాన్ని చెప్పే మహాశివరాత్రి వ్రతకథ.

శివుడుని శంకరుడు అని కూడా అంటాం. 'శం' అనగా చిదానందం, ఆత్మానందం వగైరా. 'కర' అనగా అందించేవాడు అని అర్థం. ఆత్మానం దాన్ని, చిదానందాన్ని, సచ్చిదానందాన్ని, అద్వైతానందాన్ని, బ్రహ్మానందాన్ని ఇత్యాది సమస్త ఆనందాలను అందించే వాడు శంకరుడు. సకల ఐశ్వర్య స్వరూపుడు శివుడు. 'శివుడ్ని' ఈశ్వరుడు అని కూడా అంటాం. క్షీర సాగర మధనం



సమయంలో హాలాహలం ఉద్భవించింది. ఆ హాలాహలాన్ని తన యోగ శక్తి చేత తన గొంతులో బందీ చేస్తాడు శివుడు. ఫలితంగా గొంతులో మచ్చ ఏర్పడింది. కంఠం నీలంగా మారిపోయింది అందుకనే ఆయన్ని నీలకంఠుడు అని కూడా పేలుస్తాం. హాలాహలం మ్రింగిన వేడిని శివుడు తట్టుకోవడానికి, శివునికి నిరంతరంగా అభిషేకం చేయాలి. ఇది-పురాణాల ఆధారంగా మహాశివరాత్రి మరో కథ. శివరాత్రులు ఐదు రకాలని స్కంద పురాణం చెబుతోంది. ప్రతి రోజు రాత్రి పూట చేసే శివారాధనను నిత్య శివరాత్రి. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి శివార్చన కోసం నిర్దేశించిన రాత్రిని పక్ష శివరాత్రి. ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రిని మాస శివరాత్రి అంటారు. నాలుగవది మహాశివరాత్రి. ఇక ఐదవ శివరాత్రి యోగ శివరాత్రి. యోగి అయిన వాడు తన యోగబలంచేత యోగ నిద్రలోనికి వెళ్ళే రాత్రిని యోగ శివరాత్రి అంటారు. శివరాత్రి నాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కొన్ని పద్ధతులు ఉన్నాయి. రాత్రి జాగరణ చేస్తూ మొదటి జాములో పాలతో అభిషేకించి పద్మాలతో పూజేసి పెసరపప్పు బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్రి పఠనం బరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం చేసి తులసీ దళాలతో అర్చన చేసి పాయసం నైవేద్యంగా పెట్టే యజుర్వేద మంత్ర పఠనం చేస్తారు. మూడో జాములో నేతితో అభిషేకించి మారేడు దళాలతో అర్చించి నువ్వుల పొడి కలిపిన తినుబండారాలను నివేదిస్తారు. సామవేద మంత్ర పఠనం చేస్తారు. నాలుగోజాములో తేనెతో అభషేకం చేసే నలల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అధర్వణ వేద పఠనం చేస్తారు. పైన చెప్పిన



విధంగా అభిషేకాలు చేసే శక్తి లేని వారు అభిషేకం చేస్తున్నప్పుడు శివ దర్శనం చేసుకున్నా పుణ్యమే అని చెబుతారు. నాలుగో జాము ముగిసక ఉదయం శివుడిని ఊరేగిస్తారు. ఎవరైనా ఏ కారణం చేతనైనా ఆలయాలకు వెళ్లి, శివ దర్శనం చేసుకోలేకపోయిన వారు.

ఈ ఊరేగింపును చూసి పుణ్యం పొందే భాగ్యం కలుగుతుందనే ఓ సామాజిక అంతర్థాం ఈ ఊరేగింపు వెనుకదాగి ఉంది. దేవపూజలు పగటి సమయంలో జరగడం ఆనవాయితీ. అయితే శివారాధన మాత్రం రాత్రిపూట జరగడానికీ ఓ కారణం చెబుతారు. పూర్వ ఒకసారి ప్రళయం వచ్చినప్పుడు అంతా కటిక చీకటిగా మారి పోయింది. లోక కల్యాణం కోసం అప్పుడు పార్వతీదేవి శివుని కోసం తపస్సు చేసింది. పార్వతీదేవి చేసిన తపస్సును మెచ్చిన శివుడు ఆ చీకటిని పోగొట్టేడు. మళ్లీ మామూలుగా రాత్రి పగలు ఏర్పడేలా చేశాడు. దాంతో జీవులన్నీ ఎంతో ఆనందించేయి. అప్పుడు పార్వతీదేవి తాను చేసినట్టే రాత్రివేళ శివునికి పూజలు చేసిన వారికి సర్వ సుఖాలు అనుగ్రహించాలని శివుడిని కోరుతుంది. శివుడు అందుకు అంగీకరించేడు. పార్వతీదేవి చేసి శివారాధనకు గుర్తుగా ఆనాటి నుంచి మహా శివరాత్రి పర్వదినం, రాత్రి శివారాధన ప్రారంభమయ్యేయి అనేది ఓ కథ. మొత్తంగా శివత్వాన్ని, అందించే, శివ తత్త్వము దరికి చేర్చే అతి విశిష్టమైన మహూత్కృష్టమైన పర్వదినం మహాశివరాత్రి. సకల ఐశ్వర్యాలను అందించే శివత్వాన్ని అర్థం చేసుకుందాం. అమరత్వాన్ని అందించే శివ తత్త్వాన్ని అవగతం చేసుకుందాం అనుభవిద్దాం.

**- రమాప్రసాద్ ఆదిభట్ల**

# భిన్నమైన క్రీములే సరిపోవు !

చర్మ సంరక్షణ ప్రక్రియ (స్కిన్ కేర్ దొటీన్)లో భాగంగా పగలు, రాత్రి భిన్నమైన క్రీములను రాస్తుంటాం. ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించడంలో భాగమే ఇదంతా! మరి. దిండు గలీబుల సంగతేంటి? దీనికి దానికీ సంబంధమేంటనుకుంటున్నారా? చాలా ఉంది.



- పడుకున్నప్పుడు ముఖ చర్మం అంటి పెట్టుకొనేది దిండు గలీబునే. ప్రతి రోజూ మార్చం. కాబట్టి, ముందు రోజు ముఖం మీది క్రీములు, తలలోని నూనె, దుమ్ము, చెమట వంటివన్నీ చేరేది దిండు మీదకే ! రోజుల తరబడి మార్చకపోతే సూక్ష్మక్రిములూ చేరతాయి. ఫలితమే యాక్నే, అలర్జీలు.
- దుస్తులు, పక్కదుప్పట్లు మృదువుగా, సువాసనలతో నిండాలని ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్స్ వాడు తున్నారా? వాటిల్లో ఉండే రసాయనాలు చర్మానికి చేటు చేస్తాయంటున్నారు నిపుణులు.
- ఎక్కువ కాలంల మన్నుతాయి. మెత్తగా ఉంటాయని కాటన్‌వే ఉపయోగిస్తారు చాలామంది. అయితే ఇవి కురులకు చేటు చేస్తాయట. వెంట్రుకల చివర్లు చిట్లడం, తెగడానికి కారణమవుతాయట. ముఖాన్నీ పొడిబారేలా చేస్తాయి. కాబట్టి, సిల్క్ రకాలు ఎంచుకోమంటారు.
- దిండ్లనూ ఏళ్లపాటు వాడకూడదు. వాటిలోపలికి దుమ్ము చేరడంతోపాటు సూక్ష్మజీవులకూ ఆవాసంగా మారతాయి. కాబట్టి, గలీబులు మార్చడమే కాదు. దిండ్లనూ తరచూ మార్చాలి. లేదంటే చర్మమే కాదు.. రోగనిరోధకత పైనా దుష్ప్రభావం పడుతుంది.

అందుకే రాత్రులు నాణ్యమైన క్రీములు వాడటమే కాదు. చర్మానికి అతి దగ్గరగా ఉండే దిండు, గలీబుల సంగతీ గమనించుకుంటూ ఉంటేనే అందం సంరక్షణ పరిపూర్ణమైనట్టు! ❑

## చెలి చిట్కా



పాలలో మీగడ ఎక్కువగా రావాలంటే కాయడానికి ముందు పాలగిన్నెను చల్లటి నీటిలో ఉంచండి.

# చిరు ధాన్యాల లడ్డు

**కావాల్సినవి ...**

కొర్రెలు,రాగులు, సజ్జలు, అరికలు, సామలు, పెసరపప్పు, బార్లీ, తగినన్ని, తురిమిన బెల్లం, యాలకుల పొడి, నెయ్యి, జీడిపప్పు.

**తయారీ ....**

ముందుగా స్టౌపై ఒక ప్యాన్ పెట్టి.. అందులో నెయ్యి వేడి చేసి జీడిపప్పును దోరగా వేయించుకోవాలి. ఇప్పుడు మరో ప్యాన్‌లో కొర్రలు, రాగులు, సజ్జలు, అరికలు, సామలు, పెసరపప్పు, బార్లీలను ఒకదాని తర్వాత ఒకటి విడివిడిగా వేయించుకొని చల్లార్చుకోవాలి. ఆపై వీటన్నింటినీ కలిపి మిక్సీలో వేసి మెత్తటి పొడిలా మిక్సీ పట్టుకోవాలి. ఆపై దీనిలో తురిమిన బెల్లం కూడా వేసి మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక వెడల్పాంటి గిన్నెలోకి తీసుకొని.. ఇందులో వేయించిన జీడిపప్పు, కరిగించిన నెయ్యి, యాలకరుల పొడి వేసి కలుపుకోవాలి. అరచేతులకు నెయ్యి రాసుకుంటూ ఈ మిశ్రమాన్ని లడ్డూల మాదిరిగా చుట్టుకోవాలి. ఇలా తయారైన లడ్డూలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకుంటే 2-3 వారాల పాటు నిల్వ ఉంటాయి. ❑



# బ్రాంకైటిస్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఇది చిన్న పిల్లల్లో కన్పించే శ్వాసకోశవ్యాధి. ఇది శ్వాసకోశ నాళాలు (బ్రాంకియల్ ట్యూబ్స్)కి వచ్చే ఇన్ఫెక్షన్ మరియు వాపు అని చెప్పవచ్చు. 1808లో బ్రిటిన్ వైద్యుడు చార్లెస్ బాధమ్ దీనికి బ్రాంకైటిస్ అని పేరు పెట్టాడు. ఇది పిల్లల్లో డిసెబుల్ డిస్ ఆర్డర్‌గా అభివర్ణించాడు.

**రకాలు : అక్యూట్ బ్రాంకైటిస్ :** దీన్నే షార్ట్‌టర్మ్ బ్రారకైటిస్, ఛాతీ జలుబు, తీవ్రమైన శ్వాసకోశ నాళికల జబ్బుగా వ్యవహరిస్తారు. ఇది గాలిద్వారా, డైరక్ట్‌గా, దగ్గినప్పుడు, పిల్లలకి దగ్గరగా ఉన్నప్పుడు 5% మందిలో కన్పిస్తుంది. ఇది మళ్ళీ రెండు రకాలు.

ఎ. వైరల్ అక్యూట్ బ్రాంకైటిస్ : ఇది 90% వైరస్ ఇన్ఫెక్షన్స్ (రైనోవైరస్, ఇన్‌ఫ్లుయెంజా, కొరనా మొదలైనవి) వల్ల వస్తుంది. వ్యాధిలక్షణాలు 7-10 రోజులుంటే దగ్గు మూడు వారాల దాకా ఉంటుంది. ఇది అంటు వ్యాధిగా, ఉన్నట్టుండి, ఎపిడమిక్‌గా వచ్చే అవకాశముంది.

**బాక్టీరియల్ అక్యూట్ బ్రాంకైటిస్:** ఇది 10% మందిలో మైకోప్లాస్మా న్యూమోనియా, పెర్టూసిస్, పొగాకుపొగ, దుమ్ము, వాయు కాలుష్యం వల్ల రావడంతో దీన్నే బాక్టీరియల్ అక్యూట్ బ్రాంకైటిస్ అంటారు. ఇది ఒక్కోసారి ఎటువంటి చికిత్స లేకున్నా దానంతట దే తగిపోతుంది.

**క్రానిక్ బ్రాంకైటిస్:** దీన్నే లాంగ్ టర్మ్, ఉత్సాదక దగ్గు, దీర్ఘకాలిక దగ్గు అని వ్యవహరిస్తారు. శ్వాస కోసశ వాహికలోని వాపు, ఇన్ఫెక్షన్స్ వల్ల శ్వాసకోశ నాలాలు సన్నబడి బిగదీసుకొని పోవడం వల్ల ఊపిరి సరిగా అందక, కఫం ఎక్కువగా చేరడం వల్ల ఊపిరితిత్తుల పనితీరులో క్షీణత ఉంటుంది. సల్ఫర్ డయాక్సైడ్ నత్రజని వాయువులెక్కువై శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేయడం వల్ల ఆయాసం, పిల్లికూతలు, దగ్గు కఫం వంటి లక్షణాలు సంవత్సరానికి 2-3 నెలలుండి వరుసగా 2-3 సంవత్సరాలు కనిపిస్తుంది. నాల్గు వారాల పైన వ్యాధి లక్షణాలుంటే దాన్ని క్రానిక్ బ్రాంకైటిస్ అంటారు. శీతాకాలంలో పిల్లల్లో బ్రాహైటిస్ లక్షణాలు కన్పిస్తాయి.

**కారణాలు :** చల్లని వాతావరణం, తేమ, దుమ్ము, ధూళి, పొగ రసాయనాలు, వాయు కాలుష్యం, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్, న్యూమోనియా, సిగరెట్స్ త్రాగే కుటుంబీకులు, పెంపుడు జంతువులు, ఎలర్జీలు, గాలి వెలుతురు లేని ఇండ్లు, జనసమర్థ్యమున్న ప్రాంతాలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలు, వైరల్ ఇన్ఫెక్షన్స్ టాన్సిలైటిస్, ఎడినాయిడ్స్, నాసల్ పాలిప్స్ ఉన్నవారిలో బ్రాంకైటిస్ వచ్చే అవకాశముంది.



**వ్యాధి లక్షణాలు :** పొడి దగ్గు నిరంతరం బాధపెడుతూ రాత్రిళ్ళు ఎక్కువై కఫంతో ఆకుపచ్చ లేదా పసుపు పచ్చగా రావడం. వికారం, వాంతులు , ఆకలి లేకపోవడం, నీరసం, తలనొప్పి, వళ్ళు నొప్పులు, ముక్కు కారడం, ముక్కులు మూసుకొని పోవడం, ఛాతీనొప్పి, ఛాతీలో అనీజీ అలసట, జ్వరం, చలి, గాలి పీల్చికూతలు, ఆయాసం, ఊపిరి ఆడకపోవడం, గొంతునొప్పి, నడుం, కండరాల నొప్పులుంటాయి. ఎక్కువ దూరం నడవలేకపోవడం వంటి లక్షణాలుంటాయి.

**రిస్క్ ఫ్యాక్టర్స్ :** క్రానిక్ సైనసైటిస్, ఎలర్జీస్, ఆస్త్మా, టాన్సిలైటిస్, ఎడినాయిడ్స్, పొగ, వాయుకాలుష్యం, కోరింతదగ్గు, పోషకాహార లోపం, పొగమంచు, తేమ, చల్లని వాతావరణం, స్మోకర్స్, జన సమర్థ్యమున్న ప్రాంతాల్లో ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** న్యూమోనియా ఆస్త్మా, క్రానిక్ బ్రాంకియోలైటిస్, ఎంఫీసీమా, సిబిపిడి వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** రక్త పరీక్షలు, కఫ, పరీక్ష, ఎక్స్ రే, ఊపిరితిత్తుల పనితీరుని పరీక్షించే స్పైరోమెట్రి ఆక్సిమెట్రి ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు చికిత్స :** 70% మంది అవసరం లేని ఆంటి బయాటిక్స్ వాడుతుంటారు. పారసిటమాల్, నాన్ స్టిరాయిడ్ ఆంటి ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్, ఇన్‌హేలర్స్ వాడుతుంటారు. 10-15 నిమిషాల పాటు హెర్బల్ ఆయిల్స్ నూనెమర్ధన, విశ్రాంతి, యూకలిప్టస్ ఆయిల్ పీల్చడం, ఆవిరి పట్టడం, మంచిది. బి1, బి2, సి, ఎ విటమిన్స్ ఆహారం, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని, ద్రవ పదార్థాల్ని, గంజి, చికెన్ వెజిటబుల్ సూప్స్ వాడడం మంచిది. చేతులు పరిశుభ్రత ముఖ్యం, పెంపుడు జంతువులకి, శరీరానికి సరిపడని వస్తువులకి దూరంగా ఉండాలి. దుమ్ము, ధూళి, కాలుష్యాం, తగలకుండా ఫేస్‌మాస్క్ ధరించడం మంచిది. జన్యు లోపాలు, దీర్ఘకాలిక బ్రాంకైటిస్‌తో బాధపడేవారు వైద్య సలహాలు పాటించాలి.

**హోమియో చికిత్స :** లొబీలియా ఇపికాక్, కార్బొవెజ్, ఆంటిమ్ టార్ట్, కాలీకార్బ్, ఆర్స్ ఆల్ , బ్రయోనియా, ఫాస్ఫరస్, స్పాంజియా మందుల్ని వైద్యుల సలహా మీద వాడవచ్చు. ❑

ఆరోగ్య భాగ్యం

# శిక్షించినా మారకపోతే..

కొంత మంది పిల్లలను మాట వినడం లేదని కఠినంగా శిక్షస్తుంటారు తల్లిదండ్రులు. పిల్లలు చేసిన పొరపాటును మళ్లీ మళ్లీ చేస్తుంటారు. తనలో మార్పు తేలేక వేదనకు గురవుతారు. శిక్షించినా కొందరు పిల్లల్లో మార్పు రాకపోవడానికి కారణాలు అనేకం అంటున్నారు మానసిక నిపుణులు.



సహవిద్యార్థులతో కొందరు పిల్లలు తరచూ గొడవపడతారు. తోటిపిల్లల పెన్సిల్, పెన్ వంటి వస్తువులను ఇంటికి తీసుకొచ్చేస్తారు. హోంవర్క్ పూర్తిచేయకుండానే చేశామంటారు. చిన్న చిన్న విషయాలకే అబద్ధాలు చెబుతుంటారు. దీంతో పిల్లలను మంచి మార్గంలో నడిపించడానికి తల్లిదండ్రులు చేయిచేసుకొంటారు. బెదిరిస్తారు. నయానాభయానా మార్చడానికి ప్రయత్నిస్తారు. కొందరు పిల్లలు భయపడి దారిలోకి వచ్చినా, మరికొందరు మాత్రం అలాగే ప్రవర్తిస్తుంటారు. క్రమేపీ ఏ శిక్షకూ భయపడరు. పెద్దల పట్ల పూర్తి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తారు.

**తమవైపు.....** పిల్లల ప్రవర్తనకు ఇంటివాతావరణం, తల్లిదండ్రుల వేవహారశైలి, స్నేహిుల ప్రభావం వంటివి కారణాలవుతాయి. ఇంట్లో పెద్దల ప్రవర్తన, అమ్మానాన్నల అనుబంధం, వారు చూపించే ప్రేమ వంటివన్నీ చిన్నారులు గమనిస్తారు. తాము ప్రేమరాహిత్యానికి గురవుతున్నట్లు గుర్తించినా, పెద్దవాల్లు తమకు సమయాన్ని కేటాయించకపోయినా.. ఆ పనికి మనసులు గాయపడతాయి. తల్లిదండ్రులు కోరినట్లు తాము ఉండకుండా, వారి ఏకాగ్రతను తమవైపు తిప్పుకొనే ప్రయత్నాలు మొదలుపెడతారు. ఏదోలా ప్రత్యేకంగా కనిపిస్తేనే వారు తమను చూస్తారని భావించి తమకు నచ్చినట్లు నడుచుకోవడం మొదలు పెడతారు.

**మార్పు.....** చిన్నారులకు వీలైనంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. స్కూల్ లేదా స్నేహితుల గురించి రోజూ పిల్లలతో మాట్లాడాలి. వారు చెప్పేది పూర్తిగా వినాలి. అప్పుడే వారి సంతోషాలు, సమస్యల గురించి తెలుసుకోవచ్చు. కొన్ని సార్లు తరగతిలో పాఠ్యాంశాలను పిల్లలు అనుసరించలేకపోవచ్చు. మరికొన్ని సార్లు ఉపాధ్యాయులు, సహ విద్యార్థుల నుంచి అవహేళనలు ఎదుర్కోవచ్చు. ఇవన్నీ తెలియాలంటే పిల్లలతో పెద్దవాళ్లు స్నేహం చేయాలి. సమస్యలను పరిష్కరించుకోవడం నేర్పాలి. కష్టం వస్తే చెప్పుకోవడానికి స్నేహితుల్లా అమ్మానాన్న ఉన్నారనే భరోసాను వారి మనసులో నింపగలిగితే చాలు. శిక్షించాల్సిన పని ఉండదు. వారి ప్రవర్తనలో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే శిక్షించడమే పరిష్కారమని భావించకూడదు. వారెందుకలా చేశారో అనునయంగా అడిగి తెలుసుకోగలగాలి. విషయం పట్ల అవగాహన కలిగించాలి. మెల్లగా దారిలోకి తేవాలి. ❑

# ఆసీస్‌కు వణుకుపుట్టించిన భారత్ బౌలర్లు




## 263 పరుగులకే ఆలౌట్ అయిన కంగారూలు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరుగుతున్న రెండో టెస్టులో భారత బౌలర్లు విజృంభించారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ కనీసం మూడు సెషన్లుకూడా బ్యాటింగ్ చేయలేక 263 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 81 పరుగులుచేసాడు. 125 బంతుల్లో 14 ఫోర్లు, ఒకసిక్స్‌చేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. పీటర్ హ్యాండ్స్‌కబ్ 72 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 142 బంతుల్లో తొమ్మిది ఫోర్లుకూడా బాదాడు. అర్ధసెంచరీసాధించి చివరివరకూ ఒంటరిపోరాటంచేసాడు. భారత బౌలర్లలో మహ్మద్‌షమీ నాలుగు వికెట్లు తీస్తే రవిచంద్రన్ అశ్విన్ రవీంద్రజడేజా మూడేసి వికెట్లు తీసారు. ఆస్ట్రేలియా ఆలౌట్ తర్వాత ఫస్ట్ ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ జట్టు శుక్రవారం ఆటముగిసేసమయానికి 21/9తో నిలిచింది. క్రీజులో రోహిత్‌శర్మ 13 పరుగులుచేసాడు. 34 బంతుల్లో ఒక ఫోర్‌కూడా ఉంది. కెఎల్‌రాహుల్ నాలుగు పరుగులేచేసాడు. భారత జట్టు ఇంకా 242 పరుగులు తొలి ఇన్నింగ్స్‌లో వెనకబడి ఉంది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్‌కమిన్స్ మరో ఆలోచనలేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గత వారం నాగ్‌పూర్ టెస్టులో నిరాశపరిచిన డేవిడ్ వార్నర్ 15 పరుగులుచేసాడు. 44 బంతుల్లో మూడు ఫోర్లుకూడా ఉన్నాయి. ఈరోజు పట్టుదలతో క్రీజులో నిలిచాడు. కానీ మహ్మద్‌షమీ మరోసారి రౌండ్‌ది వికెట్ ప్లాన్‌తో ఆతడిని మళ్లీ బోల్తా కొట్టించేసాడు. ఆ తర్వాత వచ్చిన మార్కస్ లబుషేన్ 18 పరుగులుచేసాడు. 25 బంతుల్లో నాలుగు ఫోర్లుకూడా ఉన్నాయి. స్టీవ్‌స్మిత్ ఇంకా పరుగులఖాతా తెరవలేదు. బంతి వ్యవధిలోనే రవీంద్రజడేజా దెబ్బకు పెవిలియన్‌చేరాడు. అలాగే ఈ మ్యాచ్‌తో ఆస్ట్రేలియా టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ట్రావిస్ హెడ్ 12 పరుగులుచేసాడు. 30 బంతుల్లో ఒకఫోర్, ఒకసిక్స్ చేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. దాంతో ఆస్ట్రేలియా టీమ్ 108/4తో ఇబ్బందుల్లోపడింది. ఈదశలో పీటర్ హ్యాండ్స్‌కబ్‌తోకలిసి ఉస్మాన్‌ఖవాజా నిలకడగా ఆడాడు. ఈజోడీ ఐదో వికెట్‌కి 59పరుగులు భాగస్వామ్యం తెచ్చింది కానీ ప్రమాదకరంగా మారిన ఖవాజానిజడేజా ఔట్‌చేయగా అలెక్స్‌క్యారీ, ముర్ఫీ, నాథ‌న్‌లయన్(10)ఎక్కువసేపుక్రీజులో నిలవకుండా భారత్ బౌలర్లు కట్టడిచేసారు. కెప్టెన్ పాట్‌కమిన్స్ 33పరుగులుచేసి భారీ షాట్లు ఆడేస్తూ మన బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కానీ జడేజా ఆతడిని కూడా ఔట్‌చేసాడు. దాంతో చివరివరకూ హ్యాండ్స్‌కబ్ ఒక్కడే క్రీజులో నిలిచాడు. ఈ మ్యాచ్‌లోమూడు వికెట్లుతీసిన జడేజా టెస్టుల్లో 250 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు.







## ఐపిఎల్2023 షెడ్యూలు విడుదల

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 షెడ్యూలు పూర్తిగా విడుదలయింది. బిసిసిఐ అధికారికంగా శుక్రవారం విడుదలచేసింది. ఈసీజన్‌లో మొత్తం 10 జట్లు పోటీపడుతుండగా మార్చి 31నుంచి మెగా టోర్నీ ప్రారంభం అవుతుంది. ఫస్ట్‌మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా రాత్రి 7.30 గంటలకు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు ఢీకొంటోంది. లీగ్‌దశలో మొత్తం 70 మ్యాచ్‌లు ఉండగా వీటిలో 18 డబుల్ హెడర్స్ అంటే ఒకేరోజు రెండు మ్యాచ్‌లున్నాయి. టోర్నీలో పోటీపడే పదిజట్లు సొంతగడ్డపై ఏడు మ్యాచ్‌లు,ప్రత్యర్థి సొంత గడ్డపై ఏడు మ్యాచ్‌లు ఆడతాయి. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం మ్యాచ్‌లు 3.30 గంటలకు, రాత్రి మ్యాచ్‌లు 7.30 గంటలకు స్టార్ట్ అవుతాయి. మార్చి 31న ఫస్ట్‌మ్యాచ్ జరగనుండగా టోర్నీ ఆరంభమైన తొలిమూడు రోజుల్లోనే మొత్తం 10 జట్లు కనీసం ఒక మ్యాచ్ ఆడేస్తాయి. మే 21న ఐపిఎల్ 2023 సీజన్‌లీగ్‌దశ చివరిమ్యా చ్ జరగనుంది. ప్లేఆఫ్ మ్యాచ్ల షెడ్యూలు ఇంకా ప్రకటించలేదు. కానీ ఫైనల్‌మ్యాచ్ మే 28న జరుగుతుంది. ఈసారి ఐపిఎల్‌మ్యాచ్‌లకు 12 వేదికలు సిద్ధం అయ్యాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, మొహాలి, లక్నో ఢిల్లీ, కోల్‌కత్తా, జైపూర్, ముంబయి, గువాహతి, ధర్మశాలలు వేదికలవుతున్నాయి. ఇక ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఢిల్లీ కేపిటల్స్, పంజాబ్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్ జట్లు తలపడుతున్నాయి. మొత్తం మ్యాచ్‌ల వివరాలను బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ విడుదలచేసింది. 2008లో ప్రారంభించిన ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 15 సీజన్లు విజయవంతంగాముగిసాయి. దాంతో 16వ సీజన్‌షెడ్యూలుని ఈరోజుఐపిఎల్‌మ్యాచ్‌ల బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ విడుదలచేసింది. భారత్‌లోనే ఈమ్యాచ్‌లు మొత్తం జరుగుతాయి. మొదటిమ్యాచ్ రాత్రి 7.30 గంటలకు గుజరాత్ టైటాన్స్, సిఎస్కే టీమ్‌లమధ్య జరుగుతుంది.

## యుఎఇలోనే పాక్ వర్సెస్ భారత్ ఆసియాకప్

**కరాచి:** ఆసియాకప్ ఆడేందుకు పాకిస్థాన్ వెళ్లేది లేదని తేల్చిచెప్పిన బిసిసిఐ పంతం నెగ్గించుకుంది. బిసిసిఐ భీష్మించుకోవడంతో మెగా టోర్నీ వేదిక మరోదేశానికి తరలివెళ్లే ఛాన్స్ వచ్చింది.పాక్ బోర్డు ఓ మెట్టు దిగి బిసిసిఐ పంతం నెగ్గేలా తమ పరువును కాపాడుకునేలా టీమిండియా పాకిస్థాన్ రావాల్సిన అవసరం లేకుండానే ఆసియా కప్ ఆడుతుందని సూచించింది. ఇకపై ఆసియాకప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరుగుతుంది. టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు మాత్రం పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఆసియాకప్ తుదిపోరుకూడా యుఎఇ వేదికగానే జరుగుతుంది. లీగ్‌దశలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కూడా బిసిసిఐ అభిమతం మేరకు పాక్ వెలుపల అంటే యుఎఇలోనే జరుగు తుంది. ఆసియా కప్‌పరంగా బిసిసిఐ మొదటి నుంచి ఒకే వైఖరితోఉంది. పాకిస్థాన్‌లో ఆడేది లేదని తేల్చిచెప్పింది. ఆసియాకప్‌ను తటస్థ వేదికకకు మారుస్తున్నట్లు ఎసిసి అధ్యక్షుడు జైషా అక్టోబరులోనే ప్రకటించారు.బహ్రెయిన్‌లో ఎసిసి సమావేశం అయినా వేదికపరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీనితో మార్చిలోజరిగే ఎసిఐ భేటీలో ఆసియాకప్ వేదికపై చర్చించేందుకు నిర్ణయించారు.

## చీఫ్ సెలెక్టర్ పోస్టుకు చేతన్‌శర్మ రాజీనామా




**న్యూఢిల్లీ:** బిసిసిఐ చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మ తన పదవికి రాజీనామాచేసారు. నాలుగురోజులక్రితం మీడియా సంస్థ నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో దొరికిన చేతన్‌శర్మ భారత క్రికెటర్లు ఫిట్‌నెస్‌కోసం ఇంజక్షన్స్ రూపంలోడ్రగ్స్ తీసుకుంటున్నారని బాంబు పేల్చాడు. భారత క్రికెటర్లమధ్య ఇగోఫైట్ నడుస్తోంది. బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ విరాట్ కోహ్లీమధ్య వివాదంపైనా వ్యాఖ్యలుచేసాడు. దీనితో బిసిసిఐలో దుమారం రేగింది. నిబంధనల ప్రకారం బోర్డుకు సంబంధించిన అంశాలను గోప్యంగానే ఉంచాలి. ఈక్రమంలో బిసిసిఐ పెద్దలసూచనమేరకు చేతన్‌శర్మ ఆపదవికి రాజీనామా చేసాడు. క్రికెటర్లు ఫిట్‌నెస్‌కోసం ఇంజక్షన్లువేసు కుంటున్నారని చెప్పిన శర్మ డోపింగ్ టెస్టులో దొరకని విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నాడు. అలాగే జస్‌ప్రీత్‌బుమ్రా గాయంనుంచి కోలుకోకుండానే గత ఏడాది ఆడించామని చెప్పాడు. అలాగే కోహ్లీకెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎవరినీ లెక్కచేసేవాడు కాదని, తనని ఎవరూ టచ్‌కూడాచేయలేరని ఫీల్ అయ్యేవాడంటూ చేతన్‌శర్మ అన్నాడు. క్రికెట్‌కంటే ఎవరూ ఎక్కువ కాదనే విషయాన్ని ఆతనికి తాముతెలియజేసినట్లు ఎద్దేవాచేసాడు. అలాగే కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీకెప్టెన్ కోహ్లీలమధ్య అహంయుద్ధం నడుస్తోందని స్టింగ్‌ఆపరేషన్‌లో చెప్పిన చేతన్ తనపదవికి తానే ముప్పుతెచ్చుకున్నాడు.



## క్వార్టర్స్‌లోకి భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జట్టు

దుబాయి: ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌జోరు కొనసాగుతోంది. గ్రూప్‌బిలో భారత జట్టు వరుసగా మూడో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. ముందురోజు జరిగిన చివరి లీగ్‌లో 4:1తో మలేసియాను భారత్ ఓడించింది. మహిళల సింగిల్స్‌లో సింధు 21:13, 21:178తో వాంగ్‌లింగ్ చింగ్‌పైనా, పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 18:21, 21:13, 25:23తో లీజిజియాపై నెగ్గారు. మహిళల డబుల్స్‌లో గాయత్రి ట్రెసా జాలీ 23:21, 21: 15తో పియర్లీ టన్, తినా మురళీధరన్‌లపై మిక్స్‌డ్ డబుల్స్‌లో ఇషాన్ భట్నాగర్ తనిషాక్రాస్టో 21:19,19:21, 21: 16తో చెన్‌తంగ్‌జితోఇవిపైగెలిచారు. ఫైనల్‌లో హాంకాంగ్‌తో భారత్ తలపడుతోంది.

## రాజస్థాన్ రాయల్స్‌కు పేసర్ ప్రసిద్ షాక్



**ముంబయి:** టీమిండియా పేసర్ ప్రసిద్‌కృష్ణ ఐపిఎల్ 2023 సీజన్‌కు దూరంఅయ్యాడు. ఆతడు ప్రాతినిధ్యంవహిస్తున్న రాజస్థాన్ రాయల్స్ ఈ సమాచారాన్ని ధృవీకరించింది. గాయం కారణంగా ప్రసిద్ ఐపిఎల్ ఆడటంలేదని తెలిపింది. ప్రసిద్ గాయంనుంచి కోలుకోడానికి కావాల్సిన సాయం చేసేందుకు తాము సిద్ధమేనని రాజస్థాన్‌రాయల్స్ వెల్లడించింది. ప్రసిద్ ఐపిఎల్ 2023 మొత్తానికి దూరం అయ్యాడని మేనేజ్‌మెంట్ శుక్రవారం ప్రకటించింది. ప్రసిద్ స్థానాన్ని భర్తీచేయగల పేసర్‌కోసం తాముఅన్వేషిస్తున్నట్లు తెలిపింది. గత సీజన్‌లోప్రసిద్ రాజస్థాన్ రాయల్స్ తరపున మొత్తంగా 19 వికెట్లు తీసాడు. గాయం కారణంగా కొత్త ఐపిఎల్‌సీజన్‌కు దూరంకావడంతో రాజస్థాన్‌కు ఒకవిధంగా షాక్ తగిలినట్లే. జింబాబ్వేతో హరారేలో జరిగిన వన్డేమ్యాచ్‌లో చివరిసారిగా ప్రసిద్ టీమిండియా తరపున బరిలోకి వచ్చాడు. ఆ జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్న ఈరైట్ ఆర్మ్‌పేసర్ ఇంకా కోలుకోలేదు. టీమిండియా తరపున ఇప్పటివరకూ 14 వన్డేలు ఆడిన ఈకర్ణాటక బౌలర్ 25 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌కెరీర్‌లో 51 మ్యాచ్‌ల్లో మొత్తం 49 వికెట్లు తీసాడు.

# దిగివస్తున్న బంగారం ధరలు

**ముంబై, ఫిబ్రవరి 17:** బంగారం ధరలు గత మూడు రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. ఇక ఈ పరిణామం బంగారం కొనుగోలుదారులకు ఊరట నిస్తుంది. ఇదిలా ఉండగా, శుక్రవారం 10 గ్రాముల బంగారంపై రూ.430 రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,510 వద్ద ట్రేడవుతోంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,660గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే చెన్నై, కోయంబత్తూరు, మధురైలో 10గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.52,500లు కాగా, 24 క్యారెట్లు రూ.57,230గా ఉంది. అయితే 60వేల రూపాయలకు చేరుకుంటుందని అందరూ భావించిన బంగారం ధరలు ఇప్పుడిప్పుడే కాస్త తగ్గుముఖం పట్టడం కొనుగోలుదారుల్లో కొంత ఆనందం కనిపిస్తోంది.



అంతర్జాతీయ ప్రతికూల ఫలితాల ప్రభావంతో పెరిగిన బంగారం ధరలు, ప్రస్తుత అంతర్జాతీయంగా కాస్త పరిస్థితులలో మార్పు, మిశ్రమ ఫలితాలు నమోదు అవుతున్న నేపథ్యంలో మారుతూ వస్తున్నాయి. ఇదిలా ఉండగా, వెండి ధరల్లోనూ గణనీయమైన తగ్గుదల కనిపిస్తుంది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ శుక్రవారం వెండి ధరలు తగ్గాయి. కిలో వెండ ధర హైదరాబాద్‌లో రూ.71,800లుగా ఉండగా, విజయవాడ, విశాఖపట్నంలో కూడా 71,800లుగా కొనసాగుతోంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69వేలు, ముంబైలో రూ.69 వేలుగానే నమోదయ్యాయి.

## యూట్యూబ్ సిఇఒగా భారత సంతతి వ్యక్తి..

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రపంచ వ్యాప్తంగా అనేక దిగ్గజ కంపెనీలకు సిఇఒగా సారధ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న భారతీయులు అనేక మంది ఉన్నారు. తాజాగా ఈ జాబితాలోకి యూట్యూబ్ కొత్త భారత సంతతి సిఇఒ నీల్ మోహన్ కూడా చేరారు. నీల్ మోహన్ 2008లో యూట్యూబ్ సంస్థ అయిన గూగుల్‌లో భాగమయ్యారు. ఆయన 2015లో యూట్యూబ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో 25యేళ్ల పాటు సిఇఒగా కంపెనీకి సేవలందించిన ప్రస్తుత హెడ్ సుసాన్ వోజ్‌కి బాధ్యతల నుంచి వైదొలగడంతో కొత్త సిఇఒగా నియమితులయ్యారు. కంపెనీలో చేరినప్పటి నుంచి ప్లాట్‌ఫారమ్ వృద్ధి, విజయాన్ని రూపొందించడంలో నీల్ మోహన్ కీలక పాత్ర పోషించాడు. దీనికి ముందు అతను గూగుల్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డిస్‌ప్లే అండ్ వీడియో యాడ్స్‌గా పనిచేశారు. కంపెనీలో అత్యంత విజయవంతమైన రెండు ఉత్పత్తులైన అడ్‌సెన్స్, డబుల్‌క్లిక్స్‌లను అభివృద్ధి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. మోహన్ 1996లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. అక్కడ అతను అర్జయ్ మిల్లర్ స్కాలర్. ఆ తర్వాత నీల్ 2005లో స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబిఎ పట్టా పొందాడు. 1996లో తొలుత యాక్సెంచర్‌లో మోహన్ తన కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత నెట్ గ్రావిటీ అనే స్టార్టప్ కంపెనీలో చేరారు. గూగుల్‌లో చేరిన తర్వాత ర్యాంకుల ద్వారా త్వరగా ఎదిగాడు. మోహన్ నాయకత్వంలో యూట్యూబ్ మ్యూజిక్, యూట్యూబ్ టివి, యూట్యూబ్ ప్రీమియం, యూట్యూబ్ షార్ట్‌లతో సహా అనేక విజయవంతమైన ఉత్పత్తులు, ఫీచర్లను కంపెనీ విడుదల చేసింది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కంటెంట్ సజెస్ట్ చేసే అల్గారిథమ్‌లను మెరుగుపరచడంలో కూడా మోహన్ కీలక పాత్ర పోషించారు.



## ఎయిరిండియాలో కొత్త కొలువులు!


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** విమాన పైలట్లకు మళ్లీ మంచి రోజులు రానున్నాయి. కరోనాతో విమాన సర్వీసులు నిలిచిపోయి వేలాది మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన పైలట్లు కూడా ఉన్నారు. కానీ ఇదంతా గతం. విమానయాన సేవలు పూర్తిస్థాయిలో నడుస్తుండడంతో గతంలో తొలగించిన వారిని మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో భారత విమానయాన రంగం మరింత వృద్ధిని చూడనుంది. దేశంలో విమాన సేవల నెట్‌వర్క్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఎంతో మద్దతుని స్తోంది. విమానా శ్రయాలను ప్రైవేటీకరిస్తోంది. దీంతో విమానాల్లో ప్రయాణించే వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఈ క్రమంలో నష్టాల్లో ఉన్న ఎయిరిండియా సంస్థను కేంద్ర ప్రభుత్వం టాటాలకు విక్రయించింది. ఎయిరిండియా జాతీయ కాక ముందు దాన్ని టాటాలే నడిపించారు. తాము ఆరంభించిన సంస్థ తిరిగి తమ చేతికే రావడంతో ఎయిరిండియా సేవలను భారీగా విస్తరించే ప్రణాళికలను టాటా గ్రూప్ అమలు చేయనుంది. ఇందులో భాగంగా 470 విమానాలు కావాలంటూ బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలకు ఆర్డర్ ఇచ్చింది.అంతేకాకుండా అవసరమైతే మరో 370 విమానాలు కూడా కొనుగోలు చేస్తామంటూ ఆప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఎయిరిండియా నిర్వహణలో 113విమానాలే ఉన్నాయి. 1,600మంది పైలట్లు పనిచేస్తున్నారు. ఈ ప్రకారం చూస్తేయ కొత్తగా కొనుగోలు చేస్తున్న విమానాలను నడిపించేందుకు అదనంగా 6500 మంది పైలట్లు అవసరపడతారని విశ్లేషకులు చెబుతున్నారు. టాటాల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎయిరేషియా, విస్తారా సంస్థలను కూడా కలిపి చూస్తే మొత్తం 220 విమానాలు, 3,000 మంది పైలట్లు పనిచేస్తున్నారు.



# 450 మంది గూగుల్ ఉద్యోగులు ఔట్ !

**వాణిజ్యం**

**వాషింగ్టన్, ఫిబ్రవరి 17:** అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ గతంలో తమ దేశంలో ముందుగా తొలగింపులను ప్రకటించిన విషయం విదితమే. భారీ లేఆఫ్ తర్వాత ఆ సెగ ఇప్పుడు భారత గూగుల్ ఉద్యోగులనూ తాకింది. కంపెనీ ఆర్థిక మూలాలను కాపాడే చర్యల్లో భాగంగా టెక్ దిగ్గజం గూగుల్ భారీ ఉద్యోగుల కోతలకు ఉపక్రమించిన విషయం విదితమే. కానీ ఇప్పుడు ఆ వేడి భారత వ్యాపారానికి తాకిందని తెలుస్తోంది. గూగుల్ ఇండియా వివిధ విభాగాల్లో 453 మంది ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. తొలగింపుల ఇ-మెయిల్ గురువారం అర్ధరాత్రి ఉద్యోగులకు పంపినట్లు తెలుస్తోంది. గూగుల్ ఇండియా కంట్రీ హెడ్ అండ్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా తొలగించబడిన ఉద్యోగులకు ఇ-మెయిల్ పంపారు. గూగుల్ మాతృ ంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ ప్రపంచవ్యాప్తంగా 6 శాతం ఉద్యోగులను అంటే 12వేల మందిని తొలగించనున్నట్లు గతనెలలో ప్రకటించింది. అయితే ఈ తొలగింపులు ఇక్కడితో ఆగిపోతాయా లేక మళ్లీ తొలగింపులు ఉంటాయా అనే విషయాన్ని ఇంకా ధృవీకరించబడలేదు. తొలగించబడిన ఉద్యోగులకు మెయిల్‌లో సిఇఒ సుందర్ పిచాయ్ నుంచి కొన్ని ఇన్‌పుట్‌లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. కంపెనీ తొలగింపులకు దారి తీసిన నిర్ణయాలకు పూర్తి బాధ్యత వహించాలని ఆయన అంగీకరించారు. జనవరిలో సుందర్ పిచాయ్ పంపిన నోట్‌లో అమెరికా బయట తొలగించబడిన గూగుల్ ఉద్యోగులకు స్థానిక పద్ధతులకు అనుగుణంగా మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మాంద్యం వల్ల ఏర్పడిన ఆర్థిక అస్థిరతల కాలంలో కేవలం గూగుల్ ఒక్కటి మాత్రమే తన ఉద్యోగులను తొలగించలేదు. లేఆఫ్‌లను ఆశ్రయించిన కంపెనీల జాబితాలో చాలా యుఎస్ కంపెనీలు ఉన్నాయి. అమెజాన్ తన వర్క్‌ఫోర్స్ నుంచి 18వేల మందిని తొలగించాలని యోచిస్తోంది. మెటా కూడా 13వేల మంది ఉద్యోగులను తొలగించింది. మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ కూడా తొలగింపులకు పూర్తి బాధ్యత వహించిన విషయం విదితమే.





## భారత్‌లో ట్విట్టర్ కార్యాలయాలు మూసివేత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 17:** ట్విట్టర్‌లో వ్యయాలు తగ్గించుకోవాలన్న ఎలాన్ మస్క్ అభిమతానికి అనుగుణంగా భారత్‌లో ట్విట్టర్‌కున్న రెండు కార్యాలయాలు మూతపడ్డాయి. న్యూఢిల్లీ, ముంబై నగరాల్లోని ఆఫీసులను మూసివేయగా, బెంగళూరు కార్యాలయం ప్రస్తుతం యధాతథంగా కొనసాగుతోంది. ట్విట్టర్ గతేడాది ఇండియాలో సుమారు 200 మంది సిబ్బందిని తొలగించిన విషయం విదితమే. సంస్థ మొత్తం సిబ్బందిలో వీరి వాటా సుమారు 90 శాతమని ఓ అంచనా. ఇక బెంగళూరు శాఖలోని సిబ్బందిలో అత్యధికులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లేనని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ట్విట్టర్‌ను చేజిక్కించుకున్నాక మస్క్ సంస్థను లాభాల బాట పట్టించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా సంస్థ ఉద్యోగులను తొలగించడంతో పాటూ కార్యాలయాలను మూసివేస్తున్నారు. ఇక భారత్‌లో ట్విట్టర్, ప్రజాభిప్రాయ వ్యక్తీకరణకు, రాజకీయ చర్చలకు కీలకవేదికగా మారింది. ట్విట్టర్‌లో ప్రధానినరేంద్రమోడీకి ఏకంగా86.5 మిలియన్‌ల ఫాలోవర్లు ఉన్నారు. అయితే మొత్తంట్విట్టర్ ఆదాయంలో భారత్ వాటా స్వల్పమేనని సమాచారం.




## పేమెంట్ అగ్రిగేటర్‌లుగా 32 కంపెనీలకు ఆర్‌బిఐ అనుమతి!

**ముంబై, ఫిబ్రవరి 17:** అమెజాన్‌పే సహా 32 కంపెనీలకు పేమెంట్ అగ్రిగేటర్‌గా కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుమతిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. దేశీయంగా డిజిటల్ చెల్లింపుల విధానం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు ఆమోదం తెలిపామని ఆర్‌బిఐ వెల్లడించింది. చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం, 2007 ప్రకారం ఆన్‌లైన్ పేమెంట్ అగ్రిగేటర్లుగా కొనసాగేందుకు అనుమతిని కోరుతూ దరఖాస్తులు ఇచ్చిన కంపెనీల జాబితాను ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ కంపెనీలు వ్యాపారులు వినియోగదారుల నుంచి నగదును స్వీకరించేందుకు గేట్‌వేలుగా పనిచేస్తాయి. దీనివల్ల వేగవంతమైన, సులభమైన రీతిలో ఆన్‌లైన్ చెల్లింపులు జరిగేందుకు వీలుంటుంది. ఆర్‌బిఐ అనుమతిచ్చిన కంపెనీల జాబితాలో అమెజాన్‌పేతో పాటు జొమాటో పేమెంట్, క్యాష్‌ఫ్రీ పేమెంట్, గూగుల్ ఇండియా డిజిటల్ సర్వీసెస్, రేజర్‌పే సాఫ్ట్‌వేర్, రిలయన్స్ పేమెంట్ సొల్యూషన్స్ సహా పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహించనున్నాయి. ఇదే సమయంలో పేమెంట్ అగ్రిగేటర్‌గా దరఖాస్తు పంపినప్పటికీ కొన్ని కంపెనీలకు ఇంకా అనుమతి రాలేదు. వాటిలో భారతీ పే సర్వీసెస్, ఫోన్ పే ప్రైవేట్ లిమిటెడ్ సహా మొత్తం 18 కంపెనీలు ఉన్నాయి.




## చైనాలో టెక్ బ్యాంకర్ అదృశ్యం

**బీజింగ్, ఫిబ్రవరి 17:** చైనాలో ఓ హై ప్రొఫైల్ టెక్ బ్యాంకర్ అదృశ్యం వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. స్వయంగాఆయన సంస్థ 'చైనా రినైసాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్' ఈ విషయాన్ని వెల్లడించింది. తమ చైర్మన్ బావో ఫ్యాన్ అందుబాటులో లేకుండా పోయారని తెలిపింది. ఈ పరిణామాల మధ్య హాంకాంగ్ ట్రేడింగ్‌లో సంస్థ షేర్లు శుక్రవారం 50శాతం పడిపోయాయి. బావో ఫ్యాన్‌ను సంప్రదించలేకపోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు సమాచారం కూడా అందించింది. ఎంతకాలం నుంచి ఆయన అందుబాటులో లేకుండా పోయారో, కారణాలేంటో కంపెనీ పేర్కొనలేదు. అయితే రెండురోజులుగా సిబ్బందిత ఆయనను సంప్రదించలేకపోయారని తెలిపారు. బావో అదృశ్య వ్యవహారం వ్యాపార, టెక్‌వర్గాలపై బీజింగ్ అణచివేతకు సంబంధించిన ఆందోళనలను మళ్లీ రేకెత్తిస్తోంది. టెక్ వ్యాపారాలు, వాటి యజమానులపై చైనా విరుచుకుపడడం ప్రారంభించినప్పటి నుంచి అలీబాబా వ్యవస్థాపకుడు 'జాక్ మా' కూడా జాడలేకుండా పోయిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.